మా ఇతర ప్రచురణలు

ఆరోగ్యానికి మార్గాలు

రూ. 20

ఆరోగ్యానికి మార్గాలెన్నో వున్నాయి. అన్నిటి ఆశయం సంపూర్ణారోగ్యాన్ని సాధించడమే. యోగా, సిద్ధ, ఆయుర్వేద, యునాని, హోమియోపతి, ఆక్యుపంక్చర్, ఆక్యుప్రెజర్, రిఫ్లెక్సాలజి, మాక్సిబుషన్, ప్రకృతి వైద్యం, రేడియానిక్స్, చిరోప్రాక్టిన్ మొదలైన అనేక వైద్య విధానాల గురించి వేదగిరి రాంబాబు సచిత్ర పరిచయం.

సముద్రం

రూ. 20

వేదగిరి రాంబాబు కథలలో ఆణిముత్యాల లాంటి పదిహేను కథల సంకలనం.

నాగరాజు పబ్లికేషన్స్
ఎస్.ఎఫ్.టి. 3-81, ఎన్.జి.వొ. కాలని,
వనస్థలిపురం, హైదరాబాద్-500 661

నాలుగు శతాబ్దాల నగరం

వేదగిరి రాంబాబు

నాగరాజు పబ్లికేషన్స్
S.F.T. 3-81, ఎన్. జి. ఓ. కాలనీ,
వనస్థలిపురం, హైదరాబాద్-500 661

NAALUGU SATABDALA NAGARAM

(The story of Bhagyanagaram in Telugu)

By VEDAGIRI RAMBABU

First Edition : November 1991

Price : Rs. 20/-

Cover Design :
Anand A.V.B.S.

Photos :
Mittameeda Sudhakar

Cover Printed at :
GRAPHICS DEN
Himayatnagar
Hyderabad-29

Printed at :
Padmavati Art Printers.
1-1-517/B/1, New Bakaram,
Gandhinagar, Hyderabad-500 380.
Phone : 68413

నాలుగు శతాబ్దాల నగరం

వేదగిరి రాంబాబు

నాగరాజు పబ్లికేషన్స్
S.F.T. 3-81, ఎన్. జి. ఓ. కాలనీ,
వనస్థలిపురం, హైదరాబాద్-500 661

NAALUGU SATABDALA NAGARAM
(The story of Bhagyanagaram in Telugu)
By VEDAGIRI RAMBABU

First Edition : November 1891

Price : Rs. 20/-

Cover Design :
Anand A.V.B.S.

Photos :
Mittameeda Sudhakar

Cover Printed at :
GRAPHICS DEN
Himayatnagar
Hyderabad-29

Printed at :
Padmavati Art Printers
1-1-517/B/1, New Bakaram,
Gandhinagar, Hyderabad-500 380.
Phone : 68413

నాలుగు శతాబ్దాల నగరం గురించి నాలుగు ముక్కలు

ఒకరోజు కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అడ్మినిస్ట్రేటర్ కె. వి. రమణాచారిగారిని ఇంటర్వ్యూ చేయడానికి వాళ్ళాఫీసుకి వెళ్ళాను.

"నా ఇంటర్వ్యూ కన్నా హైద్రాబాద్ చరిత్ర తెలుగులో వివరంగా వ్రాయడం బాగుంటుంది" అన్న ఆయన సలహామేరకు నాలుగు శతాబ్దాల నగర విషయసేకరణ ప్రారంభించాను.

కేవలం సలహా ఇవ్వడమే కాకుండా ఈ ప్రాజెక్టుని చేపట్టిన నాకు ఎన్నో విధాలా సహాయ సహకారాల్ని అందించారు. ఎందరో పరిచయాల్ని కలిగించారు. ఎన్నో పుస్తకా లిచ్చారు. ఎన్నో ప్రదేశాలు చూడడానికి, ఫోటోలు తీసుకోవడానికి- వెంట ఆ విషయాలు తెలిసినవాళ్ళనిచ్చి పంపారు. సాంస్కృతిక శాఖలో సంచాలకులుగా వున్నప్పుడూ ఈ విషయంలో ఎంతో సహకరించారు.

రమణగారి తర్వాత ఈ రచనలో నాకు బాగా ప్రోత్సాహాన్నందించినవారు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ రీడర్ డాక్టర్ ఎల్లూరి శివారెడ్డిగారు. తెలుగు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ గంగిశెట్టి లక్ష్మీనారాయణగారు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఏనిషెంట్ హిస్టరీ హెడ్ డాక్టర్ ముక్కామల రాధాకృష్ణ శర్మగారు, ఉస్మానియా మిడీవెల్ హిస్టరీ హెడ్ డాక్టర్ సోమారెడ్డిగారు, స్టేట్ ఆర్కియాలజి డైరెక్టర్ వి. వి. కృష్ణశాస్త్రిగారు, స్టేట్ ఆర్కైవ్స్ కమీషనర్ హెచ్. రాజేంద్రప్రసాద్‌గారు, నిమ్స్ డైరెక్టర్ రాజారెడ్డిగారు, కె. భూపాలరావుగారు మొదలైనవాళ్ళెందరో తమ అమూల్య కాలాన్ని వెచ్చించి నాకు చాలా వివరాల్ని చెప్పారు. వాళ్ళందరికీ నా కృతజ్ఞతలు.

ఇన్ని వ్యయ ప్రయాసలకోర్చి రాసిన ఈ రచనని ఆంధ్రప్రభ వార పత్రికలో 20-3-91 సంచికనుండి 26-6-91 సంచికవరకు సీరియల్‌గా ప్రచు రించిన ఆంధ్రప్రభ వారపత్రిక డిప్యూటీ ఎడిటర్ వాకాటి పాండురంగారావు గారికి నా ధన్యవాదాలు.

ఇప్పుడు ఇది పుస్తకరూపాన్ని సంతరించుకోవడానికి తోడ్పడ్డ కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి, 'కుడా' అడ్మినిస్ట్రేటర్ కె. వి. రమణగారికి మరోసారి కృతజ్ఞతలు చెప్పుకోవడం నా విధి.

ఈ 'నాలుగు శతాబ్దాల నగరం' ఇప్పుడు నాలుగు భాషల్లో (తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్) రావడానికి సహకరించిన మిత్రులు మల్లేశ్వరరావు, చౌక్కాపు వెంకటరమణ, దుగ్గరాజు నాగరాజు, శ్రీమతి తులజాదేవి, వేదం సూర్య ప్రకాశమ్, సల్లావుద్దీన్ నాయర్‌గారికి, మిగతా మిత్రులందరికీ నా నమస్సులు. శలవు.

— వేదగిరి రాంబాబు

14-11-91

నాలుగు శతాబ్దాల నగరం గురించి నాలుగు ముక్కలు

ఒకరోజు కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అడ్మినిస్ట్రేటర్ కె. వి. రమణాచారిగారిని ఇంటర్‌వ్యూ చేయడానికి వాళ్ళాఫీసుకి వెళ్ళాను.

"నా ఇంటర్‌వ్యూ కన్నా హైద్రాబాద్ చరిత్ర తెలుగులో వివరంగా వ్రాయడం బాగుంటుంది" అన్న ఆయన సలహామేరకు నాలుగు శతాబ్దాల నగర విషయసేకరణ ప్రారంభించాను.

కేవలం సలహా ఇవ్వడమే కాకుండా ఈ ప్రాజెక్టుని చేపట్టిన నాకు ఎన్నో విధాలా సహాయ సహకారాల్ని అందించారు. ఎందరో పరిచయాల్ని కలిగించారు. ఎన్నో పుస్తకా లిచ్చారు. ఎన్నో ప్రదేశాలు చూడడానికి, ఫోటోలు తీసుకోవ డానికి- వెంట ఆ విషయాలు తెలిసినవాళ్ళనిచ్చి పంపారు. సాంస్కృతిక శాఖలో సంచాలకులుగా వున్నప్పుడూ ఈ విషయంలో ఎంతో సహకరించారు.

రమణగారి తర్వాత ఈ రచనలో నాకు బాగా ప్రోత్సాహాన్నందించిన వారు ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ రీడర్ డాక్టర్ ఎల్లూరి శివారెడ్డి గారు. తెలుగు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ గంగిశెట్టి లక్ష్మీనారాయణ గారు, ఉస్మానియా విశ్వవిద్యాలయ ఏనిషెంట్ హిస్టరీ హెడ్ డాక్టర్ ముక్కామల రాధాకృష్ణ శర్మగారు, ఉస్మానియా మిడీవెల్ హిస్టరీ హెడ్ డాక్టర్ సోమారెడ్డిగారు, స్టేట్ ఆర్కియాలజి డైరెక్టర్ వి. వి. కృష్ణశాస్త్రిగారు, స్టేట్ ఆర్కీవ్స్ కమీషనర్ హెచ్. రాజేంద్రప్రసాద్‌గారు, నిమ్స్ డైరెక్టర్ రాజారెడ్డిగారు, కె. భూపాలరావుగారు మొదలైనవాళ్ళెందరో తమ అమూల్య కాలాన్ని వెచ్చించి నాకు చాలా వివరాల్ని చెప్పారు. వాళ్ళందరికీ నా కృతజ్ఞతలు.

ఇన్ని వ్యయ ప్రయాసలకోర్చి రాసిన ఈ రచనని ఆంధ్రప్రభ వార పత్రికలో 20-3-91 సంచికనుండి 26-6-91 సంచికవరకు సీరియల్‌గా ప్రచురించిన ఆంధ్రప్రభ వారపత్రిక డిప్యూటీ ఎడిటర్ వాకాటి పాండురంగారావు గారికి నా ధన్యవాదాలు.

ఇప్పుడు ఇది పుస్తకరూపాన్ని సంతరించుకోవడానికి తోడ్పడ్డ కులీ కుతుబ్‌షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి, 'కుడా' అడ్మినిస్ట్రేటర్ కె. వి. రమణగారికి మరోసారి కృతజ్ఞతలు చెప్పుకోవడం నా విధి.

ఈ 'నాలుగు శతాబ్దాల నగరం' ఇప్పుడు నాలుగు భాషల్లో (తెలుగు, ఉర్దు, హిందీ, ఇంగ్లీష్) రావడానికి సహకరించిన మిత్రులు మల్లేశ్వరరావు, చొక్కాపు వెంకటరమణ, దుగ్గరాజు నాగరాజు, శ్రీమతి తులజాదేవి, వేదం సూర్య ప్రకాశమ్, సల్లావుద్దీన్ నాయర్‌గారికి, మిగతా మిత్రులందరికీ నా నమస్సులు. శలవు.

— వేదగిరి రాంబాబు

14-11-91

నాలుగు శతాబ్దాల నగరం

చరిత్ర పుటలు తిరగవేస్తే మనకెన్నో సత్యాలు ద్యోతకమవుతాయి. నాటి స్థితిని చెప్పడమేకాక నేటి స్థితిలో వెన్ను చరుస్తాయి.

ఏ కొద్దిపాటో రాజ్యముంటే దాన్ని విపరీతంగా విస్తరింపజేసిన వాళ్ళు వున్నారు. రకరకాల దురభిమానాలతో, సంకుచిత ప్రవర్తనతో తమకున్న సామ్రాజ్యాన్ని ముక్కలు చెక్కలుగా చేసుకున్నవాళ్ళు వున్నారు.

రాజుగా తమ భోగాలే ముఖ్యమనుకున్న వాళ్ళున్నారు. ప్రజల బాగోగుల్ని చూడడమే తమ ప్రధాన కర్తవ్యమని భావించిన ప్రభువులున్నారు.

ఎంత పెద్ద వంశంలో జన్మించినా అనామికంగా జీవితాన్ని గడిపిన రాజులున్నారు. కళలకు సాహిత్యానికి మరువలేని సేవ చేసిన రాజులూ వున్నారు.

తండ్రికోసం రాజ్యాధికారాన్నే త్యాగం చేసిన వాళ్ళున్నారు. రాజ్యాధికారం కోసం తండ్రిని హతమార్చాలనుకున్న వాళ్ళూ వున్నారు.

ఈ రెండో తరహా వాళ్ళలో టర్కిస్థాన్ నివాసి, ఖరాకుయీల్ వంశస్థుడు కైకుబాదు ఒకడు.

తండ్రి మీర్జాదా సికిందర్‌ని చంపి రాజవ్వాలనుకున్న ఇతని ప్రయత్నానికి బంధుప్రీతిగల జహన్షా ప్రతిబంధకమయ్యాడు.

అన్నగారి ప్రాణాల్ని కాపాడడమే కాకుండా ఆ రోజు నుంచే రాజ్యభారాన్ని చాలాభాగం తనమీదే వేసుకుని మళ్ళీ ఏ గొడవా రాకుండా చూసుకో సాగాడు. అంతేకాదు, సైనికబలాన్ని పెంపొందించుకుని ఇరాన్, అరబ్ రాజ్య భాగాల్ని వశపరుచుకున్నాడు.

1446లో మీర్జాదా సికిందర్ మరణించడంతో తనే రాజుగా ప్రకటించుకున్నాడు జహన్షా. ఆ తర్వాత ఇరాన్, అరబ్ దేశాల్ని సంపూర్ణంగా జయించి, అజర్‌బైజాన్ నుండి అమ్మాన్ వరకు సామ్రాజ్యాన్ని విస్తరింపజేసాడు. బాగ్దాద్‌నీ వశపరుచుకున్నాడు. తన సోదరుని కుమారులు ఎక్కడ పోటీకి వస్తారోననే అనుమానంతో అల్వెందు, కైకుబాదులను చాలా జాగ్రత్తగా చూసుకోసాగాడు.

అదేరోజుల్లో టర్కీస్థాన్‌లో దయాబకర్ వంశము కూడా బలిష్టంగానే వుండేది. వాళ్ళు జమీందారులు. వాళ్ళకు, ఖురాకుసీల్ తెగవాళ్ళకు మధ్య సరైన సంబంధాలు వుండేవి కావు. ఒకళ్ళ మీద మరొకళ్ళు ఆధిక్యాన్ని చూపించుకోవడానికి ప్రయత్నిస్తుండేవారు. దయాబకర్ రాజు అమీర్ హసన్, ఖరాకుసీల్ రాజు జహన్షాకి దీటైనవాడు.

జహన్షా 1467లో అమీర్ హసన్‌బేగ్ చేతిలో కీలుబొమ్మగా వుండేవాడు. అట్లాంటిది హఠాత్తుగా జహన్షా తన మీదకు దండెత్తుకు వచ్చేసరికి ఖంగుతిన్నాడు. అమీర్ హసన్‌బేగ్ జహన్షాతో రాజీపడినట్లు నటించాడు.

జహన్షా, అమీర్ రాజీకొచ్చాడని భావించాడు ఆ సమయంలో హఠాత్తుగా అమీర్‌హసన్‌బేగ్ చేసిన తిరుగుబాటు జహన్షాని దిగ్భ్రాంత పరచింది. అయినా ధైర్యంగా అతడిని లొంగదీసుకోవడానికి ప్రయత్నించాడు. ఆ యుద్ధంలోనే జహన్షా తన ప్రాణాల్నీ పోగొట్టుకున్నాడు.

ఈ లోపల బంధుప్రీతిగల జహన్షా ఓ పనిచేసాడు. కైకుబాదు మరణించాక అతని సోదరుడైన అల్వెందుకి హందాన్ రాజ్యాన్ని అప్పగించాడు. తన కుమారుడు యూసిఫ్ కుమార్తెని, అల్వెందు కుమారుడైన పేర్‌కులీబేగ్‌కిచ్చి నిఖా జరిపించాడు. ఈ దంపతులకు అదన్‌కులీ, అల్లాకులీ అనే ఇద్దరు కుమారులు జన్మించారు.

జహన్షా చనిపోగానే అతని కుమారులైన యూసిఫ్, మహమ్మద్‌లను బంధించి, సమస్త సంపదల్ని దోచుకున్నాడు అమీర్ హసన్‌బేగ్. దయాబకర్ వంశస్థులు హందాన్ రాజ్యాన్ని ఆక్రమించుకున్నప్పటినుంచీ ఖరాకుసీల్ వంశస్థుల్ని వధించడం మొదలు పెట్టారు. షేర్ కులీని కూడా అమీర్ హసన్‌బేగ్

వధించాడనే వదంతులు వచ్చాయి. హందాన్ పుర ప్రముఖులు "షేర్ కులీ చాలా మంచివాడు. అతడిని చంపితే పాపం అంటుకుంటుంది" అని అమీర్ హసన్ బేగ్‌ని హెచ్చరించి షేర్ కులీ ప్రాణాల్ని కాపాడారు. ఆ తర్వాత అమీర్ హసన్ బేగ్ అతని కుమారుడు ఖలీల్ సుల్తాన్ కాలంలో కూడా ఖరాకుసీల్ వంశస్థులకు ఎటువంటి ఆపదా సంభవించలేదు.

తండ్రి షేర్ కులీ మరణానంతరం అదన్ కులీ రాజయ్యాడు. హందాన్ వంశానికే చెందిన మలిక్‌సాలె కుమార్తె మరంఖాతూన్‌ని వివాహమాడాడు. వాళ్ళకు సుల్తాన్ కులీ అనే కుమారుడు జన్మించాడు.

ఖలీల్ సుల్తాన్ కుమారుడైన అమీర్‌యాకూబ్ రాజైన తర్వాత అతను హందాన్ నాక్రమించి, ఖరాకుసీల్ వంశస్థుల్ని హింసించడం మొదలు పెట్టాడు.

యుక్తవయస్కుడైన తర్వాత సుల్తాన్ కులీకి రాజయోగముందని జ్యోతిష్కులు చెప్పడంతో అమీర్ యాకుబ్ కలతచెంది, అతడిని హతమార్చాలని నిశ్చయించుకున్నాడు.

ఈ ఆపదని పసిగట్టిన హందాన్ పురప్రముఖులు సుల్తాన్ కులీ తండ్రి అదాన్‌కులీకి 'ఏరోజైనా సుల్తాన్‌కులీ ప్రాణాలకి అమీర్‌యాకూబ్ చేతిలో ముప్పు వాటిల్లే ప్రమాదముంది. కాబట్టి ఈతనిని తక్షణం భారతదేశానికి పంపించడం మంచిది' అనే సలహానిచ్చారు.

అదాన్‌కులీ పరిస్థితుల్ని అవకళింపుచేసుకుని, తన సోదరుడైన అల్లాకులీ వెంట సుల్తాన్‌కులీని పంపిస్తూ కొన్ని కానుకలనిచ్చి 'వాటిని భారత ప్రభువులకు కానుకగా ఇవ్వు' అని చెప్పాడు.

సుల్తాన్‌కులీ అంతకుముందు ఓసారి పినతండ్రితో కలసి భారతదేశం వచ్చాడు. అప్పట్లో అక్కడి వాతావరణం, ఆచారవ్యవహారాలు, రాజదర్బారు వైభవం అతనికెంతో ఆనందాన్ని కలిగించాయి. అందుకనే తండ్రి భారతదేశం వెళ్ళమనేసరికి ఆనందంగా అంగీకరించాడు.

పినతండ్రితో కలసి ముందు ఢిల్లీకి చేరి, అక్కడ ఇమడలేక ఆ తర్వాత అక్కడ నుండి దక్కన్ చేరుకున్నాడు సుల్తాన్ కులీ.

బహమనీ సుల్తాన్ మహమూద్‌షా సుల్తాన్ కులీని, అతని పినతండ్రిని సగౌరవంగా ఆహ్వానించాడు. తన దర్బారులో వాళ్ళకి స్థానమిచ్చి, సకల సదుపాయాలు సమకూర్చాడు.

సుల్తాన్‌కులీ గణితశాస్త్ర పారంగతుడు. అందుకని మహమూద్‌షా అతడిని రాజప్రాసాద గణాంకాధికారిగా నియమించాడు. ఆ పదవిని సుల్తాన్‌కులీ ఎంతో సమర్థవంతంగా నిర్వహించసాగాడు. అందుకనే హందాన్‌రాజు ఆదన్‌కులీ మరణవార్త తెలుసుకుని సుల్తాన్ కులీ, అల్లా కులీ తమజాగీర్లని వశపరచుకోవడానికి టర్క్‌స్థాన్ వెళ్ళిపోతామన్నా మహమూద్‌షా అనుమతించలేదు. ఆఖరికి అతి ప్రయత్నం మీద అల్లాకులీ మాత్రం టర్క్‌స్థాన్ వెళ్ళడానికి అనుమతించాడు.

సుల్తాన్‌కులీ మంచివేటగాడు కూడా! అతని వేటపద్ధతి మెచ్చిన మహమూద్‌షా అతనికి 150 అరబ్ అశ్వాల్ని, వాటి నిర్వహణకు కొడంగల్ - దాని పరిసర ప్రాంతాలను జాగీరుగా ఇచ్చి 'ఖవాన్‌ఖాన్' బిరుదుతో సత్కరించాడు.

అప్పట్లో తెలంగాణా ప్రాంతం దోపిడీదార్లకు ఆలవాలంగా ఉండేది. పన్నులు సరిగ్గా వసూలయ్యేవి కావు. ఆ పరిస్థితుల్ని చక్కదిద్దడానికి, మహమూద్‌షా మూడువేల సైన్యాన్నిచ్చి సుల్తాన్‌కులీని పంపాలనుకున్నాడు. ఆ విషయం తెలిసిన సుల్తాన్‌కులీ సైన్య సాయం లేకుండా తానొక్కడే వెళ్ళి పరిస్థితుల్ని చక్కబెట్టగలనని రాజబంధువుల ద్వారా మహమూద్‌షాకి కబురు పంపించాడు. ఆయన అందుకు అంగీకరించాడు.

సుల్తాన్‌కులీ తన రాజనీతిని, సామర్థ్యాన్ని వుపయోగించి పరిస్థితులన్నింటినీ చక్కబెట్టడమే కాకుండా తెలంగాణా ప్రాంత ప్రజల అభిమానాన్నీ చూరగొన్నాడు.

కొడంగల్ ప్రాంతంలో ఎన్నో సంవత్సరాలున్న సుల్తాన్‌కులీ అక్కడ ఓ కోటని నిర్మించి వుండసాగాడు.

1487లో బీదరులో అల్లకల్లోలాలు ప్రారంభమయ్యాయి—

బహమనీ సుల్తాన్ ముఖ్యమైన పదవుల్ని తుర్కు, ఇరాన్‌లకు చెందిన విదేశీయులకు ఇవ్వసాగాడు. వాళ్ళు స్థానికుల్ని చులకన భావంతో చూడడం మొదలుపెట్టారు. దీంతో రెచ్చిపోయిన స్థానికులు మహమూద్‌షా విదేశీయుల చేతిలో కీలుబొమ్మయ్యాడంటూ తిరుగుబాటు చేశారు. ఆయుధాలతో బీదరు కోటను ముట్టడించారు. కోట ద్వారాలు మూసి, లోపలున్న వాళ్ళకు బయట నుంచి ఎటువంటి సాయం అందకుండా చేసారు. అంతటితో వూరుకోకుండా కోటలో వీర విహారం చేస్తూ కనిపించిన వాళ్ళందర్నీ వధించసాగారు.

అప్పుడు కోటలోవున్న నాయకులు సుల్తాన్‌కులీ నాయకత్వంలో విప్లవ కారులకు ఎదురు తిరిగారు. వీరోచితంగా పోరాడి తిరుగుబాటుని అణచి మహమూద్‌షాని రక్షించారు. మహమూద్‌షా స్వదేశీ విప్లవకారుల్ని కఠినముగా శిక్షించి, సుల్తాన్‌కులీని ఘనంగా సత్కరించాడు.

1549లో గోవా ప్రాంతంలోని ఓ సుబేదార్ బహమనీ సుల్తాన్ మహమూద్‌షాకి వ్యతిరేకంగా అలజడి లేపాడు. బహమనీ రాజ్య పశ్చిమప్రాంత ప్రతినిధైన బహదూర్ గెలాని గుజరాత్ సుల్తాన్ సముద్రపు ఓడల్ని దోచుకుని విపరీతమైన నష్టాన్ని కలిగించాడు. బహమనీ సుల్తానుకు వ్యతిరేకంగా ప్రవర్తి స్తున్న అతనిమీద గుజరాత్ సుల్తాన్ మహమూద్‌షాకి ఫిర్యాదు చేసాడు.

అప్పుడు మహమూద్‌షా స్వయంగా గెలానీ మీద దండెత్తాడు. ఆ యుద్ధంలో తెలంగాణా సుబేదారైన కుతుబుల్ముల్కు దక్కనీ మరణించాడు. సుల్తాన్‌కులీ పరాక్రమ సాయంతో మహమూద్‌షా, గెలానీ దుర్గాన్ని వశపరచుకో గలిగాడు. అందుకని మహమూద్‌షా యుద్ధానంతరం సుల్తాన్‌కులీకి కుతుబు ల్ముల్కు బిరుదు ఇచ్చి, తెలంగాణా సుబేదారుగా నియమించాడు. వరంగల్, గోలకొండ ప్రాంతాలు కొడంగల్ జాగీరు ప్రాంతాలు సుల్తాన్‌కులీ సుబేదారీ పరిధిలోకి వచ్చాయి.

తుర్కు, ఇరానియన్ల ప్రభావానికి పూర్తిగా లొంగిపోయిన మహమూద్‌షా స్థానిక ముస్లిమ్‌లను మరింత హీనంగా చూడసాగాడు. వాళ్ళందరూ బహమనీ

ప్రభుత్వాన్ని అసహ్యించుకోసాగారు. ఖాసింబరీదు సుల్తాన్‌ని తన చెప్పుచేతల్లో వుంచుకుని రాజ్యపాలనంతా స్వాధీన పరుచుకున్నాడు.

ఖాసీం బరీదు తర్వాత అతని కుమారుడు ఆమీర్ బరీదు బహమనీ రాజ్య పాలనని తన అధీనంలో వుంచుకోవడంతో తృప్తిపడక మహమూద్‌షాని తొలగించి సింహాసనాన్ని అధిరోహించాడు. ఈ మార్పుని ఆసరాగా తీసుకుని మిగిలిన సుబేదారులందరూ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు. 1489 లో అహమద్‌నగర్, బీజపూర్ రాజ్యపాలకులు స్వతంత్య్ర రాజులుగా ప్రకటించుకున్నా సుల్తాన్ కులీ మాత్రం స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకోక తన ప్రభు భక్తిని ప్రదర్శించాడు.

1496 లో తెలంగాణా ప్రాంత రాజప్రతినిధి పదవిని సుల్తాన్ కులీ స్వీకరించి, తన బలాన్ని పెంపొందించుకుంటూ మహమూద్‌షాకి అండగా నిలిచాడు.

మహమూద్‌షా బీజపూర్‌మీద దండెత్తుతూ సుల్తాన్ కులీ సాయాన్ని అర్థించాడు. బీజపూర్ సుల్తాన్ తన సాయాన్ని అందించకుండా ఉన్నాడు. బీజపూర్ సుల్తాన్ తన మతస్థుడైనప్పటికీ ఆ ప్రలోభాలకి లొంగక మహమూద్‌షాకి తన సాయాన్ని అందించి సుల్తాన్‌కులీ మరోసారి తన ప్రభుభక్తిని ప్రకటించుకున్నాడు. ఆమీర్‌బరీదు సుల్తాన్‌షా మీద తిరుగుబాటు చేసిన రోజుల్లో సుల్తాన్‌కులీ ఆయనని ఆదుకోవడానికి ప్రతినెల అయిదువేల హొన్నుల ద్రవ్యాన్ని రహస్యంగా గోలకొండ నుంచీ పంపించాడు.

1518 లో మహమూద్‌షా మరణించాడు. అప్పుడు సుల్తాన్‌కులీ గోలకొండ రాజ్యానికి స్వాతంత్ర్యాన్ని ప్రకటించాడు. విజయయాత్రలు చేసి తెలంగాణా ప్రాంతాన్ని తన సామ్రాజ్యంలో కలుపుకున్నాడు. అంతవరకూ స్వతంత్ర ప్రతిపత్తిని సూచించే 'షా' బిరుదు ధరించక కుతుబుల్‌ముల్క్ బిరుదుతోనే తృప్తి పడ్డట్లు తెలుస్తోంది. ప్రజలాయన్ని 'బడేమాలిక్' అని పిలుస్తుండేవారు

కేవలం తన వీరత్వంతో సామ్రాజ్యాన్ని విస్తరింప జేయడంతోనే తలమునకలవక సుల్తాన్ కులీ తన ప్రజల అంనాపానా కూడా చక్కగా విచారించాడు. ఈతను సుబేదారుగా వున్నప్పుడు బహమనీ సుల్తాన్ రాజ్యపాలనలో ఎటు

వంటి ఇబ్బందుల్ని ఎందుకు ఎదుర్కొన్నాడో జాగ్రత్తగా గమనించి వాటిని చక్కదిద్దడానికి ప్రయత్నించాడు. అందుకని ఆ అనుభవంతో స్థానికుల బాగోగుల్ని చక్కగా చూసి అందరి మన్ననల్ని పొందాడు. ఇలా ఎక్కడో టర్కిస్థాన్‌నుంచి ప్రాణభయంతో వలసపోయి వచ్చిన సుల్తాన్‌కులీ తన తెలివితేటల్తో అంచెలంచెలుగా అభివృద్ధిచెంది, గోలకొండ రాజ్యంలో కుతుబ్‌షాహీల పాలనకి శ్రీకారం చుట్టాడు. అప్పటికే చారిత్రాత్మకంగా కూడా ఎంతో ప్రత్యేకతని సంతరించుకొన్న గోలకొండ కోటని బాగు చేయించి తన రాజధానిగా మార్చుకున్నాడు. గోలకొండ కోటనే తన నివాసానికి కులీ ఎన్నుకోవడంలోని కారణాలని చూద్దాం.

గోలకొండలో దుర్గ మప్పటికే వుంది. కాకపోతే అది మట్టిది. గోలకొండ కోట అతి పురాతనమైంది. 1199-1262 మధ్య కాకతీయరాజు గణపతిదేవుడు మట్టితో గోలకొండలో కోట కట్టాడు. అప్పట్లో దాన్ని 'మానుగల్ కోట' అని పిలిచేవారు. గణపతిదేవుడు కుమార్తె రుద్రమాంబ ఈ రాజ్యాన్ని పరిపాలిస్తున్న రోజుల్లో మార్కోపోలో కాకతీయ సామ్రాజ్యాన్ని సందర్శించాడు. రుద్రమాంబ పరిపాలనా పద్ధతి అతడిని బాగా ఆకట్టుకుంది. బాలహిస్సార్‌లో దర్బారు కెదురుగా వున్న దేవాలయ గోడమీద కాకతీయుల చిహ్నం ఇప్పటికీ వుంది. క్రమంగా రెండవ ప్రతాపరుద్రుడు (1291-92) కాలం తర్వాత కాకతీయ సామ్రాజ్యంలోకి ముందు ఖిల్జీ వంశస్థుల, తర్వాత తుగ్లక్ వంశస్థుల ముస్లిమ్‌లు చొచ్చుకురాసాగారు.

కాకతీయ రాజ్య పతనానంతరం ముస్లిమ్ నాయకులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ముసునూరు కాపయ నాయకుడు ఓరుగల్లుని జయించి సర్వాంధ్రభూభాగాన్ని తన ఏలుబడిలోకి తెచ్చుకోవాలని చూశాడు. రెడ్డిరాజులు కొండవీడును, పద్మనాయకులు రాచకొండను రాజధానులుగా చేసుకుని స్వతంత్ర్య రాజ్యాలని స్థాపించారు. కాపయనాయకుడు బహమనీ సుల్తాన్‌తో రెండు రాజ్యాల సరిహద్దులో గోలకొండ వుండేట్లు ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఆ తర్వాత కాపయనాయడు నుంచి బహమనీ సామ్రాజ్య రెండవరాజు మహమ్మద్‌షా (1358-77) గోలకొండని వశపరచుకున్నాడు.

మూడవ మహమ్మద్‌షా (1463) కాలంలో తెలంగాణాలో అశాంతి చెల రేగింది. దాన్ని చక్కదిద్దడానికి మహమ్మద్‌షా సుల్తాన్ కులీని పంపించాడు. ఎవ్వరూ వూహించని రీతిలో ఈతను కాకతీయులకు చెందిన గోలకొండను వశపరచుకున్నాడు. క్రమంగా ఆతను తెలంగాణాలోని హిందువుల అభిమానాన్ని చూరగొన్నాడు.

నాల్గవ మహమ్మద్‌షా (1482) సుల్తాన్‌కులీని అమీర్‌గా చేసి 'కుతుబుల్ ముల్క్' అనే బిరుదుతో గోలకొండ సామ్రాజ్యానికి సామంతరాజుగా చేశాడు. 1512 లో సుల్తాన్ కులీ స్వతంత్ర రాజుగా ప్రకటించుకున్నాడు. గోలకొండ పేరుని 'మహమ్మద్ నగర్'గా మార్చుకుని, దాన్ని రాజధానిగా చేసుకుని సుల్తాన్ కులీ పాలన కొనసాగించాడు. కోటలో చాలా మార్పులు చేశాడు. వెలుపల ప్రాకార నిర్మాణం కావించాడు. ప్రాకాంతర కట్టడాలు, రాజప్రాసాదాలు, జామే మసీదు, స్నానవాటికలు, ముసాఫిర్‌ఖానాలు నిర్మించాడు. సమాధి చేయడానికి ముందు శవాలని స్నానం చేయించడానికి వాటికల్ని గోలకొండలో సుల్తాన్ కులీ కట్టించాడు. పాత పర్షియన్, టర్కిష్ స్నానవాటికల పద్ధతిలో వరుసగా ఎన్నో వాటికల్ని కట్టించాడు. వీటిలో వేడి నీరు, చల్లటినీరు వచ్చే సదుపాయాలున్నాయి. క్రిందంతా మొజాయిక్ నేల! బహమనీ పాలనలో వరంగల్లు పరిసరాలకే పరిమిత మైన రాజ్యాన్ని 1543 నాటికి బందరురేవు పట్టణము వరకు విస్తరింప జేశాడు.

1666 లో గోలకొండని సందర్శించిన థీవెనాట్, సుల్తాన్ కులీకుతుబ్‌షా గోలకొండకి ఆ పేరు పెట్టాడని చెప్పాడు. ఇప్పుడు కోటవున్న స్థానాన్ని అడవులగుండా తీసుకెళ్ళి సుల్తాన్‌కు ఓ గొర్రెల కాపరి మొదట చూపించాడట. అందుకని సుల్తాన్ దానికి 'గొల్లకొండ' అనేపేరు పెట్టాడు. అదే 'గోలకొండ'గా మారింది. ఈ కొండ గుట్టలతోనూ, అడవులతోనూ, నీటితోనూ చుట్టుముట్టబడి వుండటంవల్ల కోటకి అనువైన స్థలంగా ఎన్నుకున్నారట.

ఏకశిలా దుర్గమైన గోలకొండకోట మూసీకి అవతల వుంది. అప్పట్లో మూసీకి వరదలు ఎక్కువగా వస్తుండేవి కాబట్టి కోట దగ్గరకు వెళ్ళడానికి జలం అడ్డంగా వుండేది. అంటే గోలకొండని జలదుర్గం అనవచ్చు. అలాగే కొండమీద

వుండటంతో గిరిదుర్గం కూడా అవుతుంది. గోలకొండ కోటచుట్టూ చెట్లు, పొద లతో అరణ్యంలా వుండేది. వాంట్లో క్రూరజంతువులు వుండేవి. అంటే ఈ కోటకు వనదుర్గ లక్షణాలూ వుండేవన్న మాట.

చాళుక్యయుగంలో ఈ ప్రాంతాన్ని మంగళవరం అనేవారని తెలుస్తోంది. భౌగోళికంగా గోలకొండకోట సామ్రాజ్యానికి నడిబొడ్డేమి కాదు. 1492 లో బహమనీ సుల్తాన్, సుల్తాన్ కులీకి మొట్టమొదట జాగీరుగా ఇచ్చిన ప్రదేశమిదే! అలా ఈ ప్రాంతానికి వచ్చి క్రమంగా గోలకొండ సామ్రాజ్యమంతటిమీద అధి పత్యాన్ని సంపాదించాడు. అందుకే 1518లో గోలకొండ సామ్రాజ్యానికి స్వతంత్ర ప్రతిపత్తి ప్రకటించేనాటికే సుల్తాన్ కులీ కుతుబుల్ముల్క్ గోలకొండ ప్రాంతంలో నివాసముండడం మొదలుపెట్టి ఇరవైరెండు సంవత్సరాలైంది! ఈ అనుబంధంతో సుల్తాన్ కులీ గోలకొండ తన సామ్రాజ్యానికి మధ్య లేక పోయినా నివాసానికి అనువైన స్థానంగా ఎన్నుకున్నాడు. ఇక్కడనుండి పూర్తి సామ్రాజ్యం మీద గట్టిపట్టును సంపాదించడానికి అతనికి ఆరు సంవత్సరాలు పట్టింది. అయినా అంతకాలం ఓపిక పట్టాడుగాని స్థావరాన్ని మార్చలేదు. దక్కన్‌లోని మిగతా నాల్గు స్వతంత్ర ముస్లిమ్ రాష్ట్రాలతో సరైన సంబంధాలు పెట్టుకోవడానికి ఈ ప్రాంతంలో ఉండడమే మంచిదనీ సుల్తాన్ కులీ తలపోశాడు. దక్కన్‌లోని పెద్ద ముస్లిమ్ సామ్రాజ్యాలైన అహమద్‌నగర్, బీజాపూర్-రెండూ సమానస్థాయిలో ఉంటేనే గోలకొండలో ఐక్యతను కాపాడుకుంటూ సామ్రా జ్యంలో శాంతి భద్రతలుండేలా చూసుకోవచ్చనీ సుల్తాన్ కులీ అభిప్రాయం. అందుకని గోలకొండలో ఉంటూ ఈ ఇద్దరి సంబంధాల మీదా ఓ కన్ను వేసి ఉంచాడు.

కవులకు మడులూ మాన్యాలూ ఇచ్చే సాంప్రదయాన్ని సుల్తాన్ కులీయే ప్రవేశపెట్టాడు. 'చతురవచో రచనాతి ప్రతిభా సుకవిత్వ, తత్వపాటు'డైన ఈడూరి ఎల్లనామాత్యునికి సుల్తాన్ కులీ 'కోర్కొలను' గ్రామంపై అధికారాన్ని ఇచ్చాడు. ఈ ఎల్లనార్యుడే శంకర కవి రాసిన హరిశ్చంద్రోపాఖ్యానము కృతిభర్త.

అప్పట్లో తెలంగాణాలో అనేక కోటలుండేవి. నాటి అధిపతులు ఒకళ్ళతో మరొకళ్ళు ఎప్పుడూ కలహించుకుంటూ వుండేవారు. సుల్తాన్ కులీ వీళ్ళందర్నీ ఓడించి, ఆ స్థావరాలన్నింటినీ తన ఏలుబడిలోకి తెచ్చుకుని తెలుగు దేశ సమగ్రతకు ఎంతో కృషి చేశాడు.

కానీ, కుతుబ్‌షాహీ సుల్తాన్ తన రాజ్య వ్యాప్తికోసం దండయాత్రలు చేసినప్పుడు ఎన్నో హిందూ దేవాలయాల్ని కొల్లగొట్టినట్లు స్పష్టమవుతోంది. దేవర కొండ కోటని వశపరచుకునేటప్పుడు ఆ ప్రాంతంలోని గుళ్ళను గోపురాలను కూలగొట్టి, ఆ స్థానాలలో మసీదు నిర్మాణం చేయమని సుల్తాన్ కులీ ఆదేశించినట్లు అప్పట్లో గోలకొండలో ఉన్న ఓ చరిత్రకారుడు 'తారిఖ్-ఇ-కుతుబ్‌షాహి' లో రాసాడు. అతనే-తన రాజ్యంలో సుల్తాన్‌కులీ మొత్తం వేయి హిందూ దేవాలయాన్ని కూలగొట్టి వాటి స్థానంలో మసీదుల్ని కట్టించాడని పేర్కొన్నాడు. అంతేకాకుండా ఇస్లామ్ రాజమతం కావడంతో హిందూ మతానికి సరైన పోషణ లభించక కుతుబ్‌షాహీల కాలంలో ఇస్లామ్ మతము బాగా ఉచ్ఛస్థితిలో వుంది. ఎక్కువ మసీదుల నిర్మాణం జరిగింది. కొందరు హిందువులు కూడా సుల్తాన్‌ల దగ్గర తమ స్థానాన్ని పదిలపరచుకోవడానికని తమంతట తామే కుట్రలుపన్ని హిందూ దేవాలయాల్ని కూల్పించి, వాటి స్థానాల్లో మసీదులు కట్టడానికి ప్రముఖపాత్ర వహించిన సందర్భాలూ కుతుబ్‌షాహీల కాలంలో వున్నాయి.

సుల్తాన్‌కులీ తన ఇంటిలో విపత్కర పరిస్థితుల్ని ఎదుర్కోవలసి వచ్చింది. ఆయన ఆరుగురు కుమారులు ఎప్పుడూ తమలోతాము పోట్లాడుకుంటూ ఉండేవారు. అలా పోట్లాడుకునేవాళ్ళని సుల్తాన్ కులీ చెరసాలలో పెట్టేడు.

సుల్తాన్ కులీ పెద్దకుమారుడైన హైదర్‌కులీ తండ్రి ఉండగానే మర ణించాడు. రెండవ కుమారుడు కుతుబుద్దీన్ మెతక స్వభావం కలవాడు. నాల్గవ కుమారుడు అబ్దుల్ కరీం అప్పటికే తండ్రికి వ్యతిరేకంగా తిరుగుబాటుని లేవ దీసాడు. బీజపూర్ సుల్తాన్ సాయంతో గోలకొండని ముట్టడించాలనుకున్నాడు. కానీ ఆ ప్రయత్నాలు ఫలించనివ్వలేదు సుల్తాన్‌కులీ. ఆఖరికి అబ్దుల్ కరీం బీజపూర్ సరిహద్దు ప్రాంతాల్లోనే అసువులు బాసాడు. గోలకొండలో నున్న మూడవ కుమారుడు యార్‌కులీ, అయిదవ కుమారుడు దౌలత్‌కులీ ఎప్పుడూ

కలహిస్తూ ఉండేవారు. వీళ్ళవల్ల సుల్తాన్‌కులీకి ఎంతో మానసిక వ్యథ కలుగుతుండేది. పిచ్చి పనులు ఎక్కువగా చేసే దౌలత్‌కులీని అందరూ పిచ్చి రాకుమారుడని పిలుస్తుండేవారు. యార్‌కులీ, దౌలత్‌కులీల కుట్రలు, కలహాలు, రాజ్యకాంక్ష తనకి తలనొప్పిగా తయారవడంతో, కుమారులని కూడా దయ చూపించకుండా సుల్తాన్‌కులీ భువనగిరి దుర్గంలో దౌలత్‌కులీని, గోలకొండ కోటలో యార్‌కులీని బంధించాడు. ఈ రెండు కోటలూ దూరంగా ఉండడంవల్ల వాళ్ళిద్దరిమధ్యా కలహాలు తగ్గాయి గాని, బందిఖానాలో వున్నా యార్‌కులీ కుట్రలు పన్నడం మానలేదు.

తండ్రిని తొలగించకపోతే తన అన్న కుతుబుద్దీన్‌ని ఎక్కడ రాజుగా ప్రకటిస్తాడోనని కలత చెందసాగాడు. అంతరంగికుడైన మీర్ మహమూద్ హందానీని తండ్రిని చంపమని వియోగించాడు.

ఆ రోజు సుల్తాన్‌కులీ మస్జిద్‌సఫాలో నమాజు చేసుకున్న తర్వాత కూలీలకు, మేస్త్రీలకు మసీదు కొన్ని భాగాల నిర్మాణం గురించి సలహా లిస్తున్నాడు. సరిగ్గా ఆ సమయంలో మీర్‌మహమద్ హందానీ కరవాలంతో దూసుకువచ్చి సుల్తాన్‌కులీ శిరస్సుని ఖండించాడు. సుల్తాన్ కులీ భౌతిక కాయం గోలకొండ కుతుబ్‌షాహి వంశీయుల సమాధులున్న చోట ఖననం చేయబడింది.

ఇలా గొప్ప శూరుడు, రాజకీయవేత్త, గణితశాస్త్రపారంగతుడు, విజేత, పరిపాలనాదక్షుడు, గోలకొండ రాజ్య నిర్మాత, ప్రభుభక్తిపరాయణాతత్పరుడు, ప్రజాహిత శేఖరుడుగా అరవై సంవత్సరాలు దక్కనులో పరిపాలనా బాధ్యతలు నిర్వహించిన సుల్తానుకులీ కుతుబుల్ముల్క్ ఆఖరికి తన కన్న కుమారుడు యార్‌కులీ కుట్రవల్ల 2-9-1543 వ సంవత్సరంలో తన తొంభై తొమ్మిదవ ఏట ప్రాణాల్ని పోగొట్టుకున్నాడు.

తన రాజ్యంలోని ప్రజలు ముప్పాతిక మూడువంతులు హిందువులే కాబట్టి వాళ్ళ హృదయాల్ని చూరగొంటే తప్ప సుస్థిరంగా రాజ్యం చేయలేమని సుల్తాన్‌కులీ గుర్తించాడు. బహమనీ సుల్తాన్ మహమూద్‌షా స్థానికులని సరిగా ఆదరించకపోవడం వల్లనే కష్టాలను కొని తెచ్చుకున్నాడని ఆయన కొలువులో వున్న

ప్పుడు సుల్తాన్ కులీ గమనించాడు. ఆ గమనిక తను రాజైన తర్వాత హెచ్చరికైంది. అందుకనే తాను పరదేశీయుడనీ ఇతర మతం వాడని ప్రజలు మరచి పోయేంత అనురాగంతో పాలన చేసాడు. జాతి మత భేదాల్ని పాటించకుండా అర్హత వున్న వాళ్ళకు ఉద్యోగాలిచ్చాడు. ఆ తర్వాత శ్రీకృష్ణదేవరాయలు అల్లుడై, విజయనగర సామ్రాజ్యానికి అధిపతి అయిన అళియ రామరాయలు సుల్తాన్ కులీ కొలువులో కొన్నాళ్ళున్నాడు. ఆంధ్ర దేశాన్నంతటినీ ఒక రాజ్యం క్రిందకు తీసుకొచ్చి ఐక్యతకు అంకురార్పణ చేసాడు సుల్తాన్ కులీ.

సుల్తాన్ కులీ టర్కిస్థాన్ వెళ్ళిపోవాలని ఎప్పుడూ అనుకోలేదు. ఇక్కడే స్థిరపడి పోవాలనుకున్నాడు.

సుల్తాన్ కులీ మొదట రాజ్యాన్ని స్థాపించినప్పుడు తెలంగాణాలోని కొంత భాగం మాత్రమే ఇతని పాలనలో వుంది. మిగతా తెలంగాణా, కోస్తా ఆంధ్రదేశం గజపతుల ఆధీనంలో వుంది. కృష్ణదేవరాయలు కళింగ దండయాత్ర జరిపి, కోస్తా ఆంధ్ర దేశాన్నంతా జయిస్తున్న కాలంలో రాచకొండ, దేవరకొండ దుర్గాలను కులీకుతుబ్‌షా స్వాధీనం చేసుకున్నాడు. కానీ త్వరలో కృష్ణదేవరాయలతో జరిగిన ముఖాముఖి యుద్ధంలో ఈతడు పూర్తిగా ఓడిపోయాడు. రాయల మరణానంతరం ఇతడు ఓరుగల్లు, ఖమ్మంమెట్టు, బెల్లంకొండ, కొండపల్లి, కొండవీడు దుర్గాలను, మెదక్, పానుగల్లు దుర్గాలను జయించాడు. తెలంగాణా అంతా ఇతని ఆధీనంలోకి వచ్చింది.

ఈ యుద్ధాలలో సీతాపతిరాజు అనే ప్రముఖ వీరునితో కులీకుతుబ్‌షా పోరాడవలసి వచ్చింది. ఈ సీతాపతిరాజు సీతాబుఖాన్, చిత్తాపుఖాన్ అని కూడా చరిత్రలో పిలువబడ్డాడు. మహమ్మదీయ రాజ్య విస్తరణను కొంత వరకైనా ప్రతిఘటించే వుద్దేశంతో ఇతడు ఖమ్మంమెట్టును తన కేంద్రంగా చేసుకుని దక్షిణ తెలంగాణాను పాలించాడు. ఇతడు మూడుసార్లు కొండపల్లి, ఖమ్మంమెట్టు, ఓరుగల్లు ప్రాంతాలలో కులీకుతుబ్‌షాతో పోరాడాడు. మూడుసార్లు ఓడిపోయాడు. తాను పరిపాలించిన స్వల్పకాలంలో ఈ సీతాపతిరాజు ఓరుగల్లు దేవాలయాన్ని బాగు చేయించి, పాకాల చెరువును మరమ్మత్తు చేయించి ప్రజోపకార్యాలెన్నో చేయించాడు. అసలు విషయానికొస్తే తెలంగాణాని జయించి కుతుబ్‌షా పాలనకి శ్రీకారం చుట్టినవాడు సుల్తాన్‌కులీ. నిశిత ఖడ్గధారినై అరవై డెబ్బై దుర్గాలను ఆక్రమించానని స్వయంగా చెప్పుకున్నాయన.

2

యార్‌కులీ ఆజ్ఞానుసారం సుల్తాన్‌కులీని సంహరించిన మీర్ మహమూద్ హందాని ఆనందంగా ఈ వార్తని ఆయనకు చెప్పాలనే తాపత్రయంతో అతని దగ్గరకు వెళ్లాడు.

'మీర్ మహమూద్ హందానీ బతికుంటే రహస్యం బయటకు పొక్క వచ్చు' అనే అనుమానంతో అతడిని చటుక్కున నరికేసాడు యార్ కులీ.

చూస్తున్న వాళ్ళందరూ కూడ అతని క్రూరత్వానికి వణికిపోయారు.

చెరసాల నుండి విముక్తుడైన యార్ కులీ 1548 లో అనుచరుల సాయంతో జంషేద్ కుతుబ్‌షా పేరుతో గోలకొండ సింహాసనాన్ని అధిష్టించాడు. వెంటనే అతని అనుచరులు జంషేద్ రెండో అన్న గారైన కుతుబుద్దీన్ నివాసానికి వెళ్ళి అతని కన్నుల్ని పెరికివేసి అంధునిగా చేసారు. నిరపరాధియైన కుతుబుద్దీన్ తమ్ముడి స్వార్థానికి బలై పెద్ద శిక్షనే అనుభవించాడు.

సుల్తాన్ కులీ మరణించిన తర్వాత మూడు రోజులు రాజ్యమంతా శోక సముద్రంలో మునిగిపోయింది. నాల్గవ రోజున జంషేద్ కొలువు తీర్చి సైనికాధి కారుల్ని, ఇతర పెద్దల్ని పిలిచి, 'ఎవరైనా సరే నా అధికారాన్ని ధిక్కరిస్తే కాలరాస్తా'నని బెదిరించాడు.

'ఇబ్రహీం సమర్థుడుకాడు అందరూ నాకే తప్పక సహకారాన్ని అందిం చాలి' అనీ ఆజ్ఞాపించాడు. సైన్యం సాయంతో గోలకొండ రాజ్య భాగాలన్నింటినీ స్వాధీనపరుచుకున్నాడు.

అధికారం కోసం తనతో పోటీపడిన మరో తమ్ముడు దౌలత్ కులీ తప్పిం చుకుని వస్తే తనకెక్కడ ముప్పు వాటిల్లుతుందోననే భయంతో భువనగిరి కోట దగ్గర దౌలత్ కులీ తప్పించుకోకుండా గట్టి బందోబస్తు చేసాడు.

జంషేద్ తన తమ్ముడు ఇబ్రహీంతోపాటు వరుసకు సోదరులైన మరో ఇద్దర్ని కూడా వెంటనే గోలకొండకి రమ్మని కబురు చేసాడు.

ఇబ్రహీంతో వున్న శ్రేయోభిలాషులు ఎటువంటి పరిస్థితుల్లోనూ అన్నగారి దగ్గరకు వెళ్ళవద్దని హెచ్చరించారు బీదర్ సుల్తాన్ ఆలీబరాద్‌ని సాయమడగమన్నారు. ఆ రాత్రే తన సైన్యంతో బీదర్ బయల్దేరాడు ఇబ్రహీం.

ఆలీబరాద్ అతడిని సాదరంగా ఆహ్వానించాడు. విషయాన్ని ముందే తెలుసుకున్న వాడవడంతో గోలకొండమీద యుద్ధానికి వెళ్ళడానికి ముందు కొన్ని రోజులు విశ్రాంతి తీసుకొమ్మన్నాడు ఇబ్రహీంని.

రెండు వారాలపాటు అక్కడే వున్నాడు ఇబ్రహీం.

ఈతడిని సంతోష పెట్టమనికి ఆలీబరాద్ ఎన్ని కార్యక్రమాల్ని ఏర్పాటు చేసినా ఇబ్రహీం తండ్రి చనిపోయిన శోకసాగరంలోంచి బయటికి వచ్చి ఆనందించలేకపోయాడు. రాత్రింబగళ్ళు ఆ దిగుల్లోనే వుండి, నల్లదుస్తులతోనే ప్రజల ముందుకొచ్చేవాడు.

రెండు వారాల తర్వాత పెద్ద సైన్యంతో ఆలీ ఇబ్రహీం, బీదర్ నుండి గోలకొండ ముట్టడికి బయల్దేరారు.

గోలకొండ కోట బయట జరిగిన యుద్ధంలో రెండు పక్షాలకి సంబందించినవాళ్ళు ఎంతోమంది మరణించారు. సాయంత్రంకల్లా తన సైన్యంకన్నా శతృసైన్యం బలమైనదని గ్రహించిన జంషేద్ కోట లోపలికి వెళ్ళి తలుపులు వేసేసుకున్నాడు. ఆలీ, ఇబ్రహీం కోటని ముట్టడించాలని చూసారు.

ఇంతలో జంషేద్ మరో వ్యూహాన్ని పన్నాడు.

'నీ అన్నగారి మీద దండయాత్ర చెయ్యడంలో అర్థముందా? పెద్దవాడినైన నేనే రాజ్యానికి వారసుణ్ణి. శతృత్వాన్ని విడనాడితే సైన్యాధిపతిని చేస్తా'నని ఇబ్రహీంకి కబురు చేసాడు జంషేద్.

కానీ ఇబ్రహీం ఈ మాయ మాటలకు లొంగలేదు. తండ్రి రాజ్యానికి తానే వారసుడనన్నాడు. తండ్రిని చంపినవాడి రక్తం కళ్ళ జూడాలి కాబట్టి వెంటనే వాణ్ణి తన కప్పగించమన్నాడు.

జంషేద్ వీటికి ఒప్పుకోలేదు. అప్పుడు తప్పక అహమ్మద్‌నగర్ సుల్తాన్ బుర్హాన్ నిజామ్‌షా సాయాన్ని కోరాడు జంషేద్. బీజాపూర్ సుల్తాన్‌కన్నా తన ఆధిక్యాన్ని నిరూపించుకోవాలని, తన సామ్రాజ్యాన్ని విస్తరించుకోవాలి అనే తపనతో అందుకు ఒప్పుకున్నాడు బుర్హాన్‌నిజామ్‌షా.

హఠాత్తుగా బుర్హాన్ సైన్యం తన రాజ్యంపై దండెత్తి రావడంతో అలీ బరీద్, ఇబ్రహీంకి సహకారాన్నందించే విషయానికి స్వస్తి పలికి, తన రాజ్యాన్ని రక్షించుకోవడానికి వెనక్కి వెళ్ళిపోవలసి వచ్చింది. ఇలా వెళ్ళేప్పుడు ఇబ్రహీం కులీ సైన్యంలోని గజాలను, అశ్వాలను, యుద్ధసామగ్రిని కూడా అలీబరీద్ తన వెంట పట్టుకెళ్ళాడు. అటువంటి పరిస్థితుల్లో విధిలేక ఇబ్రహీం మిగిలిన అనుచరులతో విజయనగరం వెళ్దామని బయల్దేరాడు.

వాళ్ళటు వెళ్ళకుండా కూడా జంషేద్ ఎన్నో అవరోధాల్ని కల్పించాడు. విజయనగరం వెళ్ళే రహదారులన్నింటినీ మూయించాడు. గోలకొండ, విజయనగర రాజ్యాల సరిహద్దు ప్రాంతాల్లోని ఓ స్వతంత్రరాజు సర్దార్ నారాయణ పండితుడు. అతనికి కానుకలు పంపి, ఇబ్రహీంని విజయనగర సామ్రాజ్యంలోకి ప్రవేశించకుండా చూడమని కోరాడు. మామా పండితుడు ఇబ్రహీం కులీని, అతని అనుచరుల్ని బంధించాడు. వాళ్ళు తమ పరిస్థితుల్ని వివరిస్తూ విజయనగరరాజు అళియ రామరాయలుకు వర్తమానాన్ని పంపారు.

'రాకుమారుడైన ఇబ్రహీంకులీని, అతనిఅనుచరుల్ని వెంటనే విడిచిపెట్టు. లేకపోతే నీ అంతు చూస్తాను.' అనే వర్తమానాన్ని మామా పండితుడికి పంపించాడు రామరాయలు.

రామరాయలు వీరత్వం తెలిసిన అతను భయంతో ఇబ్రహీంని, అతని అనుచరుల్ని విడిచిపెట్టాడు.

రామరాయలు ఇబ్రహీం కులీని సాదరంగా ఆహ్వానించి, కొన్ని జాగీరులిచ్చి సత్కరించాడు.

మొదటి కుతుబ్‌షా సుల్తాన్ కులీ ఎలాగైతే హిందూ సర్దార్లని నమ్మి పెద్ద పదవులలో తన కొలువులో వుంచాడో అలాగే అళియ రామరాయలూ మహమ్మదీయ యోధులకు తన కొలువులో ఉద్యోగాలిచ్చాడు. సైన్యంలో వేలకువేల మహమ్మదీయుల్ని చేర్చుకున్నాడు. ఇటువంటి రామరాయలు తన మాజీ ప్రభువైన సుల్తాన్ కులీ కుమారుడు ఇబ్రహీంకి ఆశ్రయమివ్వడంలో ఆశ్చర్యమేమీలేదు.


ఇబ్రహీం బీజపూర్, ఇతర ముస్లిమ్ రాజ్యాలకన్నా విజయనగరానికే వలసపోవడానికి నిశ్చయించుకోవడం ఓ విశేషం! ఏడేళ్ళు విజయనగర సామ్రాజ్యంలో వుండడంవల్లే తెలుగు సాహితీ సంస్కృతుల ప్రభావం ఇబ్రహీం మీద ఎక్కువగా పడింది. ఆ తర్వాత ఆ ప్రభావం గోలకొండ రాజ్యం మీదా పడింది.

ఏది ఏమైనా ఇబ్రహీం దూరంగా వెళ్ళిపోవడం జంషేద్‌కి విజయమే అయింది.


ఎంతోకాలం దురాలోచనలు చేస్తూ చెరసాలలో మగ్గి - అరవైయేళ్ళ వయసులో అధికారదాహంతో ఎన్నో అకృత్యాలనుచేసి అధికారాన్ని చేజిక్కించుకున్న అతడిని చూస్తే, అందరికీ అదోవిధమైన భయంగానే వుండేది. అధికారం కోసం తను చేసిన దురాగతాలన్నింటినీ చూసి అసహ్యించుకుని ఎక్కడ అందరూ దూరమవుతారోననే భయంతో జంషేద్ - అనుయాయులకు, ప్రభుత్వాధికారులకు, సేనాధిపతులకు ఎన్నో విలువైన కానుక లిచ్చేవాడు.

ఆలీ సాయంతో వచ్చిన ఇబ్రహీంని తరమగొట్టడంలో తనకి సాయపడిన బుర్హాన్‌ని కొన్నాళ్ళపాటు గోలకొండలో వుండి తన ఆతిథ్యాన్ని స్వీకరించమని అడిగాడు.


నెలరోజులపాటు గోలకొండలో వున్న బుర్హాన్, జంషేద్ ఆతిథ్యానికి ఎంతో సంతోషించాడు. గోలకొండ సుల్తాన్ చేస్తానన్న బుర్హాన్‌ని కాదంటాడు జంషేద్. 'తన కత్తితో సాధించిన విజయమైతేనే సుల్తాననిపించుకోవడానికి సంసిద్ధుడనవుతాను. ఇప్పుడు తన తండ్రి హారంలో ముత్యంలాగానే ఉంటా' నంటాడు జంషేద్. ఈ మాటలు బుర్హాన్‌కి కోపాన్ని తెప్పించాయి. అసంతృప్తితోనే అతను అహమ్మద్ నగర్ బయల్దేరిపోయాడు.




GOLCONDA FORT



NABEE BAGH





BANJARA DARWAJA




SAKTI TEMPLE IN FORT


KEESARAGUTTA AKKANNA MADANNA TEMPLE









DARUL SHIFA HOSPITAL




CHARMINAR




QUTUB SHAHI TOMBS




TOMB OF SULTAN QULI




TOMB OF IBRAHIM QULI QUTUB SHAH



TOMB OF MOHAMMED QULI QUTUB SHAH



QUTUB SHAH



అహమ్మద్ నగర్ సుల్తాన్ బుర్హాన్ దయతో తాను సుల్తానైతే అది గోల కొండ విజయం కాదు-అహమ్మద్ నగర విజయమవుతుందని భావించిన జంషేద్ కిరీటాన్ని ధరించడానికి ఒప్పుకోలేదని రాశారు కొందరు చరిత్రకారులు.

ఈతని కాలంలో దక్కన్ రాజ్యాల పరస్పర కలహాలు రాజకీయ అని శ్చితకి కారణాలు అయ్యాయి. అహమ్మద్ నగర్ సుల్తాన్ తప్ప విజయనగర, బీజాపూర్, బీదర్ విరోధులయ్యారు. జంషేద్ ఏడేళ్ళ పాలనలో అయిదేళ్ళు యుద్ధాంతోనే విసిగిపోయాడు. మానసికంగా జంషేద్‌లో కూడా క్రమంగా మార్పులు రాసాగాయి. అందర్నీ మానసికంగా హింసించే స్థితికి చేరుకున్నాడు. ఇతని బాధలు భరించలేక కొలువులో పనిచేసేవాళ్ళుకూడా కొంతమంది ఇతర ప్రాంతాలకి వలస పోయారు.

బుర్హాన్ తనకి సాయం చేయడంతో ఇబ్రహీం ఆదిల్‌షాతో యుద్ధానికి సాయం రమ్మని బుర్హాన్ అడగడంతో కాదనలేకపోయాడు జంషేద్. స్వయంగా తానే యుద్ధరంగంలోకి దూకి ఇబ్రహీం ఆదిల్, ఆలీ బరిద్ సైన్యాల నెదుర్కొని వాళ్ళందర్నీ బీదర్ దాకా తరిమివచ్చాడు.

కొన్నాళ్ళు వేచివుండి, బుర్హాన్ సైన్యం వెనక్కి వెళ్ళిపోయిందని తెలిసిన తర్వాత హఠాత్తుగా గోలకొండ మీదకి దండెత్తుకు వచ్చాడు ఆలీబరీద్. అంతకు ముందే యుద్ధం నుంచి తిరిగొచ్చిన జంషేద్ మళ్ళీ యుద్ధానికి సిద్ధంగా లేడు. రహస్యంగా కొంత సైన్యాన్ని సేకరించి బీదర్ మీద దండయాత్రకు వేరే మార్గాన వెళ్ళాడు జంషేద్. ఈ విషయాన్ని తెలుసుకున్న ఆలీబరీదు వెనక్కి బయల్దేరి దారిలోని పటాన్‌చెరువు, కలంగురు మధ్య జంషేద్ సైన్యాన్ని ఎదు ర్కొన్నాడు. ఇద్దరూ ఎవరి రాజ్యంవైపు వాళ్ళు వెళ్ళిపోయారు. ఆలీబరీదు అవకాశం దొరికితే చాలు గోలకొండను ముట్టడించడానికి ప్రయత్నాలు చెయ్య సాగాడు. నిర్విరామంగా యుద్ధాలు జరగసాగాయి. జంషేద్ సైనిక వ్యవస్థ, యుద్ధ వ్యూహరచనా శక్తి అమోఘం. ఆయన కవి కూడా! యుద్ధాలలో తను స్వయంగా దూకి శత్రువుల్ని భయభ్రాంతుల్ని చేసేవాడు. ఇలా అయిదు సంవ త్సరాలు నిరవధికంగా యుద్ధాలు చేసిన జంషేద్ రెండేళ్ళపాటు కాన్సర్‌తో బాధ పడి 22-'-1550 లో తన అరవైఏడవ ఏట మరణించాడు. జంషేద్ సమాధి సుల్తాన్ కులీ సమాధి ప్రక్కనే వుంది.

3

జంషేద్ ఏడేళ్ళపాలనలోనే కొద్దికొద్దిగా పుంజుకున్న సామంతులు స్వతంత్రాన్ని ప్రకటించడానికి ఎదురు చూస్తున్నారు. జంషేద్ మరణించేనాటికి కుమారుడు సుభాష్‌కులీ చిన్నవాడు కావడంతో వారసులూ సింహాసనాన్ని అక్రమించుకోవడానికి ప్రయత్నించారు.

గోలకొండ రాణులు పిన్నవయస్కుడైన సుభాష్‌కులీని సింహాసనాసీనుని చేయాలని రాజభక్తి పరులతో సంప్రదింపులు జరిపారు. బాలుడు రాజైతే శత్రువులు దండెత్తివస్తారని, సామంతులు తిరుగుబాటు చేస్తారని రాజకీయవేత్తలు భావించారు.

అంతకుముందు జంషేద్ పాలనా పద్ధతులు నచ్చక గోలకొండ నివాసి అయిన సయీఫ్‌ఖాన్ అహమ్మద్‌నగర్ వెళ్ళి ఆ సుల్తాన్‌ని ఆశ్రయించాడు. అతడిని పిలిపించి వకీలు పేష్వారుగా నియమించి, రాజకుమారుడు సుల్తాన్‌కులీకి యుక్తవయస్సు వచ్చేవరకు గోలకొండ రాజ్యపాలనా బాధ్యతలు చూడమని కోరాలని రాణి, సయీఫ్‌ఖాన్‌ని ఆహ్వానించింది. కొంతమంది ప్రముఖ వీరులు సుభాష్‌కులీ సింహాసనాన్ని అధిష్ఠించడానికి అంగీకరించలేదు. వాళ్ళలో ఒకడైన జగదేవరావు భువనగిరి దుర్గంలో బంధింపబడి వున్న దౌలత్‌కులీ పక్షము వహించాడు. గోలకొండలోని ఇతర పెద్దలు సయీఫ్‌ఖాన్ గోలకొండ చేరకముందే వారసునికి రాజ్యమప్పగించే పథకాలు సిద్ధం చేసారు. సుభాన్‌కులీ పట్టాభిషేకమవ్వగానే సయీఫ్‌ఖాన్ గోలకొండ చేరుకున్నాడు.

జగదేవరావు తన అనుచరులతో భువనగిరి దుర్గం వద్దకు వెళ్ళి, దాన్ని వశపరుచుకుని, దౌలత్‌కులీని చెరనుండి విడిపించాడు. చుట్టుప్రక్కలున్న మరికొన్ని దుర్గాలని ఆక్రమించుకుని, దౌలత్‌కులీని గోలకొండ సుల్తాన్‌గా ప్రకటించాడు. కొంత సైన్యాన్ని కూడదీసుకుని గోలకొండ మీద దండెత్తి బీరారు సుల్తాన్ సాయాన్ని అర్థించాడు.

ఈ లోపలే సయీఫ్‌ఖాన్ గోలకొండ చేరి పాలనా వ్యవహారాల్ని చేజిక్కించుకున్నాడు. రాణి, రాకుమారులకు గట్టి భద్రత కల్పించాడు.

ముందుగా సయీఫ్‌ఖాన్ భువనగిరి కోటను ముట్టడించాడు. కోటలోనున్న సైన్యాలు వీరోచితంగా పోరాడి సయీఫ్‌ఖాన్ సైన్యానికి విపరీతమైన నష్టాన్ని కలిగించాయి.

కోట స్వాధీనమయ్యే సూచనలు తగ్గడంతో సయీఫ్‌ఖాన్ జగదేవరావుకి సంధి రాయబారాన్ని పంపాడు. కానీ జగదేవరావు అంగీకరించలేదు. దాంతో తప్పనిసరై సయీఫ్‌ఖాన్ మరికొంత సైన్యాన్ని సమకూర్చుకుని కోటను ముట్టడించాడు. ఈ యుద్ధంలో జగదేవరావు సైన్యానికి తీవ్రనష్టం వాటిల్లింది. జగదేవరావు విధిలేక సయీఫ్‌ఖాన్‌కి భువనగిరి కోటను స్వాధీనపరచి, శరణు వేడుకున్నాడు. తన తమ్ముడు ఇబ్రహీంతప్ప మరెవ్వరికీ గోలుకొండ సుల్తాన్ అయ్యే అర్హత లేదంటాడు దౌలత్‌కులీ.

సయీఫ్‌ఖాన్ వాళ్ళిద్దర్నీ బంధించి చెరసాలలో వుంచి భువనగిరి కోటలో కొంత సైన్యాన్నుంచి గోలకొండ చేరుకున్నాడు. అప్పటినుంచీ సయీఫ్‌ఖాన్ తనకెదురులేదనే ధీమాతో విర్రవీగడం ప్రారంభించాడు. ఎవరినీ లక్ష్యపెట్టేవాడు కాడు.

ఈతని ప్రవర్తనతో విసిగిపోయినవారు ఇబ్రహీం కులీని గోలకొండకి రప్పించి, అతని చేతిలో రాజ్యాన్ని పెట్టాలని ఆలోచించసాగారు.

కొద్దికాలం క్రితం సుభాన్ కులీని సింహాసనారూఢుడిగా చెయ్యడానికి కృషిచేసినవాళ్ళే ఇబ్రహీంకులీకి రాజ్యాధికారాన్ని చేపట్టి, గోలకొండ రాజ్యాన్ని కాపాడమని విన్నతులు పంపుకున్నారు.

ఈ వినతులను అందుకోగానే విజయనగరరాజు రామరాజు దగ్గర శలవు తీసుకుని గోలకొండ బయల్దేరాడు ఇబ్రహీం కులీ. తన సోదరుడు వెంకటాద్రి నాయకత్వంలో కొంతసైన్యాన్ని వెంట పంపుతానన్నాడు రామరాజు. కానీ ఇబ్రహీం కులీ వద్దన్నాడు. అయినా కూడా ఓ పాతిక మైళ్ళదూరం వచ్చి సాగనంపాడు రామరాజు.

ఆ తర్వాత దారిలో అయినుల్‌ముల్క్ అనుయాయుడు నానప్ప ఇబ్రహీంని అడ్డగించాడు. ఇబ్రహీం అతడిని సంహరించి ముందుకు బయల్దేరాడు. ముందు కోవిలకొండ చేరుకున్నాడు. అక్కడ చాలామంది ఇబ్రహీం నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నవాళ్ళున్నారు. వాళ్ళని కలుసుకోగానే ఈ వార్త క్షణాల్లో గోలకొండ చేరింది.

అయినుల్‌ముల్క్ తన తాణేదారుడు ఖుదవంద్‌ఖాన్‌ని పిలిచి గోలకొండ రక్షణ చూసుకుంటూ వుండమని సైన్యాన్నంతటినీ తీసుకుని కోవిలకొండ బయల్దేరాడు.

అలా సైన్యాన్నంతటినీ కోవిలకొండ తీసుకు వెళ్ళడం తెలివైన పని కాదని తాణేదారు ఖుందావంద్‌ఖాన్ హెచ్చరిస్తున్నా అయినుల్‌ముల్క్ వినిపించుకోలేదు.

అయినుల్‌ముల్క్ అటు వెళ్ళగానే గోలకొండలో ప్రజా ఉద్యమం వువ్వెత్తున లేచింది. ఇబ్రహీం వచ్చి రాజ్యాన్ని చేపట్టాలని వందల కంఠాలు ముక్తకంఠంగా పలికాయి. ఖుదావంద్‌ఖాన్ ఈ ఉద్యమాన్ని అణచడానికి ప్రయత్నించి ప్రాణాల్ని పోగొట్టుకున్నాడు. వెంటనే జగదేవరావు గోలకొండ సుల్తాన్‌గా ఇబ్రహీం కులీ పేరుని ప్రకటించాడు.

ఈ విషయాలన్నీ తెలిసిన అయిమల్‌ముల్క్ తిరిగి గోలకొండ రాకుండా అటునుంచి అటే అహమద్‌నగర్ వైపు వెళ్ళిపోయాడు. వెళ్తూవెళ్తూ ఓ వార్తాహరుడిద్వారా ఇబ్రహీం కులీకి శుభాకాంక్షాల్ని తెలిపి మరీ వెళ్ళాడు.

మూడు రోజులు మాత్రం కోవిలకొండలో వుండి గోలకొండ బయల్దేరాడు ఇబ్రహీం కులీ. ఆయన పట్టణ పొలిమేరలకు చేరాడనగానే ప్రజలందరూ ఎదురొచ్చి ఘనమైన స్వాగతాన్ని పలికి రాజ్యంలోకి ఆహ్వానించుకు వెళ్ళారు.

4

తండ్రి సుల్తాన్ కులీకుతుబుల్ముల్క్ చనిపోయేనాటికి ఇబ్రహీం వయస్సు కేవలం పద్నాలుగు సంవత్సరాలే!

రాజ్యకాంక్షతో అన్న జంషేద్ ఎక్కడ ప్రాణాలు తీస్తాడోననే భయంతో విజయనగరం వలస వెళ్ళిపోయాడు.

అక్కడున్న ఏడేళ్ళ కాలంలోనే ఇబ్రహీంకి తెలుగు ప్రజలు, సాహిత్యంతో సన్నిహిత సంబంధ మేర్పడింది. పరిపాలన గురించి ఎన్నో విషయాలను తెలుసుకున్నాడు.

భట్టుమూర్తిలాంటి కవులతో సన్నిహిత సంబంధాలేర్పడ్డాయి ఇబ్రహీంకి. వాళ్ళ సాన్నిహిత్యంవల్ల తెలుగు చక్కగా నేర్చుకోవడమేకాక, తెలుగు కవులన్నా కూడా గొప్ప అభిప్రాయమేర్పడింది.

ఆ తర్వాత గోలకొండకి తిరిగి వచ్చిన తర్వాతకూడా ఈ అభిమానం తగ్గలేదు.

తన సంస్థానంలో ఎంతోమంది ఉర్దూ, పారశీ కవులతోపాటు తెలుగు కవులూ వుండేవారు. సమయం దొరికితే చాలు వాళ్ళతో సాహిత్య చర్చలలో మునిగిపోయేవాడు ఇబ్రహీం. ఇతర రాజ్యాల నుంచి ప్రముఖులెవరైనా వస్తుంటే వాళ్ళతో తమ ఆస్థాన కవుల్ని తీసుకురమ్మని కోరేవాడు. వచ్చిన తర్వాత వాళ్ళతో సాహిత్య చర్చలు జరిపేవాడు. ఇబ్రహీం సాహిత్యోపాసకుడు! తెలుగులో స్వయంగా కవిత్వం చెప్పేవాడు. రమ్ము. పొమ్మని కవులతో సరస మాడేవాడు.

ఇబ్రహీం ఆస్థాన తెలుగుకవి అద్దంకి గంగాధర కవి. గంగాధరకవి తపతీ సంవరణో పాఖ్యానము లాంటి ప్రబంధాల్ని రాశాడు. దీన్ని ఇబ్రహీంకే

అంకితమిచ్చాడు. తెలుగు కావ్యాన్ని అంకితం చేసుకున్న మొదటి మహమ్మదీయ సుల్తాన్ ఇబ్రహీం కులీకుతుబ్‌షా.

“శౌరీఘనుడై కరుణారస వృష్టిచే
నిరాయాసత బ్రోచుగావుత నృపాగ్ర...మల్కిభరాము శాంతిపున్”
అని గంగాధర కవి దీవించేసరికి పుప్పొంగిపోయాడు ఇబ్రహీం.

“పెక్కుకృతుల్ చమత్కృతుల బెంపుగ నంతిరిగాని సీదుస
మ్యకృత్తి కన్యపైగల మమత్వము వర్తిల దందు లెక్కకుం
బెక్కువగాగ గోపికల మించి వసించిన నేమి రాధపై
మక్కువ యెక్కువై మిగుల మన్ననసేయడె శౌరివేడుకన్?”

ఈ విధంగా అంటూ ఇబ్రహీం తపతీ సంవరణోపాఖ్యానమును పౌరాణిక గాథను కృతిపొందాడు.

తపతీసంవరణో పాఖ్యానము మహాభారతంలోని ఆదిపర్వంలో వుంది. దానిని నన్నయ 28 గద్య పద్యాలతో వ్రాశాడు దీనినే గంగాధరుడు పెంచి, అష్టాదశవర్ణనలూ జొప్పించి అయిదాశ్వాసాల కావ్యంగా వ్రాశాడు. భారతంలోని కథను ప్రబంధంగా మార్చడానికి గంగాధరుడు చాలా మార్పులు చేసాడు. ఇభరాముడి కోరిక మీదే గంగాధరుడు ఈ ప్రబంధ రచనకు పూనుకున్నాడు.

తెలుగు కవుల పద్యాలలో ఇబ్రహీం ఇభరాముడయ్యాడు. ప్రభువు మహమ్మదీయుడైనా హైందవ దేవతలు రక్షింతురుగాక అని కవులు దీవించారు.

గంగాధరుడు తన కావ్యంలో మంగళాచరణంలో ఇలా వ్రాసాడు:

శ్రీసతి మించుగాగ తులసీ దళమాలిక కౌస్తుభోజ్వలం
బై సురచాపలీల జెలువందగ వేణురవంబు గర్జితం
బై సొబగొంద శౌరి ఘనుడై కరుణారస వృష్టిచే నిరా
యాసత బ్రోచుగావుత నృపాగ్రణి మల్కిభిరాము శాంతిపున్.

హరిశ్చంద్రుడు, నలుడు, పురుకుత్సుడు, పురూరవుడు, సగరుడు, కార్తవీర్యార్జునుడు మొదలైనవాళ్ళకోవలో ఇభరాముడిని కవులు నిలిపారు. ఏడవ చక్రవర్తిగా, పదిహేడవ మహారాజుగా చాటుపద్య మణిమంజరిలో కీర్తించారు.

ఏడు కులాద్రు లెక్కి వెసనేడు పయోధులు దాటి లీలమై
నేడవ దీవులం దిరిగి యేడుగడన్ విహరించి కీర్తియీ
రేడు జగమ్ములన్ వెలయ నేలిన మల్కిభిరామచంద్రుడే
యేడవ చక్రవర్తి పదునేడవరాజు ధరాతలమ్మునన్.

మన పురాణాలలోని ఏ రాముడూ ఈ ఇభరాముడితో సమానం కాదన్నారు.

రాముడు దుక్కిముచ్చు, రఘురాముడు క్రోతులరాజు, రేణుకా
రాముడు పోటుబంటు పడురాగ సమంచితుడైన గోపికా
రాముడు వెర్రిగొల్ల, డిక రాష్ట్రములందు సమానులేరయా
రాముల నెంచిచూడ నిభరామ మహీధవ భవ్యవైభవా!

ఇంకా ఇబ్రహీం సంస్థానంలో కందుకూరి రుద్రకవి, పొన్నికంటి తెలగనార్యకవిలాంటి కవులెందరో వుండేవారు. మొత్తం ఎనిమిది భాషలకు చెందిన కవులు ఇబ్రహీం కొలువులో వుండేవారు. సాహిత్య సామరస్యానికి ఇబ్రహీం కొలువు చక్కటి ఉదాహరణ.

పొన్నకంటి తెలగన్న రాసిన అచ్చతెనుగు కావ్యము యయాతిచరిత్ర ఈ కాలంలో వచ్చిందే. ఇబ్రహీం కులీకుతుబ్‌షా సేనలో గొప్ప అధికారియైనఅమీన్‌ఖాన్ దీనినికృతి నందాడు. ఈయయాతి చరిత్రము మొట్టమొదటిఅచ్చతెనుగు కావ్యము. అమీన్‌ఖాన్ ఏ మాత్రము మతద్వేషము లేనివాడు. హిందువులను బాగా అభిమానించేవాడు. బహుభాషావేత్త. అరబీ, పారసీ, గుజరాతీ, ఆరే, అచ్చతెలుగు, కన్నాడీ బాగా తెలిసినవాడు.

'యయాతి చరిత్ర' మొదట్లో పొన్నికంటి తెలగన్న ఇబ్రహీం గురించి ఇలా రాసాడు:

"ఆ పీడేలన్ సౌబగుల
పూలువిల్తుడు నిచ్చ బాగపుంబలి యనగా
దీవులకు బాదుసాలకు
దేవర యిభరాముశాహు తేజదరంగన్."

ఇలా ఇబ్రహీంని అందంలో మన్మథుడు, దానగుణంలో బలిచక్రవర్తి, రాజులకి రాజుగా కీర్తించడమే కాకుండా మరో పద్యంలో ఇంకా ఆకాశానికెత్తారు:

"దురమున నోడిపోయి మరి త్రోవలుగానక మార్తురెంతనే
ర్పరు లిభరాము శాహువు తిరంబగు నండనుజేరి తొంటియ
చ్చెరువగు సౌమ్ము రాకొమరుచే గడు మ్రొక్కులగాంతురౌ గదా
వెరవరులైన వారలకు విశితయె యాసిరులెందు నుండినన్"

సుల్తాన్ ఇబ్రహీంని ఆ కాలంలోని తెలుగు కవులు రకరకాలుగా పొగిడారు.

"కరయుగమును చరణంబులు
నురము లలాట స్థలంబు నున్నత భుజముల్
సరిధరణ మోపి, మ్రొక్కిన
బరువడి సాష్టాంగమండ్రు పరమ మునీంద్రుల్"

అనే పద్యములో చివరి పంక్తిని మార్చాడు ఓ కవి- "మఱిమఱి నీశత్రులెల్ల మల్కిభరామ!" అంటూ. మరోపద్యం—

"యరలవ మదనస యనుచు
బరువడి నీ యక్షరములు భయ నయ తతులన్
నిరతమును వ్రాయనేర్చిరి
మఱి మఱి నీ పుత్రులెల్ల మల్కిభరామా!"

సుల్తాన్ ఇబ్రహీం చనిపోయినప్పుడు ఓ కవి బాధతో ఇలా అన్నాడు.

"రారవిధాత! యోరి వినరా! తగురా! తలకొట్లమారి! ని
స్సారపు లోభిరాజులను జంపక మల్కిభరామ భూవరున్
జారు యశోధరున్ సుగుణి జంపితి వర్థులకేమి దిక్కురా
చేరిననింత రాజును సృజింపగ నీ తరమా వసుంధరన్?"

తెలుగు కవులు కూడా ఇబ్రహీం మరణించినప్పుడు ఇంతగా బాధ పడ్డారంటే ఆయన తెలుగు సాహిత్యానికి, ప్రజలకు ఎటువంటి సేవ చేసాడో అర్థమై పోతోంది.

వేమనకూడా ఇబ్రహీం కుతుబ్‌షా కాలంలో జీవించివున్నాడని చెబుతున్నారు. ఇబ్రహీం కాలంలోనే కందుకూరి రుద్రకవి మొట్టమొదటి యక్షగానమైన 'సుగ్రీవ విజయాన్ని' రాశాడు. యక్షగానం లాంటి కళలకు కూడా ఈయన కాలంలో మంచి ఆదరణ లభించింది. సభల్లో, దేవాలయాల్లో, ఉత్సవాల్లో, ఈ గేయప్రధానమైన యక్షగానాల్ని ప్రదర్శిస్తుండేవారు.

కవులకు గొప్ప గొప్ప బహుమతులిచ్చి గౌరవించడమే కాకుండా జాగీరులను కూడా ఇస్తుండేవాడు. కందుకూరు రుద్రకవికి నెల్లూరు జిల్లాలోని రెంటచింతల గ్రామాన్ని జాగీరుగా ఇచ్చాడు. 'నిరంకుశోపాఖ్యానము'నూ రాసిన కందుకూరి రుద్రకవికి కవిత్వంతో పాటు మంత్రసిద్ధి కూడా ఉందంటారు. ఈయన కాలంలోనే సరిగొండ ధర్మన్న 'చిత్ర భారతం'; నిరోష్ఠ్య రామాయణం అనే పేరుతో దశరథరాజ చరిత్రను మరింగంటి సింగనాచార్యుడు రాసాడు.

విజయనగరంలో వున్నప్పుడు భాగీరథి అనే తెలుగు ఆడపడుచును ఇబ్రహీం వరించి వివాహం చేసుకున్నాడు. గోలకొండ సుల్తానయిన తర్వాత ఆమెపేర గోలకొండని 'భాగీరథీ నగర' మని వ్యవహరించాడు కూడా!

గోలకొండ నుంచి అందరూ తిరిగివచ్చి రాజ్యభారాన్ని చేపట్టమని కోరడంతో ఏడు సంవత్సరముల తర్వాత 27-7-1550లో తిరిగి గోలకొండ చేరుకున్నాడు. ఈ ఏడు సంవత్సరాలూ ఇబ్రహీం విజయనగరరాజు రామరాయలు ఆతిథ్యంలోనే వున్నాడు.

తండ్రి చనిపోయిన తర్వాత మొట్టమొదట గోలకొండలో తన ఇరవై ఒకటవ ఏట కాలూనాడు. చిన్ననాటి విషయాలన్నీ గుర్తుకొచ్చి అతడిని కుదిపేసాయి. తండ్రి జ్ఞాపకాలతో రెండు రోజులు కన్నీటితో విలపించాడు. ఆ తర్వాత కోలుకుని తండ్రి సమాధిదగ్గరకు వెళ్ళి ఆయన ఆత్మశాంతికి ప్రార్థనలు జరిపాడు.

బంగారు దీపాలను గోరీ దగ్గర వుంచి, ఎంతో మంది బీదవారికి వేల హొన్నులను దానం చేసాడు.

ఆ రోజు రాత్రి తండ్రి తన ప్రక్కకొచ్చి నిలబడినట్లు కలగన్నాడు. ఆ కలలో తండ్రి 'నువ్వు ఎటువంటి పరిస్థితుల్లోనూ నీతి, నిజాయితీలను విడవ వద్దు' అని చెప్పినట్లనిపించింది ఇబ్రహీంకి.

అందుకనే ఆ తర్వాత ఇబ్రహీం తన పాలనలో నీతినిజాయితీలకి విలువిస్తూ ప్రజలు సుఖ శాంతులతో వుండేట్లు చూడడానికి ఎంతో కృషిచేసాడు.

తన పట్టాభిషేకం కాగానే ఇబ్రహీం కవులను, గాయకులను సమావేశ పరచి. తనకి దీర్ఘాయుష్షని ప్రసాదింపచేయడంతోపాటు దేశం సుఖశాంతులతో తులతూగాలని కవిత్వం చెప్పించాడు, పాడించాడు.

జంషేద్‌కాలంలో యుద్ధాలు తర్వాత అతని అనారోగ్యంవల్ల, ఆ తర్వాత చిన్నకుర్రవాడు సుభాన్ కులీని రాజుగా చేసిన కొన్ని నెలల్లో గోలకొండ రాజ్యంలో గొడవలు ప్రారంభమయ్యాయి, దోపిడీలు, దొంగతనాలు బాగా జరుగు తుండేవి. ఇబ్రహీం రాజ్యాధికారాన్ని చేపట్టగానే ముందు వాటిని అరికట్టాడు. దొంగలను చాలా కఠినంగా శిక్షించేవాడు. చేతులు, కాళ్ళు, చెవులు, ముక్కు మొదలైనవాటిని శిక్షగా నరికేస్తుండేవారు. దాంతో నేరాలు చాలావరకు తగ్గాయి.

ఇబ్రహీం కేంద్ర రాష్ట్రీయ ప్రభుత్వాల ఏర్పాటు చేసి వాటికి పరస్పర సన్నిహిత సంబంధాలను కల్పించాడు. తాను చేస్తున్న ప్రజోపయోగపనులు ప్రజలకి ఎలా వుపయోగపడుతున్నాయో తనిఖీలు చేయిస్తుండేవాడు.

ఈయన శాంతికాముకుడు. రెచ్చగొట్టి లాభం పొందాలనే తత్వంతో ఎవరైనా వుంటే తట్టుకోగలిగేవాడుకాడు. అందుకనే అంతకుముందు ఎంతో స్నేహంగా వున్న విజయనగరరాజులతో ఇబ్రహీంకి సంబంధాలు చెడిపోయాయి విజయనగర రాజులు తమ ప్రాబల్యం తగ్గిపోకుండా దక్కన్ ప్రాంతంలోని

మిగతా ముస్లిమ్ రాజుల మధ్య అంతః కలహాలను ప్రోత్సహిస్తుండేవారు. ఇది ఇబ్రహీంకు నచ్చేది కాదు.

1550 నాటికి దక్కను రాజకీయ వాతావరణం చాలా కలుషితమై వుండేది. రాజ్య విస్తరణ కాంక్ష, యుద్ధప్రీతి, పగసాధింపు, దక్కను సుల్తానులలో బలంగా వుండేది.

బీజపూర్, అహమ్మద్ నగర్ సుల్తానులకు ఎప్పటినుంచో పడదు. కళ్యాణ్ నగరం మాకు కావాలంటే మాకు కావాలని ఇద్దరూ తగవులాడుకుంటూ, ఎదుటివాళ్ళని జయించడానికి ఇతర రాజుల సాయం కోరుతూండేవారు. విజయనగర రాజు బీజపూర్ సుల్తాన్‌కి సాయమిచ్చి అహమ్మద్‌నగర్ సుల్తాన్‌కి నష్టం కలిగిస్తుండేవాడు.

స్వతహాగానే బీజపూర్, అహమ్మద్ నగర్‌కన్నా విశాలమైనది, ఎక్కువ సైనికసంపద గలది. అందుకని ముందు ముందు అహమ్మద్ నగరం బలహీనమై బీజపూర్ ఇంకా బలవంతమై గోలకొండ మీదికి దండెత్తి రావచ్చుననే భయంతో ఇబ్రహీం అహమ్మద్‌నగర్‌తో బాంధవ్యాన్ని పంచుకున్నాడు.

అహమ్మద్‌నగర్-బీజపూర్, బీదరు-గోలకొండ, బీజపూర్-గోలకొండ సుల్తానులు తరచూ యుద్ధాలు చేస్తుండేవారు. విజయనగర రామరాయలు వీళ్ళలో ఒకసారి ఒకరికి సాయంచేస్తే, మరొకసారి మరొకరికి సాయం చేసేవాడు. ఇలా చేయటంవల్ల ఎంతో ధనము, పేరు, రాజ్యభాగాలు కూడా సంపాదించేవాడు.

1560 లో విజయనగర బీజపూరు రాజులు అహమ్మద్‌నగర్‌పై దండెత్తబోతూ ఇబ్రహీంని కూడా తమతో కలవమని కోరారు. అంతకుముందు విజయనగరరాజు తనకు సాయంచేసి వుండడంతో కాదనలేక వప్పుకున్నాడు ఇబ్రహీం. ఈ ముగ్గురు ధాటికి తట్టుకోలేక అహమ్మద్‌నగర్ సుల్తాన్ కోటవిడిచి పారిపోయాడు. విజయనగర, బీజపూర్ సైన్యాలు రాజ్యంలో అల్లకల్లోలాలని సృష్టిస్తుండడంతో భయపడిన అహమ్మద్‌నగర్ సుల్తాన్ హుస్సేన్ నిజాంషా కళ్యాణ్‌నగర్ని బీజపూర్ సుల్తాన్‌కి అప్పగించాడు. అప్పుడు ఇబ్రహీం జోక్యం చేసుకుని ఇద్దరి మధ్యా సంధి కుదిర్చి వారివారి రాజ్యాలకు పంపేశాడు.

తనకు సాయం చేసినందుకు కృతజ్ఞతా సూచకంగా హుస్సేన్ నిజాంషా తన కుమార్తె బీబీ జమాల్‌ని ఇబ్రహీంకిచ్చి 1563 లో కళ్యాణ దుర్గంలో వివాహం జరిపించాడు. ఒప్పందం ప్రకారం కళ్యాణదుర్గాన్ని వశపరచుకోవడానికి విజయనగరరాజు సాయంతో బీజపూర్ సుల్తాన్ దండెత్తాడు. ఈలోపల విజయనగరరాజు సోదరుడు గోలకొండమీద దండెత్తాడు. దాంతో ఇబ్రహీం కళ్యాణ్‌దుర్గం నుంచి వెంటనే గోలకొండవైపు వెళ్ళిపోవలసి వచ్చింది. అలాగే అహమ్మద్‌నగర్ సుల్తాన్‌కూడా తన రాజ్యాన్ని రక్షించుకోవడానికి వెనక్కి వెళ్ళిపోయాడు.

గోలకొండ తిరుగుబాటు దారులైనముల్కుల్కు, జగదేవరావు, కన్హానీలను బీజపూర్, విజయనగర రాజులు ప్రోత్సహించారు. దాంతో గోలకొండలో అల్లకల్లోలాలు అధికమయ్యాయి.

తండ్రి ఎంతో కష్టపడి విస్తృతం చేసిన గోలకొండ సామ్రాజ్యం కూలిపోకుండా చూడడానికి ఇబ్రహీం ఎంతో కష్టపడ్డాడు. తానే స్వయంగా యుద్ధరంగంలోకి దూకి శత్రువుల్ని ధైర్యంగా ఎదుర్కొన్నాడు.

ఈ సమయంలో బీజపూర్, బీదర్ సుల్తానులు విజయనగర రాజు రామరాజు బలపడిపోయి తమకు ఎక్కడ కొరకరానికొయ్యగా తయారవుతాడోనని భయపడి రామరాజుని వీడి ఇబ్రహీం వైపు వస్తామన్నారు. ఇబ్రహీం కులీ సర్వాధికారి, అతనికి అత్యంత ఆప్తుడైన ముస్తఫాఖాన్ రాజీ కుదర్చడంతో ఎవరి రాజ్యాలకు వాళ్ళు వెళ్ళిపోయిరి.

ముస్తఫాఖాను సలహాతోనే ఇబ్రహీం గోలకొండ కోటని మరింత దృఢం చేసాడు. ప్రహరీ గోడలని తిరిగి గట్టిగా నిర్మించాడు. బలిష్టమైన బురుజుల నేర్పరిచాడు. బాలహిస్సార నిర్మాణం పూర్తయింది. ఉన్నతసౌధాలు, వీధులు, దర్బారు భవనాలు, స్నానవాటికలు, అంతఃపురాలు, ఉద్యానవనాలు, చక్కని శిల్పాలు నిర్మించాడు. నగర మధ్యగానున్న కోట పునర్నిర్మాణం పూర్తికాగానే ప్రజాకర్షణ కోసం ప్రాకార కుడ్యాన్ని నిర్మించాడు.

తనకు అన్ని విధాలా సహకరించిన ముస్తఫాఖాన్‌ని సన్మానించి, ఆతనికి తన సహోదరినిచ్చి వివాహం చేసాడు ఇబ్రహీం.

గోలకొండ, అహమ్మద్‌నగర్, బీజాపూర్, బీదరు సుల్తానులు నలుగురూ కలసి తమ భారీ సైన్యంతో తళ్లికోట ప్రాంతానికి తరలివెళ్లి అక్కడనుంచి విజయనగరాధీశునికి "మాదగ్గర నుంచి ఆక్రమించుకున్న రాజ్యభాగాల్ని మాకు అప్పగించేసి మళ్లీ మా రాజ్యాల మీద దండెత్తనని హామీ ఇస్తే వెనక్కి వెళ్ళి పోతాము" అనే వర్తమానాన్ని పంపారు.

తనమీద తనకు గట్టి నమ్మకమున్న విజయనగరరాజు సంధికి వప్పుకో లేదు.

ఇరువర్గాల మధ్య భయంకరమైన యుద్ధం ప్రారంభమైంది. రెండు ప్రక్కలా ఎంతో జననష్టం...

హఠాత్తుగా అహమ్మద్‌నగర్ సుల్తాన్ హుసేన్ నిజాంషా, కిశోర్‌ఖాన్‌తో కలసి విజయనగరరాజు రామరాజుపైకి దూసుకొచ్చాడు. సరిగ్గా ఆ సమయంలో అహమ్మద్‌నగర్ గజసైన్యంలోని ఓ ఏనుగు మదమెక్కి పరుగెత్తుకుంటూ వస్తూ రామరాజు కూర్చున్న పల్లకీని మోసే బోయీలని తొండముతో పడవేసింది. దాంతో రామరాజు పల్లకీలోంచి క్రిందపడ్డాడు. రుమీఖాన్ అతడిని బంధించి హుసేన్ నిజాంషా దగ్గరకు తీసుకొచ్చాడు. చటుక్కున హుసేన్ నిజాంషా తన కత్తితో రామరాజు తల నరికివేశాడు. విజయనగర సైన్యం బెంబేలెత్తిపోయింది. సుల్తానులను విజయం వరించింది.

తళ్ళికోట యుద్ధానంతరం ఇబ్రహీం గోలకొండ సామ్రాజ్య విస్తరణకు పూనుకున్నాడు. 1570లో రాజమండ్రి, దాని పరిసర ప్రాంతాలను తన రాజ్యంలో కలుపుకున్నాడు. 1575లో అహోబల ప్రాంతాన్ని జయించాడు. కాని తిరిగి కోల్పోయాడు. తరువాత 1579లో కొండవీడుని జయించాడు. వినుకొండ, ఖమ్మం దుర్గాలనీ స్వాధీపరచుకున్నాడు. ఈయన కాలంలోనే తెలుగునాడులో అధికభాగం గోలకొండ పాలనలోకి వచ్చింది.

ఇబ్రహీం కుతుబ్‌షా దూరదృష్టి, రాజకీయ చతురత, పరిపాలనా దక్షత గోలకొండ రాజ్య విస్తృతికి తోడ్పడ్డాయి. ఇబ్రహీం సుబేదారులకు పరిపాలనా విషయంలో సలహాలు, సూచనలు ఇచ్చేవాడు. పటిష్టమైన వేగుల శాఖను ఏర్పాటు చేసుకుని, ఎప్పటికప్పుడు తన రాజ్యంలో ఎవరేమనుకొంటున్నారో, ఏం చేస్తున్నారో తెలుసుకుని తగిన చర్యలు తీసుకొంటూ వుండేవాడు. ప్రజలకు రక్షణ నివ్వడంతోపాటు శాంతిభద్రతల్ని చక్కగా కాపాడాడు. ముఖ్యంగా గోలకొండ నగరం పెంపొందడానికి ఎంతో కృషి చేసాడు.

గోలకొండ ప్రాంతంలోని బీదవారికి ఎంతోమందికి ఇబ్రహీం రోజూ అన్నదానం చేసేవాడని టబ్-ఉల్-తవారిక్ అనే ఆయన రాశాడు. ఇబ్రహీం తెలివితేటలవల్లే వ్యాపారం బాగా అభివృద్ధి చెందింది. అంతకుముందు మచిలీ పట్టణం - గోలకొండ వ్యాపార రహదారిలో దొంగల భయముండేది. దాన్ని తొలగించాడు ఇబ్రహీం కులీ కుతుబ్‌షా.

1550 నాటికల్లా గోలకొండ పట్టణము పెద్ద వ్యాపార కూడలిగా మారింది. ఫెరిస్తా "టర్కిస్థాన్, అరేబియా, పర్షియా దేశాల నుంచీ కూడా ఎంతోమంది తమ వ్యాపార పనులమీద గోలకొండ వచ్చి వెళుతున్నారు" అని రాసాడు. ఈ కారణంగానే ఎంతోమంది వ్యాపారస్థులు, సాంకేతిక నిపుణులు గోలకొండ పట్టణంలో స్థావర మేర్పరచుకున్నారు. 1576 కల్లా గోలకొండ పూర్తిగా నిండిపోయి పెరుగుదలకు అవకాశం లేకుండా పోయింది. దాంతో వున్నతులు కొందరు ఆ ప్రక్కనే మూసీనది వద్దున నివాసాలేర్పరచుకోవడం మొదలు పెట్టారు. అలా మూసీనది వద్దున నగరం పెరగడం ప్రారంభించింది. భవనాలు మనుషులు పెరిగిపోవడంతో మూసీనదికి దక్షిణాన కొత్త పట్టణాన్ని నిర్మించాలనే ఆలోచన ఇబ్రహీం కుతుబ్‌షాకి వచ్చింది. ఈ విధంగా నగరం ఏ ప్రక్కగా బాగా పెరుగుతోందోకూడా ఇబ్రహీం చక్కగా ఆలోచించగలిగాడు. అందుకే 1578లో మూసీనది మీద 600 అడుగుల పొడవు, 36 అడుగుల వెడల్పు గట్టి బ్రిడ్జిని నిర్మించాడు ఇది 23 ఆర్చీల ఆధారంగా నిర్మించబడింది. అది ఇప్పటికీ అంత గట్టిగా వుండి 'పురానా పూల్' అని పిలువబడుతోంది. దీని నిర్మాణానికి 2,60,000 రూపాయలు ఖర్చయినాయి. ఆ తర్వాత నదికి దక్షిణాన నగర నిర్మాణానికి ఆదేశమిచ్చాడు. ఈ బ్రిడ్జి కట్టిన పధ్నాలుగు సంవత్సరాల తర్వాత నది

కివతల మహమ్మద్ కులీ నూతన నగరాన్ని నిర్మించాడు. పురానా పూల్ నిర్మాణం మరో రెండేళ్ళలో ఇబ్రహీం చనిపోతాడనగా జరిగింది. ఈ పాత వారధి వెనుక మరో కథ కూడా వుంది. ఇబ్రహీం కులీ కుతుబ్‌షా కుమారుడు మహమ్మద్ కులీకుతుబ్‌షా భాగమతి అనే ఆమెను ప్రేమించాడు. ఆవిడ ఇప్పుడు చార్‌మినార్ వున్న ప్రాంతమైన 'చిచ్లం' గ్రామంలో వుంటుండేది. అక్కడికి గోలకొండ నుంచి రోజూ వచ్చి పోతుండేవారు.

ఒకరోజు గోలకొండ ఖిల్లా నుండి బయలుదేరి మూసీనది దగ్గరకు వచ్చాడు. భాగమతి దగ్గరకు వెళ్ళాలంటే మూసీ దాటాలి. వర్షాకాలమవడంతో నది బాగా నిండి పారుతోంది. ప్రేమశక్తి బలవంతమైంది. ప్రవాహాన్ని జయించ గలది.

యువరాజు గుర్రాన్ని పురానా పూల్ వున్న ప్రాంతంలో నదిలోకి దించి, అతికష్టం మీద అవతలకు చేరుకోగలిగాడు. ఈ వార్తను చారులు ఇబ్రహీం పాదుషాకి తెలియజేశారు చారుల వ్యవస్థ ఇబ్రహీం కాలంలో చాలా పటిష్ఠంగా వుండేది. వెంటనే ఇబ్రహీం అదే ప్రాంతంలో మూసీనది మీద వారధి కట్టాలని ఆజ్ఞాపించాడు. మరో వర్షరుతువు వచ్చే లోపలే 'పురానా పూల్' సిద్ధమైపోయింది. దాని నిర్మాణానికి రెండు లక్షల బంగారు హొన్నులు వ్యయమయ్యాయి.

విద్యార్థులను, కవులను,కళాకారులని ఆదరించడమే కాకుండా విస్తారంగా మొక్కల్ని నాటి పచ్చదనాన్ని పెంచడానికి కృషి చేసిన వాళ్ళనూ ఇబ్రహీం ఆ కాలంలో వచ్చే పళ్ళు బహుమతిగా ఇచ్చి గౌరవించేవాడు. అంటే ఇప్పుడు మనం కాలుష్య నివారణకు ప్రోత్సహిస్తున్న 'గ్రీన్‌బెల్ట్ కాన్‌సెప్ట్' అప్పుడే ఇబ్రహీం కుతుబ్‌షాకి వుందన్న మాట!

రక్షణ కోసం 8,000 అడుగుల గోడని నగరం చుట్టూ నిర్మించాడు. మక్కా వేపు వుండే ఈశాన్యదిశద్వారం 1560లో పూర్తయింది. ఈ గోడచుట్టూ ఎనభై ఏడు అందమైన ద్వారాలున్నాయి. వాటిలో ఒకదాని పేరు ఇబ్రహీం బురుజు. ముందు వైపున్న ఎనిమిది ద్వారాలలో పదునైన ఇనుప పూచలు అమర్చబడి వున్నాయి. ఇవి శత్రు సైన్యం ఏనుగులు లోపలకు రాకుండా

కాపాడుతుంటాయి. బురుజులు, మిగతా గోడ కూడ కనీసం యాభై నుండి అరవై అడుగుల ఎత్తుండేలా నిర్మించారు. ఒక పెద్ద అగడ్త వుండేది. దాని నిండా నీళ్లుండేవి.

హైదరాబాద్ నగరం నుండి గోలకొండకున్న సరాసరి వీధి ఫతే దర్వాజా గుండా వెళ్తుంది. ఈ ద్వారం గుండానే 1687 లో ఔరంగజేబు ప్రవేశించాడు. దక్షిణం ప్రక్క గోడ మీదున్న ఎగుడు దిగుడులు శత్రువుల తుపాకీ కాల్పుల్ని ఎదుర్కోడానికి తోడ్పడుతాయి. బీజపూర్ వైపు నుంచే వచ్చే యుద్ధాన్ని తట్టుకోవడానికి ఈ భాగం నిర్మించబడింది. రక్షక భటులు నిల్చోడానికి వీలుగా కూడ గోడ మీద అక్కడక్కడా ఆర్చీలు కట్టబడ్డాయి మహమ్మద్ కుతుబ్‌షా కాలంలో ఈ గోడకి మరమ్మత్తులు చేయబడ్డాయి అనే శాసనం దక్షిణం వైపు గోడ మీద వుంది.

మక్కా దర్వాజాలో రెండు గేట్లున్నాయి. ఒకటి పెద్దది, రెండోది చిన్నది. మొదటి దాన్ని బాలాహిస్సార్ దర్వాజ అంటారు. ఫతేదర్వాజా నుంచి 1250 గజాలు తిన్నగా ముందుకెళ్తే వస్తుంది. ఆ లోపలికి వెళ్తే రాజప్రసాదం! బాలా హిస్సార్ నుంచి ఎడమకు వెళ్ళగానే చిన్న గేటు వస్తుంది. నిర్మాణాలన్నింటి లోను భారతీయ, పర్షియన్ సంస్కృతులు రెండూ సమ్మిళితంగా కనిపిస్తాయి. అదే కుతుబ్‌షాహి సంస్కృతి!

ఇబ్రహీం కోటలో సుల్తాన్ వుండే భవనం కాకుండా మరో ఆరు చిన్న భవనాలుంటాయి. 1591 తర్వాత మహమ్మద్ కుతుబ్‌షా మూసీ ఇవతల కట్టించిన కోటలోకి రావడంతో గోలకొండలోని భవనాలన్నీ శిధిలాలయ్యాయి.

ఇబ్రహీం కులీ కుతుబ్‌షా కాలంలో గోలకొండకి సమీపంలో ఒక గుట్ట మీద ఒక దేవాలయము ఉండేది.

ఒక వెన్నెల రాత్రిలో పాదుషా గోలకొండ పైభాగమందలి 'బాలహిసార్' అనే సౌధంమీద ఆనందంతో అటూ ఇటూ పచార్లు చేస్తున్నాడు. ఆ సమయంలో అయనకు ఉత్తరపు దిక్కున ఒక పెద్ద వెలుతురు కనిపించింది. సరిగ్గా ఆ సమయంలో రాయరావు అనే అతను పాదుషా వెనుక నిలుచుని వున్నాడు.

"ఆ వెలుతురేమిటి?'' రాయరావుని ప్రశ్నించాడు పాదుషా.

"సర్కార్! ఆ గుట్టమీద మౌలాలి అనే ఫకీరు జండా వుంది అందుకని షియాలు అక్కడ అఖండ దీపాన్ని పెట్టారు'' అన్నాడు రాయరావు.

''అట్లయితే మనము కూడ రేపు గురువారమునాడు పోయి దర్శనము చేసుకుని వద్దాము'' అని సెలవిచ్చాడు పాదుషా.

రాయరావు పాదుషాని సంతోష పెట్టడానికి అప్పటికప్పుడు ఏదో కల్పించి చెప్పాడు గాని అది నిజము కాదు తన మాట దక్కించుకోవాలి. లేకపోతే పాదుషా కోపంతో తల తీసేసినా తీసివేస్తాడు.

అందుకని ఆతను మరునాడే ఆ గుట్టకుపోయి గుడిలోని విగ్రహాన్ని తొలగించి, మసీదువలె మార్పించి ఒక జండా పాతించి, దానిచుట్టూ ఆకుపచ్చని బట్టని కట్టించి సిద్ధము చేశాడు

గురువారంనాడు హజరత్ ఆలీగారి 18 వ రజబ్ దినము. గుట్టదగ్గర పాదుషా బీదలకు అన్నదానం చేయించాడు.

ఆనాటినుంచి 'మౌలాలి ఉరుసు' పేరుతో సుప్రసిద్ధముగా అదే స్థలంలో జరుగుతోంది. కారణం తెలీకపోయినా హిందువులూ అక్కడ సేవ చేసుకుంటూ పోవడం విశేషం!

ఇబ్రహీం చెరువుల్ని తవ్వించాడు తోటలు వేయించాడు. హైదరాబాద్, సికింద్రాబాద్‌లకి మధ్యవుండే హుసేన్‌సాగర్ నిర్మాణం ఇబ్రహీం కాలంలోనే జరిగింది. 11.16 మైళ్ళ పరిధిలో ఇది తవ్వబడింది. ఒక మైలు 2,280 అడుగుల పొడవు వుంటుంది. ఇబ్రహీం అల్లుడు హుసేన్ షా వలి హుస్సేన్‌సాగర్‌ని తవ్వించాడు. అప్పట్లో అందుకు రూ. 2,54,636 హొన్నులు ఖర్చయ్యాయి.

ప్రజలకు సరైన నీటి సరఫరా కోసం చెరువులని నిర్మించాడు. గోల కొండకి ఈశాన్యంగా పదహారు మైళ్ళ దూరంలో తన పేరుతో పట్టణము, సరస్సు కూడా నిర్మింపజేశాడు. అవే ఇబ్రహీం పట్టణము, ఇబ్రహీం టాంక్.

మొదట్లో ఇబ్రహీం తన నగరాన్ని గోలకొండకి ఉత్తర దిక్కుగానే పెంచాలనుకున్నాడు. అందుకనే అటుప్రక్క బాగ్ ఇబ్రహీం షాహి నిర్మించాడు. ఆ ప్రాంతాలలో నీరు సరిగ్గా లేకపోవడంతో ఆ ప్రయత్నాన్ని విరమించు కున్నాడు అప్పుడు ఆలోచన తూర్పునున్న మూసీవైపు తిరిగింది. అప్పట్లో వర్షాకాలం వచ్చిందంటే మూసీకి వరదలు వచ్చేవి. అందుకని దానిమీద బ్రిడ్జి కట్టడంతో అవతల నగరాన్ని పెరగనివ్వవచ్చని ఆలోచించారు.

ఎన్నో తోటల్ని పెంచాడు ఇబ్రహీం. అప్పటి ఇబ్రహీం బాగ్ ఇప్పటికీ వుంది. ప్రాథమిక పాఠశాలల్ని కూడా తన రాజ్యంలోని అన్ని గ్రామాలలో కూడా ప్రారంభింపచేసాడు ముస్లిమ్ పిల్లలు తప్పక చదవాలని ఆంక్ష పెట్టాడు. ఉచితంగా చదువేకాకుండా చదువుకునే రోజుల్లో పిల్లలకు ఉచితంగా ఆహారం, కొద్దిపాటి ధన సాయాన్ని అందించాడు దొంగల బాధ లేకుండా రాకపోకలు సురక్షితంగా ఉండేట్టు చూసాడు.

ఇంత చక్కటి పాలనని 30 సంవత్సరాలపాటు అందించిన ఇబ్రహీం కుతుబ్‌షా గృహ, రాజ్య సంబంధమైన సమస్యల సుడిగుండంలో పడి, మానసి కంగా కృంగిపోయి, 1580లో తన 51వ ఏట మరణించాడు.

గోలకొండ నవాబులు తమ రాజ్యంలో ప్రజలను ఎంత మత సహనంతో పరిపాలించినా శత్రు రాజ్యాలలోని ప్రజలన్నా, వాళ్ళ ఆస్తిపాస్తులన్నా, దేవా లయాలన్నా, ఏమాత్రం జాలి చూపేవారు కారు శత్రు దేశాలమీద దండెత్తి నప్పుడు వాళ్ళ ఆలయాల్ని ఛిన్నాభిన్నం చేసేవారు ముందు. తమ రాజ్యంలో ఆ భాగం కలిసిన తర్వాత మాత్రం పరమత సహనాన్ని పాటించేవారు. ఆశ్రిత మందారుడని పేరు పొందిన ఇబ్రహీం కుతుబ్‌షా విజయనగరం సామ్రాజ్యం లోని దేవాలయాలను కొల్లగొట్టించాడు. నవాబు తర్వాత అంత అధికారమున్న మురహరిరావు అనే మహారాష్ట్ర బ్రాహ్మణుడు స్వయంగా అహోబిలంలోని నర సింహస్వామి దేవాలయాన్ని దోచుకున్నాడు. గ్రామీణులను నానాహింసలుపెట్టి

చేనులు నిర్ధూమధామంచేసి, దేవాలయాలలోని మణిమయ విగ్రహాలను కొల్ల గొట్టాడు. ఇది క్రీ.శ. 1578-79లో జరిగింది. ఈ విధ్వంసక విద్రోహాలు, అపచారాలు రమారమి నూరేళ్ళపాటు సాగుతూనే వున్నాయి. క్రీ.శ. 1657లో సుల్తాన్ అబ్దుల్లా కుతుబ్‌షా దండనాయకుడు మీర్‌జుమ్లా మహమ్మద్ సయ్యద్ గండికోటలోని రాగి, కంచు విగ్రహాలు దోచుకున్నాడు. వాటిని కరిగించి ఫిరంగులు చేయించుకున్నాడు.

అహోబిల విగ్రహాలు తనమంత్రి పెకలించుకు వచ్చినందుకు ఇబ్రహీం బాధపడి మంచాన పడ్డాడని, ఆ దిగులుతోనే ఆఖరికి ప్రాణాల్ని కోల్పోయాడని చెప్పుకుంటారు.

అహోబిలంలో వున్న క్రీ.శ. 1584కి చెందిన ఓ శాసనంలో కొందరు హిందువుల సాయంతో ఇబ్రహీం క్రీ.శ. 1579లో అహోబిలం గుడిని వశపరచుకున్నట్లు వుంది. ఆ శాసనంలోనే ఆ ప్రాంతంలో కుతుబ్‌షాహీల పాలన వున్న కాలంలో ఆరేళ్ళు దేవాలయంలో పూజా పునస్కారాలు జరుగలేదని పేర్కొనబడింది.

చరిత్రను, సంస్కృతిని మనకి వివరించడానికి నాటి కైఫియత్‌లూ మంచి ఆధారాలు.

గుడిపూడి, వేలేరు కైఫియత్‌ల ప్రకారం కుతుబ్‌షాహీల ఆక్రమణ తర్వాత దక్షిణ కోస్తా ప్రాంతాలలో నిర్మాణంలో వున్న కొన్ని దేవాలయాలు అమీన్‌మాలిక్ ప్రమేయంతో ఆగిపోయాయని అర్థమవుతోంది. కొన్ని ప్రాంతాలలో అధికారంలోకి వచ్చిన వాళ్ళకు భయపడి కొందరు కొన్ని దేవాలయాల్లోని దేవుళ్ళని భూమిలో పాతిపెట్టిన సంఘటనలూ వున్నాయి. అమీన్-ఉల్-ముల్క్ దండయాత్రకి భయపడి గుంటూరుజిల్లా ఉప్పలపాడులోని గుడిలో దేవుడిని పూజారి భూమిలో దాచినట్లు ఉప్పలపాడు కైఫియత్ చెబుతోంది. కుతుబ్‌షాహీ సుల్తాన్‌లు ఈ దుశ్చర్యలను ప్రోత్సహించలేదు. కానీ వాళ్ళ ప్రాభవాన్ని సంపాదించాలని అమీన్-ఉల్-ముల్క్ లాంటి అధికారులు, అక్కారావులాంటి కొందరు హిందువులు చేసినట్లు అర్థమవుతోంది.

కుతుబ్‌షాహి సమాధులలో కట్టిన ఇబ్రహీం కుతుబ్‌షా సమాధి ఇప్పటికీ చెక్కుచెదరకుండా అలాగే వుంది. నేలకు ౪౬ అడుగుల ఎత్తున పీఠం పైన 117 అడుగుల చదరంగా సమాధి ఉంటుంది. ఒక్కొక్కప్రక్క అయిదేసి ఆర్చీలుంటాయి. ఆ సమాధుల మీద చెక్కబడివున్న రాతల్లో ముందు 'సుల్తాన్' అని ఆఖర్న 'షా' అని వుంది. ఇబ్రహీం కుతుబ్‌షా సమాధి మీద మాత్రమే. అప్పటి మూడు మసీదులు కూడా ఇప్పుడూ ఉన్నాయి. అవి ఒకటి గోలకొండ కోట నుంచి బాలాహిసార్ సగం దారిలో వున్నది. మిగతా రెండూ కొత్త గోలకొండ కోటలో వున్నాయి.

5

మహమ్మద్ కులీ 1581లో ఇబ్రహీం మరణానంతరం గోలకొండ సింహాసనాన్ని అధిష్టించాడు.

ఇబ్రహీంకి భార్యలెందరో తెలీదుకాని ముప్పయిమంది సంతానం! వారిలో ఆరుగురు కుమారులు. ముగ్గురు కుమార్తెలు ఇబ్రహీం మరణకాలంలో బ్రతికి వున్నారు.

ఇబ్రహీం పెద్ద కుమారుడు అబ్దుల్ ఖాదిర్. ఈతను తండ్రి చనిపోయే నాటికి గోలకొండలో లేడు. ఆ తర్వాత అలజడిని సృష్టించడంవల్ల గోలకొండ కోటలో బందీకృతుడై మరణించాడు. తండ్రి చనిపోయేనాటికి మీర్జా కులీ రాజధానిలోనే ఉన్నా, అతనికన్నా చిన్నవాడైన మహమ్మద్ కులీ కుతుబ్‌షాను వారసుడిగా ప్రకటింపజేసి సింహాసనారూఢుడిని చేసాడు, ఇబ్రహీం కులీ కుతుబ్ షాకి ఇష్టుడైన రాయరావు.

ఇబ్రహీం చనిపోయినప్పుడు సర్వాధికారి షామీర్ తబాతబా నలుదుర్గులో అదిల్షా సైన్యంతో పోరాడుతున్నాడు. అతనే ఆ సమయంలో గోలకొండలో ఉంటే పరిస్థితులు తప్పక మారివుండేవి. షామీర్ తబాతబాకి ఇబ్రహీం రెండవ కుమారుడైన మీర్జా హుసేన్ కులీ అంటే అభిమానం. విద్యాధికుడు సకల గుణవంతుడైన అతనికి తన కుమార్తె నిచ్చి వివాహం జరిపించాలని తబాతబా భావిస్తుండేవాడు. అందుకని ఇబ్రహీం పోయినప్పుడు తబాతబా గోలకొండలో ఉంటే మీర్జాహుసేన్‌కులీని రాజుగా ప్రకటించి, అతనికి తన కుమార్తెనిచ్చి వివాహం చేసేవాడు. మహమ్మద్‌కులీని చెరసాలలో ఉంచి, రాజ్యాధికారాన్ని తను చేజిక్కించుకునేవాడు.

ఇబ్రహీం భాగీరథిల పుత్రుడు మహమ్మద్ కులీ కుతుబ్‌షా. అందుకే ఈయనకు రెండు మతముల యెడల సమాన గౌరవముండేది. కొలువులో రెండు

భాషల కవులు ఉండేవాళ్ళు. రెండు సంస్కృతుల సమ్మేళనం మహమ్మద్ కులీ సామ్రాజ్యంలో ప్రతిబింబించేది. సమైక్యతకి చక్కటి అర్థం చెప్పినవాడు మహమ్మద్ కులీ. హిందూ, ముస్లిమ్‌లు సఖ్యతతో ఉంటే దేశంలో శాంతిభద్రత లుంటాయని ఇతను నమ్మాడు.

సింహాసనాన్ని అధిష్ఠించలేకపోయాననే దిగులుతో తన ఇరవై ఆరవ ఏట ఓ చెరువులో దూకి మరణించాడు మీర్జా హుసేన్ కులీ. ఆత్మహత్య కాదు, మహమ్మద్ కులీకుతుబ్‌షా అనుచరులే ఇతనిని చంపారనే వాదనా వుంది. ఇబ్రహీం నాల్గవ కుమారుడైన మీర్జా అబ్దుల్ ఫతాకి తండ్రి చనిపోయేనాటికి పదమూడేళ్ళప్రాయం. గొప్ప వ్యక్తి, విద్యావంతుడు. 1594 లో మరణించాడు. ఆరవ కుమారుడైన మహమ్మద్ అమీన్‌కి తండ్రి చనిపోయేనాటికి తొమ్మిదేళ్ళు. మహమ్మద్‌కి అత్యంత ప్రీతిపాత్రుడు. 1595 లో తన 24 వ ఏట మరణించాడు

1565 లో తళ్ళికోట యుద్ధానంతరం మహమ్మద్‌కులీ జన్మించాడు. ఇబ్రహీం ఈ బాలు డదృష్టవంతుడని భావించి, రాజ్యమందంతటా ఉత్సవాలు నిర్వహించడానికి ఆజ్ఞలొసగాడు. కవులు కవిత లల్లారు. బీదసాదలకు దానా లీయబడ్డాయి.

అందుకనే ఇబ్రహీం తనకి వారసుడుగా మహమ్మద్ కులీని నిర్ణయించు కున్నాడంటూ మహమ్మద్ కులీని అభిమానించేవాళ్ళు ప్రజా మద్దతుని పొందారు. మహమ్మద్‌ని సుల్తాన్‌గా ప్రకటించడంలో! అంతఃపుర స్త్రీలు కూడా మహమ్మద్ కులీ అంటే అభిమానంగా వుండేవారు.

సరిగ్గా పధ్నాలుగు సంవత్సరాల ఏడు నెలల వయసులో మహమ్మద్ కులీ రాజయ్యాడు. స్వయంగా యుద్ధాలలో పాల్గొని విదేశీ దండయాత్రలని ఎదుర్కోవడమే కాకుండా తుంగభద్రానది దక్షిణ ప్రాంతంలో వున్న పెను గొండ, గండికోటలను జయించి, శ్రీకాకుళము వరకు రాజ్యాన్ని విస్తరింపజేసి, పటిష్టమైన సైనిక వ్యవస్థ ఏర్పాటు చేసాడు. కళల నాదరించి, తెలుగు సంస్కృతిని రక్షించి, భాగ్యనగర నిర్మాణానికి పూనుకొని చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోయాడు.

1595 లో మహమ్మద్ కులీ పెద్దన్నగారైన అబ్దుల్ ఖాదరు సింహాసనాన్ని అధిష్ఠించడానికి అలజడిని లేవదీసాడు. ఇతడే నిజమైన వారసుడని ప్రజలు కూడా నమ్ముతారనే భయంతో మహమ్మద్ కులీ తనకు నమ్మకస్తులైన వారి ద్వారా సాక్ష్యాధారాలు సృష్టించి అబ్దుల్ ఖాదర్ మరణించినట్లు ప్రజలకు నమ్మకం కలిగించాడు.

బీదరు ప్రజలు అబ్దుల్ ఖాదర్‌ని విజయనగర రాజ్య సరిహద్దులకు పంపించారు. అతని కచట స్వాగత సత్కారాలు లభించాయి. సైన్యము సమకూర్చబడింది.

ఆ తర్వాత అబ్దుల్ ఖాదరు గోలకొండని ముట్టడించడానికి ప్రయత్నించాడు. ఆ యుద్ధంలో అబ్దుల్ ఖాదర్ ఖంగుతిని, వెనక్కు వెళ్ళిపోయి బీజాపూర్ సుల్తాన్ నాశ్రయించాడు. అతని శేషజీవితమంతా అక్కడే గడిచింది.

నమ్మకస్తులైన తన సైనికాధికారుల సాయంతో అలజడుల నన్నింటిని అణచి, ఎనిమిదేళ్ళపాటు మహమ్మద్ కులీకుతుబ్‌షా ప్రశాంతంగా రాజ్యపాలన మొనర్చాడు. మహమ్మద్ కులీకి మగపిల్లలు లేరు. హయాత్ బక్షి బేగం అనే ఒకే ఒక్క కుమార్తె వుంది. ఆమె వివాహాన్ని సుల్తాన్ మహమ్మదుతో 1607 లో జరిపించాడు. భావి సామ్రాజ్యనేతగా అల్లుడిని ప్రకటించాడు.

దాంతో అన్నకు అత్యంత ప్రీతిపాత్రుడుగా వుంటూ వచ్చిన మహమ్మద్ కులీ మరో సోదరుడు ఖుదా బందాకి కోపం వచ్చింది. మగపిల్లలు లేకపోవడంతో మహమ్మద్ కులీ కుతుబ్‌షా తననే వారసుడు ప్రకటిస్తాడనే ఆశతో అంతవరకూ వున్నాడు. అందుకే తననిగాక అల్లుని వారసునిగా మహమ్మద్ కులీ కుతుబ్‌షా ప్రకటించేసరికి అతనికి కోపం వచ్చింది. 1608 లో అలజడిని లేవదీశాడు.

గారాబంగా పెంచిన తన విషయంలోనే తమ్ముడిలా ప్రవర్తించేసరికి మహమ్మద్‌కులీ కోపంతో ఖుదా బందాను గోలకొండ కోటలో బంధింపచేశాడు, ఆ చెరలోనే ఖుదాబందా మరణించాడు.

ఈ పరిణామాలన్నీ మహమ్మద్ కులీని మానసిక వేదనకు గురిచేశాయి. అనారోగ్యంతో కొన్నాళ్ళు బాధపడి, కోలుకుని తిరిగి రాజ్యపాలనా వ్యవహారాల్లో మునిగిపోయాడు.

గొప్ప రసికుడు, విలాసమయ జీవితమును గడిపినవాడు, కళాపోషకుడు అయిన మహమ్మద్ కులీ కుతుబ్‌షా రాజ్యమున కాపద సంభవించినప్పుడు ధైర్యం వహించి, అల్లర్లను - పితూరీలను సమర్థతతో అణచి, విశాల సామ్రాజ్యాన్ని అతి దక్షతతో పాలించాడు. ఉత్తరాన బస్తరునుండి, దక్షిణాన గండికోటవరకు వ్యాపించిన గోలకొండరాజ్యంలో 84 దుర్గాలుండేవి. గొప్ప కవితా హృదయంకల మహమ్మద్‌కులీ ఎంతోమంది కవుల్ని ఆదరించడమే కాకుండా తానూ స్వయంగా కవి! చక్కని భాషతో సారస్వత, రాజకీయ, సాంఘిక విషయాల గూర్చి కావ్యాలను రచించాడు.

మహమ్మద్ కులీ కుతుబ్‌షాకు కూడా తెలుగు చాలా చక్కగా వచ్చు. తండ్రి ఇబ్రహీం లాగానే ఈయన ఎంతో మంది తెలుగు కవుల్ని పోషించాడు. దోమకొండ మల్లారెడ్డి ఈ కాలంలోనే జీవించాడు- మహమ్మద్ ఆస్థాన కవిగా! అతను సుప్రసిద్ధ కావ్యాలైన షట్చక్రవర్తి చరిత్ర, శివధర్మోత్తరము, పద్మపురాణం రచించాడు.

రాజా మల్లారెడ్డి తన 'శివధర్మోత్తరము'లో ఇలా రాసుకున్నాడు:

"ఘనుడా కాచనృపాల శేఖరుడు మున్ కర్ణాట రాజ్యంబు నం
దున దుర్గాధిపతిత్వ వైభవము తోడ్తో కాంచి సుల్తాను పి
ల్చున కృష్ణానది దాటియా, మెదకు, బల్ దుర్గంబు క్రిందన్ జిరం
తనమౌ బిక్కనవోలు నుండెనవి యాత్మస్థాన రాజంబుగన్."

మహమ్మద్ కులీ కుతుబ్‌షా దోమకొండ పూర్వ ప్రభువుల్ని చాలా గౌరవించేవాడు.

"భవ్య సుల్తాను మహమదు పాదుషాహ
లబ్ధ భూషణ లలిత పల్యంకికాత
పత్ర చామర సామ్రాజ్య భరిత విభవ
రమ్యగుణశాలి శ్రీకామరెడ్డిమౌళి."

రాజా మల్లారెడ్డి గొప్పకవి. సంస్కృతాంధ్రాలలో అద్వితీయ పాండిత్య ప్రతిభ వున్నవాడు. అటువంటివాడు ఒక చాటువులో తాను కుతుబ్‌షా ప్రభువుల కాస్థానకవినని చెప్పుకున్నాడు.

మల్లారెడ్డి సమకాలీనుడైన మరో సత్కవి గణనాథుడు. గణనాథ కవి మహమ్మద్ కులీ కుతుబ్‌షా ఆస్థాన కవిగా వున్నాడని మల్లారెడ్డి పద్మ పురాణములో రాసాడు:

"ధీనిధి, సాహితీయుతు. ప్రతీతయశున్, కుతుపావనీశ్వరా
స్థాన మహా కవీంద్రు, నిజ దర్శన కౌతుక వైభవాగతున్
శ్రీ నరసింహ పండిత వరేణ్యకుమారు గణేశధీరు స
న్మానముతో నెదుర్కొని నమస్కృతిజేసి వసింపజేయుచున్."

మహమ్మద్ కులీకుతుబ్‌షా కాలంలోనే గోలకొండ కోటలో సారంగు తమ్మయ్య అనే గొప్పకవి వుండేవాడు. ఆయన వైజయంతీ విలాసములో ఇలా రాసుకున్నాడు—

"ఇన సమతేజుతా నృపులనెల్ల మహమ్మదు షాహి యేలు నీ
యెనుబది నాల్గు దుర్గముల నేలిన యేలిక గోలకొండ, త
ద్ఘన నగర స్థలిన్ కరణికం బొనరించెడు తమ్మమంత్రి, యా
జనపతి రమ్ము పొమ్మన ప్రజల్ జయవెట్ట గృహస్థు తాననన్."

సారంగు తమ్మయ్య కరణం కావడంతో పాదుషాకి ఇతనితో పనిబడుతుండేది. అయినా తమ్మయ్య దైవభక్తితో తన కావ్యాన్ని శ్రీరామార్పణ చేసాడు.

వైజయంతీ విలాసాన్ని రాసిన సారంగు తమ్మయ్య అప్పుడప్పుడు సుల్తాన్ తనను పిలిపించి సాహితీ సమాలోచనలు చేసాడని సగర్వంగా చెప్పుకున్నాడు. మహమ్మద్ కులీ కుతుబ్‌షా 'తుర్కమన్' పేరుతో తెలుగులో కవిత్వం కూడా రాసాడట. కాకపోతే దురదృష్టం కొద్దీ ఇప్పుడవేమీలేవు. తెలుగు పండుగలు, పర్వాలు, ఆచార వ్యవహారాలు, ఉత్సవాలు, సాంప్రదాయాలు ఈయన కవిత్వంలో చోటు చేసుకున్నాయి. 'రఖ్ ఏక్‌హై...' అంటూ మహమ్మద్ కులీ రాసాడు రక్షకుడొక్కడే. అతని సంపద లక్ష ఉద్యానవనాలు. అన్ని వైపులా నిండిన అతడిని కొలవడానికి ఈ రెండు కళ్ళు ఏమి సరిపోతాయని దాని భావం. ప్రతీవారం తెలుగు, ఉర్దూ-రెండు భాషల్లో ఈయన సాహిత్య సభలు నిర్వహించేవాడు. మహమ్మద్ కులీ ఉర్దూ గీతాలలో కొన్ని తెలుగు ప్రయోగాలు కనిపిస్తాయి.

పర్షియన్, ఉర్దూ భాషలంటే మహమ్మద్ కులీ కుతుబ్‌షాకి అపారమైన ఇష్టం వుండేది. ఉర్దూ భాష కతడొనర్చిన సేవ అమోఘం. ఉర్దూలో మొట్టమొదటి కవికూడా మహమ్మద్ కులీ కుతుబ్‌షాయే! గోలకొండలోకి ఉర్దూని తీసుకొచ్చి ప్రచారం చేసినవాడు మహమ్మద్‌కులీ కుతుబ్‌షా. దక్కనీ ఉర్దూలో ఈయన లక్షగీతాలు రాసాడు. ఇవన్నీ 'కులియత్ కులీ' అనే గ్రంథ రూపంలో సంకలన మొనర్చబడ్డాయి. ఈ కాలంలోనే వజీ, మహమ్మద్ అనే ఉర్దూ కవులూ వున్నారు.

ఇతను ఆంధ్ర సాహిత్య విజ్ఞానాన్ని మెచ్చుకుంటూ తన భావాల్ని దక్కనీ కావ్యాలలో రాసాడు. అంతేకాదు, ఆతడు తురుష్క సాంప్రదాయాల్ని విడచిపెట్టి స్థానిక సాంప్రదాయాలనీ, ఆచారాలనీ అవలంబించాడు. హైందవ, మహమ్మదీయ సంస్కృతి,నాగరికతలు సమ్మేళనంచెంది 'దక్కన్ సంస్కృతి'గా రూపొందింది ఈ యుగంలోనే!

ఈ కాలంలో పుట్టిన గ్రంథాలలో ఎక్కువ ఉర్దూ పదాలు చోటు చేసుకున్నాయి. ఒక్క నవాబుల ఆస్థాన కవులే కాక ఇతర రాజ్యాలలో కవులు కూడా ఈ అన్య దేశాలను యథేచ్ఛగా వాడారు. నవాబుల పోషణలోని కవులు చేసిన దాని కన్నా ఎక్కువగానే ఇతర ప్రాంత కవులు సాహిత్యాన్ని శ్రీమంతం చేసారు. వాస్తవానికి ఈ యుగంలోని ప్రముఖ కవులు అరవీటి రాజులకూ ఆ

ప్రభువుల ఆశ్రితులకు అంకితాలు ఇచ్చిన వాళ్ళే! తెనాలి రామకృష్ణుడు, పింగళి సూరన్న, రామరామ భూషణుడు మొదలైన అజాను బాహువులు ఈ యుగం లోనివారే మొల్ల, బైచరాజు, వెంకటనాథుడు కూడా ఈ కాలంలోనివారే!

మహమ్మద్ కులీ అతి విలాస జీవితాన్ని గడపడం వల్లనే చిన్న వయసులో చనిపోయాడని కొందరంటారు. రాయ్‌రావు, మీర్‌ముల్‌మిన్ అస్తరాబాది, మీర్జా మొహమ్మద్ అమీన్, అళ్వారావులాంటి నమ్మకస్థులైన అధికారులకు పరిపాలనా బాధ్యతల్ని పూర్తిగా వదిలేశాడు మహమ్మద్ కులీ అందుకనే మహమ్మద్ కులీ విలాస జీవితం వైపు మొగ్గు చూపినా- దేశం బయట, లోపల తలెత్తే అల్లర్లు, సకాలంలో అణచివేయబడ్డాయి. మహమ్మద్ కులీ రాజకీయాలలో చాలాఅశాంతులు తక్కువగా కల్పించుకునేవాడు.

ఈయన కాలంలో గోలకొండ సామ్రాజ్యం చాలా వుచ్ఛ స్థితిలో వుండేది. ఎంతో దూరం నుంచి ఎందరో వ్యాపారానికి గోలకొండ వస్తుండేవారు.

పర్షియాతో సంబంధబాంధవ్యాలు ఎక్కువగా వుండేవి.ఈ రెండు ప్రాంతాల రాజుల మత సంబంధంవల్ల ఇండియాలోనేకాక ప్రపంచం మొత్తలోనే పేరెన్నిక గన్న పర్షియన్ వస్తువులు గోలకొండలో అమ్మబడుతుండేవి. ఇక్కడ అమ్మే వజ్రాలకి ప్రపంచం మొత్తంలో ప్రాముఖ్యం వుండేది. అందుకనే గోలకొండ పెద్ద వ్యాపార కూడలిగా మారింది. పర్షియానుండి అనేక కుటుంబాల్ని రప్పించి హైదరాబాద్, మచిలీపట్టణంలలో స్థిర నివాసమేర్పరచుటకు ఏర్పాట్లు చేశాడు.

'అమర్‌ఖానాలు' కుతుబ్‌షాహీల కాలంలోనే నిర్మాణం జరిగినట్లు ఆధారా లున్నాయి. ఆరుదాకా వున్న ఈ అమర్‌ఖానాలన్నీ హైదరాబాద్ ప్రాంతంలోనే వున్నాయి.

మౌలాలిలోని అమర్‌ఖానా రాతిమీద హజ్రత్ అలీ కుడిచేయి ముద్ర వుండే, అక్కడ నిర్మించబడింది. 1576 లో ఇబ్రహీం కాలంలో దాని నిర్మాణం జరిగింది.

ఇబ్రహీం కాలంలోనే నిర్మించబడ్డ మరో అమర్‌ఖానా 'అమర్‌ఖానా-ఎ-నాల్ - ఎ - ముబారక్' చార్‌కమాన్ దగ్గర ఇమామ్ హుస్సేన్ కిరీటంలోని

ఇనుప ముక్కలాంటిది దొరికితే దానిమీద కట్టారు. ఈ ముక్కని కొందరు మత ప్రవక్తలు కర్బాలానుండి తెస్తే, ముందు గోలకొండ కోటలో అషుర్‌ఖానాని కట్టించాడు. ఆ తర్వాత నూత్న నగరాన్ని నిర్మించిన తర్వాత మొహమ్మద్ కులీ ఆ అషుర్ ఖానాని చార్‌కమాన్ దగ్గరికి మార్చాడు.

సాలార్‌జంగ్ పాలస్ దగ్గరున్న 'బాగ్ - ఎ - హజరత్' అషుర్‌ఖానా కూడా ఇబ్రహీం కాలంలోదే! మీర్ మిరాన్, దూరుల్ హడా కర్బాలనుండి తెచ్చిన హజ్రత్ అబ్దుల్ ఫజల్ అబ్బాస్ ఐరన్ కోట్‌పీస్ మీద ఇది నిర్మించబడింది.

1592 లో గోలకొండ కోటలో ఫతే దార్వాజానుండి బాల హిస్సార్ దర్వాజాకి పోయేదారిలో మొహమ్మద్ కులీచే 'హుస్సేని ఆలమ్' నిర్మించబడింది. నూత్ననగరంలో మొహమ్మద్ కులీ కుతుబ్‌షాచే మొట్టమొదట నిర్మించబడిన అషుర్‌ఖానా పత్తర్‌గట్టిలోని 'బాద్‌షా అషుర్‌ఖానా' 1592-96 మధ్య నిర్మించబడింది.

షియా మతస్థులు అయిన కుతుబ్‌షాహీలు ఈ అషుర్‌ఖానాలని నిర్మించి, మొహరం పండుగను వీటిలో బాగా చేసేవారు. ఈ అషుర్‌ఖానాలలో పనిచేసే వాళ్ళకోసం ప్రతీ సంవత్సరం మహమ్మద్ కులీ 60 వేల హూన్నుల ద్రవ్యాన్ని ఖర్చుపెట్టేవాడు. మొహరం సందర్భంలో సయ్యద్‌లు, ఉలేమాన్‌ల కోసం హైద్రాబాద్ మీద వచ్చిన నాల్గు లక్షల హూన్నులని ఖర్చుపెట్టేవాడు. ప్రతి సంవత్సరం అవసరంలో వున్న వాళ్ళకి, బీదవాళ్ళకి 12 వేల హూన్నులను పంచేవాడు, మొహరం సందర్భంలో!

ఇబ్రహీం, మహమ్మద్ కులీల కాలంలో అషుర్ ఖానాలు కూడా ఎక్కువగా నిర్మించారు. ఇవి అంతకు ముందున్న దాఖలాలు లేవు. 16 వ శతాబ్దం మొదటి భాగంలోనే ఇవి కనిపించాయి. ఓ ఆరు అషుర్ ఖానాలు జంట నగరాల చుట్టు ప్రక్కలే వున్నాయి.

మహ్మద్ కులీ షియామత సూత్రాలకు అనుగుణంగా పారశీక, పఠాన్, హిందూ సంప్రదాయాల సమ్మేళనమైన 'సార్సెనిక్' పద్ధతిలో నిర్మాణాలు చేయించాడు.

కోటలోపల రక్షణకోసం 40 వేల గుర్రపు రౌతు లుండేవారు. భవనాలు క్రిక్కిరిసి పోయివుండేవి. వాళ్ళకే గోలకొండ పట్టణం చాలడంలేదనుకుంటుంటే వ్యాపారంకోసం వచ్చే అన్యదేశస్థుల భారం! గోలకొండకోటలో తాగడానికి నీరు కూడా సరిపోయేదికాదు. కలోరా హౌజ్, కోటలోని మిగతా బావుల నీరు కూడా చాలేది కాదు. గోలకొండకోటలోని మురికి నీటిని క్రిందగా తీసుకొచ్చి మూసీలో కలిపేవారు. ఈ డ్రైనేజ్ సిస్టమ్‌కూడా అధిక జనాభాని తట్టుకోలేకపోయింది. రకరకాల జబ్బులు ప్రజలకి రావడం మొదలు పెట్టాయి. ఈ కారణాలన్నీ వివరిస్తూ మరో కొత్తపట్టణ నిర్మాణావశ్యకత వుందంటూ విజ్ఞులు మహమ్మద్ కులీ కుతుబ్‌షాకి మనవి చేసుకున్నారు సుల్తాన్ అందుకు అంగీకరించాడు.

మహమ్మద్ కులీ కుతుబ్‌షా నూత్న నగర నిర్మాణానికి పూనుకోవడానికి మరో ముఖ్య కారణం కూడా వుంది.

తన ప్రేయసి భాగమతికి అమెవుండే చోటే నగరాన్ని నిర్మించాలనే సుల్తాన్ కోరిక అది!

''గోలకొండ ఇరకాటంగా వుంది. మా దర్జాకు తగినట్లు లేదు. నదికి అవతల భాగంలో నగర నిర్మాణం చెయ్యాల్సింది. నాలుగు బాటలు నాలుగు వీధులుగా వుండాలి నాలుగు కమానులు, నాలుగు దిక్కులకి కట్టాలి. 14000 దుకాణాలు వుండాలి. 12000 మొహల్లాలు వుండాలి'' అని ఆజ్ఞాపించాడు. ప్రపంచంలో మరేనగరం సాటిరానంత అందంగా కొత్త నగరాన్ని తీర్చి దిద్దాలని నిశ్చయించుకున్నాడు. ఈ విధంగా సుల్తాన్ మరికొందరు వున్నతాధికారుల నివాసాలని, దుకాణాలని నిర్మించడంతో హైద్రాబాద్ నిర్మాణానికి శ్రీకారం చుట్టబడింది. పురానాపూల్ మూసీమీద నిర్మించాలనే ఆలోచనని తండ్రికి కల్పించినవాడూ మహమ్మద్ కులీయే.

నీళ్ళలోంచి బయటపడ్డ చేపల్లా రద్దీనగరంలోని ప్రజలు సుల్తాన్‌కి కనిపించారని ఓ ఉర్దూ కవి అభివర్ణించాడు. కొత్త నగరం ప్రజలతో నిండికళకళలాడాలని మహమ్మద్ కులీ భావించాడు.

అందుకే భగవంతునికిలా విన్నవించుకున్నాడు.

''మేరాషహర్ లోగోంసే మామూర్‌కర్ రఖియాజా
తూ దరియామె మీర్, యా సమీ.''

(ఓ ప్రభూ! సాగరగర్భమున మీనసంతతి పాకెడు విధాన జనాళితో నా నగరము సంకీర్ణము గావింపుము)

1591లో నూత్న నగరానికి ప్లాన్‌ని మీర్ మహమ్మద్ మొమిన్ సాయంతో సిద్ధం చేసాడు సుల్తాన్ మహమ్మద్ కులీ కుతుబ్‌షా. శిల్పులను, పని వాళ్ళను పిలిచి మూసీకి దక్షిణాన, పురానా పూల్‌కి సమీపంలో, మచిలీపట్టణం దారిలో నూత్న భవనాల నిర్మాణాన్ని ప్రారంభించమన్నాడు. కొత్త నగరానికి మహమ్మద్ కులీ స్వయంగా క్రీ.శ. 1591 సంవత్సరంలో మొహరం వెళ్ళిన పదో రోజునాడు మూసీకి దక్షిణపు ఒడ్డున. బ్రిడ్జి ప్రక్కనే శంకుస్థాపన చేసాడు.

ఒక నగరం బాగా రద్దీగా తయారైనప్పుడు దానికి కొద్ది దూరంలో చిన్న చిన్న పట్టణాలు వృద్ధిచేసి, అవి మిగతా అవసరాల కోసం మొదటి నగరం మీద ఆధారపడకుండా వుండేట్లు చెయ్యడం వల్ల పెరిగే నగరాలు పెరిగే జనాభాని తట్టుకుని, వారికి సక్రమంగా వసతి నివ్వగలవు. ఇప్పుడు ఈ 'సెటిలైట్ టౌన్ ఎక్స్‌పాన్షన్' పద్ధతినే పెరుగుతున్న నగరాలలో అనుసరి స్తున్నారు. అంటే ఈ పద్ధతికి ఆ రోజుల్లోనే శ్రీకారం చుట్టినవాడు మహమ్మద్ కులీ కుతుబ్‌షా.

చార్మినార్ మధ్యలో కట్టించి కొత్తనగర నిర్మాణం జరిగింది. అప్పట్లో కొందరు ఇళ్ళు కట్టుకుని వుంటున్నారు చిచ్లంలో. చిచ్లం అంటే ఇప్పుడు షాలిబండ ప్రాంతమన్న మాట. ఆ ప్రాంతాన్ని చూసి సుల్తాన్ తన అభిరుచికి అనుగుణంగా అక్కడ కట్టించిన కొత్త నగరం రెండుకోట్లకన్నా ఎక్కువ వ్యయంతో సిద్ధమైంది. మహమ్మద్ కులీ ఆస్థానంలో నజీర్‌గా పనిచేసిన మీర్ అబుతాలిబ్, హైద్రాబాద్ నగర నిర్మాణానికి 70 లక్షల లాన్స్(కాయిన్స్) ఖర్చయిందని లెక్క గట్టాడు.

దాదాపు 1591-92ల మధ్యకాలంలో కేవలం ఒక్క సంవత్సర కాలంలో దాదాపు రెండు లక్షల బంగారు హూన్నుల ఖర్చుతో చార్మినార్ నిర్మాణం జరిగింది. దాని నాలుగు ప్రక్కలున్న నాలుగు ఆర్చిస్ నుండి నాలుగు రోడ్లు వెళ్తాయి. ఉత్తరం రోడ్డు మూసీనదిని అఫ్జల్‌గంజ్ బ్రిడ్జి దగ్గర కలుస్తుంది.

దక్షిణం రోడ్డు కోహ్-ఇ-తుర్‌కి చేరుకుంటుంది. దాన్ని ఇప్పుడు ఫలక్‌నూమా భవన మంటున్నారు. తూర్పురోడ్డు బంగాళఖాత తీరాన్ని చేరుకుంటుంది. పడమర రోడ్డు గోలకొండకి చేరుకుంటుంది. ఇలా నాల్గు రోడ్ల కూడలిలో అత్యంత కళాత్మకంగా, నాల్గు వందల సంవత్సరాలు గడిచినా నేటికీ అందంగా, దృఢంగా ఉండేలా చార్మినార్ నిర్మించబడింది. మక్కా-క్షేత్రంలా భాగ్యనగ రాన్ని నిర్మించాలనుకున్నాడు మహమ్మద్ కులీ కుతుబ్‌షా. మక్కాలోని హజరత్ ఇమాంగారి రోజాకి ప్రత్యామ్నాయంగా చార్మినార్‌ని కట్టాడు.

చార్మినార్‌కి ఉత్తర దిశగా 80 గజాల దూరంలో 'జలూఖానా' అనే కూడలిని కట్టించారు. దాన్ని ఇప్పుడు 'చార్ కమాన్' అంటారు. నాలుగు ప్రక్కలా యాభయ్యేసి అడుగుల ఎత్తునున్న ఆర్చిలున్నాయి. పియాజా మధ్యనుంచి ప్రతి ఆర్చి 110 గజాల దూరంలో వుంది. దానికి పడమరవైపు రోడ్డు సుల్తాన్ భవనానికి చేరుకుంటుంది. ఆ భవనం అక్కడ నుండి మూసీ వరకు వ్యాపించివుంది. పియాజా మధ్యలో నీటి ఫౌంటెన్ వుండేది. వీటితోపాటు మొదట సుల్తాన్ మహమ్మద్ పధ్నాలు వేల షాపులను, పాఠశాలలు, మసీదులు, ఇళ్ళు స్నాన మందిరాలు నిర్మించగానే పాలనా విభాగమంతా కొత్తపట్టణంలోకి మారిపోయింది.

చార్మినార్ చతురస్రాకార స్థలంలో నిర్మించబడింది. ఎటుచూసినా అరవై అడుగులే! ఒక్కో ఆర్చి 36 అడుగుల వెడల్పు 60 అడుగుల ఎత్తులో నిర్మించబడ్డాయి. నాల్గు మూలలా వున్న నాల్గు స్థంభాలలో నాల్గు అంతస్తులున్నాయి. ఒక్కో స్థంభం పై కప్పుపైన 80 అడుగుల ఎత్తుంది. చిట్టచివరి అంతస్థుకి చేర డానికి ఒక్కో స్థంబంలో 146 మెట్లని ఎక్కాలి. పై కప్పులో పడమర దిశగా సమాధి వుంది. చార్మినార్, జామే మసీదులలో కనిపించే కళాత్మకత మొగల్‌లకి చెందింది.

జామే మసీదులో 45 ప్రార్థనా స్థలాలున్నాయి. మసీదు ఎదురుగా ఎంతో ఖాళీస్థలం వుంది. అప్పట్లో చార్మినార్ పైఅంతస్తువరకు నీళ్ళు విరజిమ్ము తుండేవి. మొదటి అంతస్తులో ముస్లిమ్‌లకు, ఇతరులకు కలిపి పాఠశాల నిర్మించాలనుకున్నారు. కేవలం కొత్త నగరానికి మధ్యగావున్న ఈ కట్టడాన్ని ఎంత అందంగా మలచగలమనే ఆలోచనతోనే అలా మలిచారు తప్ప దేని జ్ఞాపకార్థం

నిర్మించింది కాదు ఇది. చార్మినార్ మీదున్న ఏనుగుల ఫౌంటెన్‌ని, తర్వాత ఔరంగజేబు దండయాత్రలో ధ్వంసం చేసాడు.

మహమ్మద్ కులీకుతుబ్‌షా నూత్ననగర నిర్మాణం ప్రారంభించినప్పుడు ఇమామ్ రాజా సమాధిని పోలిన చార్మినార్ నిర్మించడం వెనుక మరో కథని చెప్తుంటారు.

1590లో ఈ ప్రాంతమంతా కలరా తీవ్రగా వ్యాపించింది. దీని నుండి నగరాన్ని రక్షించడానికి నగరం మధ్యలో చార్మినార్‌ని కట్టించారంటారు ఈ కథా కొందరు చెప్తుంటారు.

దాద్‌మహల్, ఖుదాద్‌మహల్, నద్దిమహల్, బాగెమహమ్మది, జన్నత్ ఘాట్, కోహితూర్ వంటి ఆవాసయోగ్యమైన పది మహల్స్‌నీ కులీ కుతుబ్‌షాయే కట్టించాడు. కేవలం కళాత్మకమైన, మతపరమైన కట్టడాలనే కాదు, ప్రజలకు ఉపయోగపడేవాటి నెన్నింటినో కూడా కట్టించాడు మహమ్మద్ కులీ. పర్షియన్, పఠాన్, హిందు శిల్పకళల మిశ్రమమైన 'సార్సెనిక్ శిల్పకళలో కులీ కుతుబ్ షాహీలు భవనాల్ని కట్టించారు. మినార్స్, వాటిచుట్టూ చిన్నచిన్న గేలరీలు ఈ కట్టడాలలో ప్రత్యేకత! బూడిదరంగు గ్రెనైట్‌తో వాటిని కట్టించారు.

దారుల్‌షిఫాలో యునాని హాస్పిటల్‌ని కట్టించాడు. అక్కడే యునాని వైద్య కళాశాల వుంది. అనుభవం వున్న డాక్టర్లని అక్కడ నియోగించాడు. మహమ్మద్ కులీ కుతుబ్‌షా ప్రజారోగ్యాన్ని పెంపొందించడానికి ఎంతో కృషి చేసాడు. ఆశియా ఖండం మొత్తంలో మొదటి ఆసుపత్రి ఇదే! ఎన్నో పాఠశాలల్ని, స్నానగదుల్ని నిర్మించాడు. నయాపూల్‌కి వందమీటర్లు ముందుకుపోతే మదీనా భవనానికి ముందు 1594లో మహమ్మద్ కులీ బాద్‌షాహి అషూర్ ఖానాని నిర్మించాడు. 1611లో సుల్తాన్ మహమ్మద్ కాలంలో లోపలంతా టైల్స్ వేయించాడు.

చుట్టూ తోటల్ని (బాగ్స్) పెంచాడు మహమ్మద్ కులీ. ఉద్యానవనాలు ఎక్కువగా వుండడంతోనే దీన్ని బాగ్ నగర్ అన్నారు. అదే భాగ్యనగరంగా మారింది. తోటలతోపాటు నదుల్ని, చెరువుల్ని కూడా ఇతను ఎక్కువగా నిర్మించాడు.

1591వ సంవత్సరంలో చక్కని కళాదృష్టితో నిర్మించబడింది భాగ్యనగరం. దివ్యసౌధాలతో, తిన్నని వీధులతో, ప్రజోపకారాలైన విశ్రాంతి భవనాలు, వైద్యాలయాలతో మనోహరంగా రూపుదిద్దుకుంది. భాగ్యనగర నిర్మాణంలో మహమ్మదు కులీ కుతుబ్‌షాకి ఎంతో ఉత్సాహముంది. కాబట్టే ఇన్ని గొప్ప కట్టడాలు అతి తక్కువ కాలంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా పూర్తయ్యాయి.

ఈ నగరాన్నే ఒకప్పుడు భాగీరథీ పట్టణమనీ పిలిచినట్లు ఆధారాలున్నాయి. మహమ్మద్ కులీ కుతుబ్‌షా తల్లి, ఇబ్రహీం కుతుబ్‌షా భార్య భాగీరథి. సారంగు తమ్మయ్య తెలుగు సాహిత్య చరిత్రలో సుప్రసిద్ధుడు. గోలకొండ పట్టణానికి కారణం వైజయంతీ విలాసము రాసిన ఈ కవిగారే నారదీయ పురాణాంతర్గతమైన హరిభక్తి సుధోదయానికి 'భక్తి సంజీవని' పేరుతో సంస్కృత వ్యాఖ్యానం రాసాడు. ఇది అముద్రితం. భక్తి సంజీవని పీఠికలో నాల్గవ శ్లోకంలో తమ్మయ్య

యసౌదార్య మివాకలయ్య సతతం కుర్వన్తి వాసం, దివి
స్వర్థేను ప్రముఖావధాన్య మణయోప్యద్యోపి నేహాగతా
శ్లామ్యస్సాదుగుణాన్వితో బుధిజ వైర్భాగీరథీ పట్టణే
సోయం మంత్ర దురంధరో విజయతే సారంగు తమ్మ ప్రభుః

అన్నాడు. వైజయంతీ విలాసములో తన నివాసము గోలకొండని, సంస్కృతం భక్తి సంజీవనిలో భాగీరథీ పట్టణమనీ అన్నాడు. కాబట్టి ఈ రెండూ ఒకటేనని మనం భావించాలి.

మహమ్మద్ కులీ కుతుబ్‌షా భాగమతి అనే ఆవిడని ప్రేమించాడని, ఆవిడ పేరుమీద నిర్మించిన నగరం కాబట్టి భాగ్యనగర్ అనే పేరు పెట్టాడని, ఆ తర్వాత భాగమతికి హైదర్‌మహల్ అనే బిరుదునిచ్చి భాగ్యనగర్ పేరుని హైద్రాబాద్‌గా మార్చాడని కొన్ని కథల వల్ల తెలుస్తోంది. ఇంకొందరు తన ప్రియురాలు భాగమతి కోసం నిర్మించిన నగరము కాబట్టి 'భాగ్యనగరము' అని ఆమె పేరునే

పెట్టాడు నగరానికి మహమ్మద్ కులీ. కానీ ఛాందస భావాలు గల ఆయన కొలువు లోని పెద్దలు కొందరు నగరానికి సుల్తాన్ వంశ పూర్వీకుడైన అలి బిరుదు హైదర్ వచ్చేలా 'హైదరాబాద్'గా మార్చారని కొందరంటారు. కొంతమంది చరిత్రకారులు ఈ కథలను కొట్టిపారేసారు.

మహమ్మద్ కులీ కుతుబ్‌షాకి వేటంటే ప్రీతని, ప్రస్తుతం చార్మినార్ వున్న ప్రదేశంలో ఆయన వేటకోసం వచ్చి చూసి, చుట్టూ చెట్లు బాగా వున్న ఆ ప్రదేశంలో నగరం నిర్మిస్తే బాగుంటుందనే ఆలోచన కొచ్చాడని చెబుతారు. గోలకొండ- మచిలీపట్టణం రహదారి చార్మినార్ వున్న ప్రాంతంగుండా వెళుతుంది.

మహమ్మద్ కులీ చేసిన ఒకేఒక తప్పు షియా మతాభిమానంతో సున్నీ మతస్థుల్ని నిరసించడం- దూరదృష్టి లేని ఈ విధానంవల్ల గోలకొండలో షియా-సున్నీ విభేదం తలెత్తింది.

మహమ్మద్ కులీ కుతుబ్‌షా నగర నిర్మాతా, చక్కటి పరిపాలనాదక్షుడే కాదు- కవి, పండితుడు, రసికుడు, కళాపోషకుడు, మత సామరస్యానికి జీవము పోసేవాడు. ఈయన కాలంలో ఇస్లామీ విద్యలతోపాటు తెలుగుకీ చక్కటి ప్రోత్సాహాన్నిచ్చాడు. తెలుగుకవులు, పండితులు- అరబ్బి, పారసి, ఉర్దూ కవి పండితులతో సమంగా గౌరవాదరాలు పొందారు. తన ఆస్థానంలో ముస్లిమ్‌లతో పాటు ముస్లిమ్‌లు కానివారికి కొందరికి ఉన్నత పదవుల్నిచ్చాడు. వీళ్ళలో చాలా మంది తెలుగువారు! తన ఆస్థానంలో తెలుగు కవిగా పట్టమెట్ట సోమయాజులు కవిని, తెలుగు ఆస్థాన కవిగా గణేశ పండితున్ని నియమించాడు. మహమ్మద్ కులీ కుతుబ్‌షా కామిరెడ్డి లాంటి కవుల్ని బహుమానాలతో సత్కరించాడు. దక్కనీ భాషలో ఈయన చక్కటి కవిత్వం రాసాడు.

ఈయన కొలువులోని లాల్‌ఖాన్ ఉప్పునూతల గ్రామాన్ని బ్రాహ్మణులకు దానం చేసినట్లు 1586-87కి చెందిన నెల్లూరుజిల్లా మూసాపేట్ శాసనం ద్వారా తెలుస్తోంది. కానీ మహమ్మద్ కులీ అధికారంలోకి వచ్చిన తర్వాత, అతని ఆస్థానంలోని ఎతిబర్ఖాన్ కాళహస్తి దేవాలయాన్ని ధ్వంసం చేసినట్లు చరిత్ర చెబుతోంది.

మహమ్మద్ కులీ కాలంలోనే దాక్షిణాత్య రాజ్యాలకి మొగలాయీ విస్తరణ ప్రమాద మేర్పడింది. క్రీ.శ. 1606 నాటికే పాశ్చాత్య వర్తక సంఘాలు ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశించి వాణిజ్యం ప్రారంభించాయి. డచ్చి కంపెనీవారు మచిలీపట్టణం, నిజాం పట్టణం, పులికాట్ రేవుల్లో స్థావరా లేర్పరచుకున్నారు. వారి అనంతరం ఆంగ్లేయులు ప్రవేశించారు. అక్బర్ పాదుషా భారతదేశమంత టినీ మొగలాయీల పాలనకి తీసుకురావాలని చూసాడు. గుజరాత్, మాళవలు అతని సామ్రాజ్యంలో చేరాయి. ఖాన్‌దేష్ పాలకు డాతని సామంతుడయ్యాడు. దక్షిణాత్య రాజ్యాలపై కన్ను వేసిన అక్బరు క్రీ.శ. 1595 లో అహమ్మద్ నగర్ అల్లకల్లోలాల్ని ఆసరాగా తీసుకుని దానిపైకి మురాద్‌ని దండయాత్రకు పంపాడు. చాంద్‌బీబీ ఓడిపోయి బీరార్‌ను మొగలాయీలకు దత్తత చేసుకుని, 1596 లో సంధి చేసుకుంది. ఆ తర్వాత తిరిగి యుద్ధం ప్రారంభం కావడంతో చాంద్‌బీబీ ఆదిల్‌షా, కుతుబ్‌షాల సాయాన్ని అర్థించింది. తాహిర్‌ఖాన్ నాయకత్వంలో కుతుబ్‌షా సైన్యం చాంద్‌బీబీకి తోడ్పడింది. కానీ దాక్షిణాత్య సైన్యాలు క్రీ.శ. 1597 లో జరిగిన సోనేపట్ యుద్ధంలో పరాజయం చెంది చెల్లాచెదరయ్యాయి. మొగలాయీ సైన్యాలు అహమ్మద్‌నగర్ వైపు పురోగమించాయి. చాంద్‌బీబీ ఆత్మ హత్య చేసుకుంది. అహమ్మద్ నగర్ మొగలాయీల వశమైంది. ఆదిల్‌షా, కుతుబ్‌షాహీలు తమకు సన్నిహితమైన ప్రమాదాన్ని గుర్తించారు. బలవత్తరు డైన మొగల్ పాదుషాతో వైరం ప్రమాదమే!

అక్బర్ కూడా బిజాపూర్ గోలకొండల మైత్రిని ఆశించినట్లు కనిపిస్తుంది. మసూద్ బేగ్ అనే రాయబారిని అక్బర్ గోలకొండ ఆస్థానానికి పంపించాడు మహమ్మద్ కులీ కుతుబ్‌షా అమూల్యమైన బహుమతులతో తన మైత్రిని ప్రక టించాడు. మరొకమారు క్రీ.శ. 1604లో కూడా మహమ్మద్ కులీ కుతుబ్‌షా మొగల్ పాదుషాకి కానుకలు పంపించినట్లు తెలుస్తోంది.

ఓ రెండు రోజులు జ్వరంతో బాధపడి తన నలభై ఏడవ ఏట అంటే 11-1-1612 న మహమ్మద్ కులీ కుతుబ్‌షా మరణించాడు. ఈయన తర్వాత అల్లుడు సుల్తాన్ మహమ్మద్ గోలకొండ రాజ్యాధికారాన్ని చేపట్టాడు.

6

1592 లో మహమ్మద్ కులీ సోదరుడైన మహమ్మద్ అమీన్‌కు మగపిల్లవాడు పుట్టాడని తెలిసి చాలా సంతోషించాడు. మహమ్మద్ కులీకి 1594 లో ఆడపిల్ల పుట్టింది.

'ఈ కుర్రవాడిని నేను పెంచుకుంటాను' అని మహమ్మద్ కులీ మహమ్మద్ అమీన్‌ని అడిగాడు.

అమీన్ జవాబివ్వలేదు.

మౌనం అతని అభిప్రాయాన్ని తెలిపింది.

కానీ 1595 లో మహమ్మద్ అమీన్ మరణించాడు. సుల్తాన్ మహమ్మద్‌ని అప్పటినుంచీ తన దగ్గరే పెంచి, 1607 లో తన కుమార్తె హయాత్‌బక్షీ బేగం నిచ్చి పెళ్ళి చేసాడు.

'మా ఆరోగ్యము తరచు చెడిపోవుచున్నది. జీవించు ఆశలేక మరణ శాసనము చేయుచున్నాను' అంటూ అల్లుడైన సుల్తాన్ మహమ్మద్‌ని తన వారసుడుగా ప్రకటించాడు.

సుల్తాన్ మహమ్మద్ రాజ్యాన్ని ఎటువంటి ఒడుదుడుకులు లేకుండా పాలించాడు. ఇతని కాలంలో అంతఃకలహాలు కాని, సరిహద్దు తగాదాలు గాని లేవు. ప్రజలు పూర్తి సుఖశాంతులతో జీవించారు. పటిష్టమైన పాలనా పద్ధతుల్ని అమలు చేయడం, రాజభక్తి పరులైన దుర్గాధీశులు, సత్ప్రవర్తనగల ఉద్యోగులు, ప్రజ్ఞాధురీణులైన అమాత్యులు, శౌర్య పటిమగల సైన్యాధీశులు సుల్తాన్ మహమ్మద్‌కి అండగా నిలిచారు.

అహమ్మద్ నగర్ ఆపదలో వున్నప్పుడు సుల్తాన్ మహమ్మద్ కుతుబ్‌షా అహమ్మద్ నగర సుల్తాన్‌కి సాయంచేసి విజయాన్ని చేకూర్చాడు.

బీజపూర్, గోలకొండ సుల్తాన్‌లు 1621 లో దండెత్తి వచ్చిన జహంగీర్ కుమారుడైన ఖుర్రంతో సంధి కావించుకున్నారు.

1622 లో మొగలు వంశంలో అంతఃకలహాలు మొదలయ్యాయి. ఖుర్రం రాకుమారుడు చక్రవర్తి జహంగీర్‌కి వ్యతిరేకంగా అలజడి సృష్టించాడు. అతణ్ణి శిక్షించడానికి చక్రవర్తి సైన్యాన్ని పంపితే, ఖుర్రం గోలకొండ సుల్తాన్‌ని సహాయమడిగాడు. ఖుర్రంకి ఆశ్రయమిస్తే చక్రవర్తికి కోపం వస్తుందేమోనన్న భయంతో ఆశ్రయమివ్వకుండా ధనధాన్యాలిచ్చి మర్యాదగా సాగనంపాడు. ఇలా ఎవ్వరితోనూ శత్రుత్వం లేకుండా చాలా జాగ్రత్తగా రాజ్యపాలన చేయసాగాడు సుల్తాన్ మహమ్మద్ కుతుబ్‌షా.

ప్రతి రోజూ ఉదయం నమాజు, తర్వాత ఖురాను పఠనం తప్పకుండా చేసేవాడు. అందుకే పవిత్ర హృదయంతో మక్కా మసీదు నిర్మాణానికి శంకుస్థాపన చేసాడు. క్రమం తప్పకుండా పన్నెండు సంవత్సరాలు నమాజు చేసిన వ్యక్తే మక్కా మసీదు శంకుస్థాపనకు అర్హుడు. 'ఈ మసీదు నిర్మాణంలో 2000 మంది రాళ్ళు చెక్కేవాళ్ళు, 2000 మంది తాపీ మేస్త్రీలు, 4000 మంది కూలీలు సంవత్సరాల తరబడి పనిచేసా'రని 'టవెర్నియర్'అనే ఫ్రెంచి వ్యాపారి రాసాడు. సుల్తాన్ మహమ్మదు మత విషయాలలో దృఢ విశ్వాసం కలవాడు. ధర్మనిష్ఠకు, సౌశీల్యానికి ఆదర్శ ప్రాయుడు. దయార్ద్ర హృదయుడు. మక్కా మసీదుకు పునాది ఇతడే వేయించినా, ఆ తర్వాత నాలుగు తరాలకి దాని నిర్మాణం పూర్తయింది. అమాన్ మహల్, సుల్తాన్ నగర నిర్మాణము ఇతని కాలములోనే జరిగాయి. సుల్తాన్ నగర నిర్మాణము సుల్తాన్ మహమ్మద్ మరణించే లోపు పూర్తికాలేదు. ఖైరతాబాద్ మసీదుని ఈయనే నిర్మించాడు.

సుల్తాన్ మహమ్మద్ మంచి విద్యావంతుడు, కవి. అతని ఆస్థానంలో పారశీక, దక్కనీ భాషలకు పోషణ లభించింది. పారశీక భాషలో పెక్కు శాస్త్ర గ్రంథాల రచన జరిగింది. మీర్ మహమ్మద్ మొమీన్ తూనికలు, కొలతలు మీద 'రిసాలా మికరియ' అనే గ్రంథం రచించాడు. హకీం తకీయుద్దీన్ వైద్యశాస్త్రంపై 'మిజానుత్‌లీబాయీ కుతుబ్‌షాహీ' రచించాడు. 'తారీఖ్ ఇ ముహమ్మద్ కుతుబ్‌షా' అనే చారిత్రక గ్రంథం ఈ కాలంలోనే వచ్చింది.

పధ్నాలుగేళ్ళ పాలనలో చెప్పుకోతగిన పనులేమీ చేయలేదు సుల్తాన్ మహమ్మద్ కుతుబ్‌షా. ప్రజల్ని మాత్రం ఇబ్బంది పెట్టలేదు. విద్యావ్యాప్తికి కృషి చేసాడు. హైదరాబాద్ నగర ప్రాగ్భాగంలో సుల్తాన్‌పూర్ నగరాన్ని నిర్మించాలని 1624 లో పునాది వేయించాడు ప్రహరీ గోడలకు. తన 34 వ ఏట 1626 లో ఇతని అకాల మరణంతో అది ఆగిపోయింది. నాలుగంతస్థుల అమ్మాన్ భవనాన్ని న్యాయస్థానం కోసం సుల్తాన్ మహమ్మద్ కట్టించాడు. తన ఆస్థానంలో కవి, పండితుల్ని ఆదరించి, తెలుగు సాహిత్య సంస్కృతుల్ని కాపాడాడు. కుతుబ్‌షా సమాధులలోనే ఇతని సమాధి వుంది. గోలకొండ రాజ్య పతనం సుల్తాన్ మహమ్మద్ మరణంతో ప్రారంభమయింది. తదనంతరం అతని పెద్ద కుమారుడైన అబ్దుల్లా కుతుబ్‌షా రాజ్యాధికారాన్ని చేపట్టాడు. హయాత్ బక్షీబేగం, సుల్తాన్ మహమ్మద్‌లకు 1614 లో జన్మించాడితను. సుల్తాన్ మహమ్మద్‌కి మరో ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

7

అబ్దుల్లా జనన కాలం మంచిది కాదని చెప్పడంతో రాజబంధువుల ఇళ్ళలో పెరిగాడు.

పట్టాభిషేకము జరిగేప్పుడు అబ్దుల్లా కుతుబ్‌షా పేర నాణేలు ముద్రించబడ్డాయి. రాజ్యమంతటా వేడుకలు జరిగాయి.

ఒకరోజు సుల్తాన్ అబ్దుల్లా కుతుబ్‌షా ఏనుగు మీద ఎక్కి వ్యాహ్యాళి వెళుతున్నాడు. హఠాత్తుగా బెదిరిన ఏనుగు చుట్టుపట్ల వారిని చెదరగొట్టి అడవి మార్గం పట్టింది.

ఈ వార్త సుల్తాన్ తల్లి హయాత్‌బక్షీ బేగంకు తెలియగానే హజరత్ ఇమాం హుసేన్‌ని తలచుకుని 'నా కొడుకు క్షేమంగా తిరిగివస్తే బంగారు గొలుసుని సిద్ధం చేయించి నా కొడుకు నడుముకి చుట్టి లంగర్‌కు తీసుకువెళ్ళిన తర్వాత బంగారు గొలుసును ఫకీర్లకు పంచి పెడతా'నని మొక్కుకుంది. ఆ దైవం ఆవిడ ప్రార్థన మన్నించాడా అన్నట్లు ఏనుగు పట్టుబడింది. పాదుషా దేవిడీకి క్షేమంగా తిరిగివచ్చాడు.

వెంటనే బేగం పన్నెండు మణుగుల బంగారు గొలుసుని సిద్ధం చేయించి, పాదుషా నడుంకు చుట్టి జూలూను చెల్లించి హుసేని అలం వద్దకు పంపింది. అప్పటి నుంచి ఈ లంగరు ఏటేటా చేయడం పరిపాటైంది. అబ్దుల్లా కాలంలోనే గోలకొండ పర్యటించిన తావెర్నీర్‌కి గోలకొండలో ఓ వ్యాపారి దగ్గర ౯ లక్షల విలువ చేసే వజ్రం కనిపించి, ఆశ్చర్యపోయాడు. అంటే దేశం అంత సుసంపన్నంగా వుండేదనే మాట! అబ్దుల్లా కుతుబ్‌షా కీర్తిని దిగంత వ్యాప్తమొనర్చింది కోహినూరు వజ్రమే! గోలకొండ ప్రాంతంలో వజ్రాన్వేషణ సుల్తాన్ కులీ కాలంలో ప్రారంభమైంది. అబ్దుల్లా కాలంలో ఎన్నో వజ్రాల గనులు కనుక్కోబడ్డాయి. మహమ్మద్ సయీద్ అనే అధికారి షాజహాన్ చక్రవర్తికి ఎన్నో

అమూల్య వజ్రాల్ని సమర్పించాడు. అబ్దుల్లా కిరీటంలో, ఆంగ్లేయ సామ్రాజ్యాధి పతుల కిరీటాలలో అలంకృతమైంది కోహినూర్ వజ్రమే!

అబ్దుల్లా తల్లి హయాత్‌బక్షీ బేగం బాగా చదువుకున్నామె. ఆదర్శ భావా లున్న స్త్రీ. పరిపాలనా విషయాల్లో ఆమె భర్త సుల్తాన్ మహమ్మద్‌కి సలహాలిస్తుండేది. అందుకని అనుభజ్ఞురాలైన ఆవిడే పరిపాలన అంతా చూసు కునేది. మొదట్లో అబ్దుల్లా చిన్నవాడు కావడంతో అప్పుడు రాజ్యంలో అలజడులు లేవు.

యుక్త వయసు వచ్చిన తర్వాత అబ్దుల్లా పాలనాబాధ్యతలు చేపట్టాడు. అప్పటి నుంచే కుతుబ్‌షాహి పాలనకి గ్రహణం పట్టింది. అనుభవం లేని అబ్దుల్లా యుద్ధం వంకతో నెలల పాటు రాజ్యానికి దూరంగా వుండడంతో పాలనా యంత్రాంగం మంత్రుల అధీనమైంది. వాళ్ళు స్వార్థంతో స్వలాభాలు చూసుకో సాగారు.

ఆ తర్వాత అబ్దుల్లా మరో తప్పు చేసాడు. మొగలులవల్ల అహమ్మద్ నగరం ఆపదలో వున్నప్పుడు దానికి సాయం అందించలేదు. దాంతో మొగలులు అహమ్మద్‌నగర్ ఆక్రమించి, గోలకొండ మీద దృష్టిని సారించారు. అబ్దుల్లా ఈ పరిణామాలని సరిగా ఆకళింపు చేసుకోలేకపోయాడు. సుఖమయజీవితానికి అలవాటు పడిన అబ్దుల్లా యాత్రలు, షికార్లు ఎక్కువగా చేస్తుండేవాడు. అలాగే వర్షాకాలం వచ్చిందంటే రాజధాని వీడి ఎక్కడికో వెళ్ళి విలాస జీవితాన్ని గడిపేవాడు.

విలాస పురుషుడైన అబ్దుల్లా కుతుబ్‌షా తన వ్యాహ్యాళి విహారాలకుగాను లింగంపల్లిలో పెద్ద ఉద్యానవనాన్ని పెంచాడు. దానిని ఇప్పుడు 'బాగ్ లింగంపల్లి' అంటున్నారు. 'నబీ బాగ్' కూడా అబ్దుల్లా కాలంలోనే రూపు దిద్దుకుంది.

అబ్దుల్లా కుతుబ్‌షా ఉర్దూలో చక్కటి కవిత్వాన్ని రాసాడు. కవుల్ని, పండితుల్ని ఆదరించాడు ఈయన కాలం ఉర్దూ కవిత్వానికి బంగారు కాలం అంటారు.

అబ్దుల్లాకి సంగీతమంటే కూడా అపరిమితమైన ప్రేమ! వివిధ ప్రాంతాల నుంచీ సంగీత విద్వాంసుల్ని తన సంస్థానానికి పిలిపించుకుని, వాళ్ళ కళని ఆస్వాదించి ఆనందించేవాడు. ఉచిత రీతిన వాళ్ళని సత్కరించేవాడు కూడా! ప్రముఖ వాగ్గేయకారుడు క్షేత్రయ్య అబ్దుల్లా కాలంలో గోలకొండ కొచ్చి, సంస్థానంలోని సంగీత విద్వాంసులందర్నీ ఓడించి, సుల్తాన్‌మీదా కొన్ని పద్యాల్ని పాడాడు.

హిందువుల్ని ఈయన సమాదరించాడు. వేదాల్ని, శాస్త్రాల్ని తన విద్యార్థులకు చక్కగా బోధించడానికిగాను ఒక వేద పండితునికి కృష్ణానదీ తీరాన ఓ గ్రామాన్ని ఇనామ్‌గా ఇచ్చాడు.

కుతుబ్‌షాహీల చిత్రలేఖనంలో హిందూ పారశీక పద్ధతుల సమ్మేళనంతో బాటు పాశ్చాత్య సంప్రదాయ ప్రభావం బాగా కనిపిస్తుంది. దీన్నే దక్కనీ చిత్ర కళ అంటారు. గ్రంథాలను సూక్ష్మ చిత్రాలలో అలంకరించే పద్ధతికూడా ఆ కాలంలో దక్షిణ దేశంలో ప్రచారం పొందింది. నైజాం షా కొలువులో తయారైన 'తారిఫ్ హుస్సేన్‌షా పాద్‌షాహీ దక్కన్'లో 14 సూక్ష్మ చిత్రాలున్నాయి. ఈ చిత్రాలన్నీ రాక్షస తంగడి (తళ్ళికోట) యుద్ధానికి సంబంధించినవి. గోలకొండ ఆస్థానంలోని మీర్ హాషిం అనే చిత్రకారుని పనితనానికి మెచ్చి, మొగలీ పాదుషా లాతనిని తమ ఆస్థానానికి రప్పించుకున్నారట. దక్కనీ వర్ణ చిత్రశైలికి అతడే పితామహుడు. ఈ శైలి అబ్దుల్లా, తానాషా కాలాల్లో పరిపుష్టి నొందింది. అబ్దుల్లా కాలంనాటి ఊరేగింపు చిత్రంలో మీర్ జుమ్లా, అక్కన్న మాదన్నల ముఖాకృతులు సహజంగా కనిపిస్తాయి. ఈ చిత్రంలో అజంతా చిత్ర ఛాయలున్నాయని కొందరు విమర్శకులంటారు. తానాషాకాలంలో అర్థముఖా కృతిలో చిత్రించిన సుల్తానుల- ముఖ్యంగా అబ్దుల్లా, తానాషాల రూప పటాలు ఇటీవల బయల్పడ్డాయి.

అబ్దుల్లా 'గోషా మహల్'నీ కట్టించాడు. అక్కడ ఒక పెద్ద హౌజ్ కట్టించాడు. దాని చిహ్నాలు ఇప్పటికీ గోషా మహల్‌లో వున్నాయి. దాని చుట్టూ వెయ్యి పెద్ద గదులు కట్టించాడు. ఈ పాదుషా చైనానుండి చిత్రకారులను పిలిపించి షాహీ అమరాఖానాలో రంగుల చిత్రాలు గీయించాడు. ఇతడు తన కాలంలో ఓ

ఆజ్ఞని జారీ చేసాడు. పీర్లపండుగ కాలంలో రాజ్యంలో ఎక్కడా దేవిడీలలో నగారాలు మ్రోయించకూడదనీ; తమలపాకులు, మాంసము ఎవ్వరూ తినకూడదనీ; ఆమీరుకాని, ఫకీరుకాని ఆనందాలనన్నింటినీ కట్టిపెట్టాలనీ; హిందువులకు, ముసల్మానులకు ఈ యాజ్ఞ వర్తిస్తుందని ఫర్మానా ఇచ్చాడు. కళా ప్రదర్శనలకు ధవాన్ని బాగా వెచ్చించేవాడు. పేదలకు, అనాధలకు సాయం చేసేవాడు. కవి. సాహితీ పిపాసి. వీటన్నింటికన్నా భోగలాలసుడు. ఈ కారణంతోనే మొగలుల దాడికి లోనై, మొగలు చక్రవర్తికి సామంత రాజయ్యాడు.

సహజంగా యుద్ధాలంటే భయపడే అబ్దుల్లా షాజహాన్ బెదిరింపుకు భయపడిపోయి సంధి చేసుకున్నాడు. మరికొంతకాలానికి బీజపూర్ కూడా మొగలులకు సామంత రాజ్యంగా మారిపోయింది.

మహమ్మద్ సయీద్ అనే అతనిని అబ్దుల్లా కుతుబ్‌షా తన దర్బారులో చేర్చుకున్నాడు. క్రమంగా ఇతను వున్నత పదవుల్ని అలంకరిస్తూ కర్నాటక గవర్నరయ్యాడు. ఆ తర్వాత అబ్దుల్లా ఇతడిని మీర్‌జుంలాగా నియమించాడు. ఆ తర్వాత 1645లో ఇతని నాయకత్వంలో గోలకొండ సైన్యం కర్నాటక ప్రాంతాలపై దండెత్తి విజయాన్ని సాధించి కొంత భూభాగాన్ని ఆక్రమించింది. ఈ ప్రాంతం నుంచి ప్రభుత్వానికి సంవత్సరానికి నలభై లక్షల రూపాయల ఆదాయం వచ్చేది.

ఈ విజయంతో విర్రవీగిన సయీద్ కర్నాటక ప్రాంతంలో గనులు తవ్వించి, విలువైన రత్నాలను స్వాధీనపరచుకున్నాడు. సైన్యాన్ని సేకరించి స్వతంత్రుడిలా ప్రవర్తించసాగాడు. కర్నాటక ప్రాంత ధనాన్ని గోలకొండకి పంపడం మానేశాడు. అబ్దుల్లా గోలకొండకి రమ్మన్నా రాలేదు. మొగలులు సయీద్‌కి సహకరించారు. మహమ్మద్ సయీద్ కుమారుడు మహమ్మదమీన్ "మేము మొగల్ చక్రవర్తి ఉద్యోగులుగానే వుండదల్చుకున్నాం" అని ప్రకటించాడు.

"మహమ్మద్ సయీద్ సంబంధీకుల్ని ఎవ్వరినీ ఎటువంటి ఇబ్బందులకూ లోను చేయకూడదు" అనే వర్తమానాన్ని మొగలు చక్రవర్తి ఔరంగజేబు అబ్దుల్లా కుతుబ్‌షాకి పంపించాడు.

ఈ అండతో మహమ్మదమీన్ గోలకొండలో హద్దుమీరి ప్రవర్తించ సాగాడు. తప్పతాగి సుల్తాన్ సింహాసనాన్ని అధిష్ఠించాడు. రాజదర్బారులో వాంతి చేసుకున్నాడు. అబ్దుల్లా కుతుబ్‌షా కోపంతో అతనిని బంధించాడు. ఈ విషయం తెలిసిన చక్రవర్తి అబ్దుల్లాని మందలిస్తూ మహమ్మదమీన్‌ను అప్పగించమని ఆజ్ఞాపించాడు.

ఔరంగజేబు 1655 లో తన కుమారుడైన మహ్మద్ సుల్తాన్‌ని నాందేడుకు ''మహమ్మదమీన్‌ని బాధిస్తుంటే అబ్దుల్లా కుతుబ్‌షాని బంధించి తీసుకుర''మ్మని పంపించాడు.

అబ్దుల్లా పిరికివాడు కావడంతో చక్రవర్తి ఆజ్ఞప్రకారం మహమ్మదమీన్‌ని వదిలివేద్దామనుకున్నాడు. కానీ అల్లుడు సయ్యదహ్మద్ అమీన్‌ని వదిలిపెడితే నిన్ను చంపేస్తానని బెదిరించాడు. ఈలోగా మహమ్మద్ సుల్తాన్ సైన్యంతో రావడంతో మహమ్మదమీన్‌ను విడిచివేసాడు. ఇప్పుడు మొగల్పుర ప్రాంతంలో మొగలు సైనికులు దిగి, హైదరాబాదు నగరంలోకి చొచ్చుకొని వచ్చి విచ్చల విడిగా ప్రవర్తించసాగారు. వాళ్ళ దుశ్చర్యల నాపలేని దుస్థితిలో అబ్దుల్లా వున్నాడు. అందుకని మహమ్మద్ సుల్తాన్‌తో సంధి ఒడంబడిక కుదుర్చు కున్నాడు. సుల్తాన్‌కి అందుకి అధికారం లేదు. ఔరంగజేబు చక్రవర్తి ఇతడి మాటల్ని వినిపించుకోవడంలేదు.

ఆఖరికి రాజమాత హయాత్ బక్షి బేగంతో ఔరంగజేబుకి సంధి కబురు చేసాడు. ఆవిడ మాటలకు ఔరంగజేబు గౌరవ మిచ్చాడు. సుల్తాన్ అబ్దుల్లా కుమార్తెను మహమ్మద్ సుల్తాన్‌కిచ్చి వివాహం చెయ్యడంతో పాటు యుద్ధ నష్ట పరిహారం చెల్లించునట్లు సంధి జరిగింది.

అబ్దుల్లా రెండవ కుమార్తె బాదుషా బీబీ వివాహం మహమ్మద్ సుల్తాన్‌తో జరిగింది. అబ్దుల్లా కుతుబ్‌షా తన వారసునిగా మహమ్మద్ సుల్తాన్‌ని ప్రకటించాడు.

మొగలులు వెళ్ళిపోయిన తర్వాత అబ్దుల్లా నిశ్చింతగా వున్నాడు. అబ్దుల్లా కాలంలో ట్రంకురోడ్లు నిర్మించబడ్డాయి. వాటిలో ముఖ్యమైనవి హైదరాబాద్-సూరత్‌రోడ్, హైదరాబాద్-మచిలీపట్టణం రోడ్, హైద్రాబాద్ గండికోటమీదుగా మద్రాసు రోడ్డు, విజయవాడ - మద్రాసు రోడ్, మచిలీపట్టణం-శ్రీకాకుళం రోడ్,

హైదరాబాద్-రమల్లకోట వజ్రగనుల రోడ్. వజ్రాలని రాయలసీమ నుండి గోల్కొండకి తీసుకొచ్చి శుద్ధిచేసి, చిత్రికపట్టి అమ్మేవారు. ఎగుమతికూడా చేసేవారు.

క్రీ. శ. 1671 లో అబ్దుల్లా కుతుబ్‌షా గోల్కొండనుంచి హైదరాబాద్ నగరానికి వెళ్ళే దారిలో కార్వాన్ దగ్గర టోలిమసీద్ అనే చక్కటి పనితనంతో కూడిన కట్టడాన్ని నిర్మించాడు. భవనాన్ని రెండు హాల్స్‌గా విభజించారు. మొదటి హాల్‌లోకి ఐదు ఆర్చీల ద్వారాలున్నాయి. దాంట్లోంచి రెండో హాల్‌లోకి మూడు ద్వారాలే వున్నాయి. ఈ భవనానికి ముందు భాగంలో రెండు ప్రక్కలా 20 మీటర్ల ఎత్తున్న రెండు స్థంభాలున్నాయి. భవనం పైనున్న గోడలో చిన్న చిన్న ఆర్చీలెన్నో వున్నాయి. వాటికి అడ్డంగా ఎన్నో డిజైన్ల స్క్రీన్లున్నాయి. హిందు, బౌద్ధ సంస్కృతులకు చెందిన శిల్ప కళకు ప్రతిరూపం ఈ కట్టడము. అబ్దుల్లా కాలంలో మూసాఖాన్ ఆధ్వర్యంలో దీన్ని నిర్మించినట్లు మసీదు మీద ఫలకం వుంది.

మక్కామసీదు నిర్మాణాన్ని మూసాఖాన్ పర్యవేక్షించేప్పుడు ఆ ఖర్చులో రూపాయికి ఒక దమ్మిడి చొప్పున ఇవతలికి తీసి, ఆ సొమ్ముని టోలీ మసీద్ నిర్మాణానికి వెచ్చించాడు. గోలకొండ కోటలోని మూసా బురుజుని కూడా మూసాఖానే నిర్మించాడు.

అబ్దుల్లా కాలంలో మీర్‌జుమ్లా ఒక బ్రాహ్మణునకు మధురాపురం అగ్రహారంగా ఇచ్చాడు.

క్రమంగా గోలకొండలో వున్న మొగలు ప్రతినిధి అధికారాన్ని చలాయిస్తూ ప్రజలని బాధించసాగాడు. కుతుబ్‌షా అధికారులకు ఇతనే ఆజ్ఞల నిచ్చేవాడు. దాంతో ప్రజలు కుతుబ్‌షాను లెక్క చేయక మొగలు అధికారులకే ఎక్కువ విలువ నిచ్చేవారు. అబ్దుల్లా రాజదర్బారుకు రావడం మానేసి, గోలకొండ కోటలో అతివలతో కాలక్షేపం చెయ్యసాగాడు.

అబ్దుల్లా కుతుబ్‌షాకి కుమారులు లేరు. ముగ్గురూ కుమార్తెలే! సయ్యదహమదు మొదటి అల్లుడు; ఔరంగజేబు కుమారుడు మహమ్మద్ సుల్తాన్ రెండో అల్లుడు. మహమ్మద్ సుల్తాన్ తండ్రి కోపానికి బలై చెరసాలలో వుండడంతో 1626 లో అబ్దుల్లా మరణించిన తర్వాత మూడవ అల్లుడు అబుల్‌హసన్ అధికారాన్ని చేజిక్కించుకున్నాడు. అబ్దుల్లా 47 సంవత్సరాలు గోలకొండ రాజ్యాన్ని పాలించాడు.

8

అబుల్ హసన్ సత్ప్రవర్తన గలవాడైనా సోమరి కావడంతో అబ్దుల్లా కుతుబ్‌షాకి ఇతడనిన కోపంగా వుండేది. అందుకని రాకుమార్తెతో తనకు పెళ్ళవుతుందనే ఆశ అబుల్ హసన్‌కి వుండేదికాదు. షారాజు ఖత్తల్ శిష్యుడై ఆధ్యాత్మిక జీవితాన్ని గడుపుతుండేవాడు. షారాజు అబుల్ హసన్‌కు రాకుమార్తెతో వివాహం జరుగుతుందని చెప్పాడు. కానీ అప్పటికే అబ్దుల్లా కుతుబ్‌షా మూడవ కుమార్తె వివాహం సయ్యదు సుల్తాన్‌తో నిశ్చయమైపోయింది. అందుకని ఎవ్వరూ ఆ మాటలకు విలువియ్యలేదు.

అబుల్ హసన్ తండ్రి అబ్దుల్లా కుతుబ్‌షాకి బంధువు. వ్యాపారము చేసిన ఆయన చనిపోయేనాటికి అబుల్ హసన్‌కి ఏమీ మిగల్చలేదు. తండ్రి చనిపోయే నాటికి అబుల్ హసన్ వయసు పధ్నాలుగేళ్ళు. దాదాపు మరో పధ్నాలుగేళ్ళు షారాజుకి శిష్యుడై కాలం గడిపాడు.

ఈ సూఫీ మత గురువు శిష్యరికాన్ని స్వీకరించిన అబుల్ హసన్ సహవాసాన్ని నీచ సహవాసం భావించి ధనికులు దూరంగా వుండసాగారు. అబుల్ హసన్‌కి బాగావేదాంతం వంటబట్టసాగింది.

అబ్దుల్లా కుతుబ్‌షాకి పెద్దల్లుడు సయ్యదహమ్మదుకు మంచి స్నేహితుడు సయ్యదు సుల్తాను. పెద్దల్లుడు చెప్పడంతో సుల్తాన్ చిన్న కూతురును సయ్యదు సుల్తానుకిచ్చి వివాహం చెయ్యాలని నిశ్చయించుకున్నాడు. ఒక రోజు హఠాత్తుగా పెద్ద కారణం కూడా లేకుండా మిత్రులిద్దరి మధ్య భేదాభిప్రాయాలొచ్చాయి. అబ్దుల్లా సయ్యదు సుల్తాన్ గురించి అడిగినప్పుడు సయ్యదహమ్మదు గొప్పగా విశేషణాలతో చెప్పలేదని కోపగించుకున్నాడు సయ్యద్ సుల్తాన్. అతను నిష్ఠూరంగా మాట్లాడడం సయ్యదహమ్మదుకూ కోపం తెప్పించింది. చినుకు చినుకు గాలివానై 'సయ్యదు సుల్తాన్‌కు నీ కుమార్తెనిచ్చి వివాహం చేస్తే నేను గోలకొండ విడిచి వెళ్ళి మొగల్ చక్రవర్తి పంచన జేరుతాను' అని సూటిగా అబ్దుల్లాకి చెప్పేసాడు సయ్యదహమ్మదు.

అంతవరకూ గోలకొండ పాలనా వ్యవహారాలు చూడడంలో సంపూర్ణంగా సహకరిస్తున్న పెద్దల్లుళ్లలా అనేసరికి అబ్దుల్లా, సయ్యద్ సుల్తాన్‌కి తన కుమార్తె నిచ్చి వివాహం చేయడాన్ని మానుకొని పెద్దల్లుడి సలహాతోనే అబుల్ హసన్‌కిచ్చి వివాహం చేసాడు. ఇలా అనుకోకుండా అబుల్‌హసన్ సుల్తాన్ అల్లుడయ్యాడు.

గర్విష్ఠియైన సయ్యదహమదు హఠాత్తుగా మామగారిని బంధించి సర్వాధికారాల్ని హస్తగతం చేసుకున్నాడు.

ప్రజలలో పెద్దల్లుడు సయ్యదహమదుకి ఎంత చెడ్డ పేరుందో చిన్నల్లుడు అబుల్ హసన్‌కి అంత మంచి పేరుంది. సయ్యదు మజఫర్, మూసాఖాను మొదలైన హవల్దారులు అబుల్ హసన్‌కి అనుకూలంగా వున్నారు. అక్కన్న మాదన్నలు కూడా అబుల్ హసన్‌కు తమ పూర్తి సహకారాన్ని అందించడానికి సిద్ధమయ్యారు. అందుకని అల్లుళ్ళిద్దరి మధ్యా పచ్చగడ్డివేస్తే భగ్గుమనే స్థితి వచ్చింది.

మరణశయ్య మీదున్న అబ్దుల్లా కుతుబ్‌షాని చూడడానికి వీల్లేదంటూ అబుల్ హసన్‌ని అంతఃపురం నుంచి బయటకు నెట్టించాడు సయ్యదహమదు సింహాసనాన్ని ఆక్రమించుకోవడానికి సన్నాహాలు చేసుకోసాగాడతను.

చాలా తెలివిగా ప్రవర్తించి సయ్యద్ మజఫర్ అబ్దుల్లా మరణించగానే సయ్యదహమదుని, అతని భార్యను బందీలు చేసి అబుల్ హసన్‌ని గోలకొండ సుల్తాన్‌గా ప్రకటించాడు.

"అబుల్ హసన్ రాచరికాన్ని గుర్తించాము. కావలసిన సహకారాన్ని అందించగలము. ప్రతి సంవత్సరము అయిదు లక్షల రూపాయల్ని మాకు చెల్లించాలి" అనే వర్తమానాన్ని మొగలు చక్రవర్తి ఔరంగజేబు అబుల్ హసన్‌కు పంపాడు. విధిలేక దానికి వప్పుకుంటూ వర్తమానాన్ని పంపాడు అబుల్‌హసన్.

కుతుబ్‌షాహీల కాలంలో తొలి తెలుగు ప్రధానమంత్రి మాదన్న. హనుమకొండకు చెందిన అక్కన్న, మాదన్నలు అరబీ, పారసీ, ఆంధ్ర భాషల్ని క్షుణ్ణంగా నేర్చుకున్నారు. అబ్దుల్లా కుతుబ్‌షా కాలంలో వీరు గోలకొండకి వచ్చి

ప్రభుత్వోద్యోగులుగా జేరారు. కుతుబ్‌షా ఆలోచనలకి అనుగుణంగా దేశ-విదేశ వ్యవహారాల్ని శ్రద్ధాసక్తులతో ప్రతిభావంతంగా నిర్వహించి గోలకొండ రాజ్య పాలనా వ్యవహారాల్ని పటిష్టంగా నడిపించిన కీర్తి మాదన్న మహామంత్రికి దక్కింది. మాదన్న మంత్రిత్వంలో పాశ్చాత్య వ్యాపారులనుంచి పన్నులు సక్రమంగా వసూలు చేయబడ్డాయి.

అబుల్ హసన్ తానీషా కాలంలోనే కొండవీడు దుర్గము బాగుచేయబడినది. కుతుబ్‌షా కొండపల్లి దుర్గంలో కొంతకాలముండి తూర్పు తెలంగాణ, కర్నాటక ప్రాంతాల్ని అజమాయిషీ చేసాడు. తానీషా నిర్మించిన కొన్ని నిర్మాణ శిథిలాలు నేటికీ కొండపల్లిలో కనిపిస్తాయి.

కుతుబ్‌షాహీ ప్రభుత్వమునకు మొదటి నుండి నౌకా వ్యాపారముండేది. బందరు ప్రధాన ఓడరేవు. అందుకనే మహమ్మద్ కులీ భాగ్యనగరాన్ని నిర్మించినప్పుడు ఓ దారి చార్మినార్ నుండి బందరు ఓడరేవు వైపుకి వెళ్ళేట్లు ఏర్పాటు చేసాడు. గోల్కొండ ప్రభుత్వానికి ఓడలు నిర్మించే కర్మాగారాలు వుండేవి. గోదావరి తీరంలో వున్న నర్సాపురం అతి ప్రసిద్ధమైన పురాతన నౌకా నిర్మాణ కేంద్రము.

ఒకసారి అబుల్ హాసన్ మాదన్నతో కలసి బందరు రేవు పట్టణానికి బయల్దేరాడు. దారిలో విశ్రాంతికోసం ఓ గ్రామంలో విడిది చేసారు. ఆ గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న సుల్తాన్‌కి దగ్గరలో నున్న గుడిలో పాటలు, నృత్యం చేస్తున్న శబ్దాలు వినిపించడంతో, వాటిపట్ల ఆసక్తుడై చూడగోరాడు. వాళ్ళ నృత్యాన్ని చూసిన సుల్తాన్ ముగ్ధుడై 'ఈ నృత్యం చాలా బాగున్నది. దీనిని ఇంకా అభివృద్ధి పరచండి' అంటూ ఆ నృత్యాన్ని ప్రదర్శిస్తున్న ఆరు కుటుంబాలవారికి కూచిపూడి అగ్రహారాన్ని దానమిచ్చాడు. ఇలా ఆనాడే మన కళలని గుర్తించి, ఆదరించినవారు కుతుబ్‌షాహీ సుల్తాన్‌లు.

గోలకొండ ప్రభుత్వము తన టంకశాలలో నాణేలని ముద్రించేది. సుల్తాన్ కులీ, మహామూద్‌షా మీదున్న అభిమానంతో కొన్ని నాణేలను మొదట్లో ఆయన పేరు మీదే ముద్రించాడు. ఆ తర్వాత క్రమంగా నాణేలు అందరు సుల్తాన్‌లూ గోలకొండ టంకశాలలో, నూత్న నగర టంకశాలలో ముద్రించారు.

జంషీద్ కుమారుడు సుభాన్ కులీ పేరుమీద ముద్రించిన నాణేలూ లభ్యమయ్యాయి. బంగారు, వెండి, రాగి, సత్తు లోహాలను, గవ్వలను ఆ రోజుల్లో నాణేలుగా చలామణి చేసేవారు.

బంగారు నాణేన్ని 'హొన్ను' అనేవారు. ఐరోపీయులు దీన్ని 'పెగోడా' అని వ్యవహరించేవారు. ఈ నాణమే వరహా. ఈ వరహాకి 15 ధనములు (బంగారు) లేక మూడున్నర రూపాయలు లేక ఎనిమిది షిల్లింగులు. 1 ధనము విలువ 9 నేవలములు (బంగారు) 3 ఫార్దింగులు లేక ఆరు పెన్నీలు. 1 నేవలము అంటే 5 కాసులు. ఒక కాసుకి 4 తారలు. ఒక తారకి 4 భాగములు. ఈ భాగములు మరల గవ్వలలో విభజింపబడేవి. అంటే ఆ రోజుల్లో గవ్వలు అన్నిటికన్నా చిన్న నాణేలు, హొన్నులు పెద్ద నాణేలు. హొన్నులు గుండ్రంగా పలచగా వుండేవి. దీని వెడల్పు 5/8 అంగుళాలు. దీని బరువు 52 లేక $52\frac{1}{2}$ గురిగింజలు లేక $21\frac{3}{4}$ క్యారెట్టులు. అప్పట్లో 180 గురిగింజల బరువుని తులము అనేవారు. శేరుకి 20 తులాలు. 5 శేరులు 1 వీశె. 40 శేరులు లేక 8 వీశెలు మణుగు. 20 మణుగులు ఒక పుట్టి లేక బారువ. దూరాన్నే మో మూరలు, గజాలలో కొలిచేవారు. 18.7 అంగుళాల్ని 'మూర' అనేవారు. గజానికి 33.5 అంగుళాలు.

సైనిక సర్దుబాట్లు, పాశ్చాత్య వ్యాపారుల వివరణ సేకరణ, తిరుగుబాటుదారులపై కఠిన చర్యలు, వ్యవసాయాభివృద్ధికి ప్రణాళికలు, నీటి వనరుల నిర్మాణ కార్యక్రమాలు ఓ పర్యటనలో చేపట్టారు. తానీషాతో పాటు మాదన్న కూడా ఈ పర్యటనలో వున్నాడు.

అబుల్ హసన్ తానీషా కాలంలో భూమి శిస్తు వసూలులో మార్పులు తీసుకు రావడంవల్ల రైతులు సకాలంలో పన్నులు చెల్లించుతూ సుఖంగా వున్నారు.

1677 లో మొగలుల్ని ఎదుర్కోవడానికి శివాజి, కుతుబ్‌షా ఓ సంధి చేసుకున్నారు. ఆ సంధి ప్రకారం శివాజీకి సైనిక వ్యయానికి కుతుబ్‌షా లక్ష హొన్నులివ్వాలి. శివాజీ తాను గెల్చుకున్న భూభాగాల్లో కొన్ని కుతుబ్‌షాకివ్వాలి. ఈ నిబంధనల ప్రకారం కుతుబ్‌షా, శివాజీకి పైకాన్నిచ్చాడు. శివాజీ

మాత్రం యుద్ధాలలో విజయాలు సాధించినా కుతుబ్‌షా కివ్వాల్సిన రాజ్య భాగా లివ్వలేదు. అప్పట్లో శివాజీ బీజాపుర్‌తో కూడా ఇలాగే ప్రవర్తించాడు. దాంతో మాదన్న మరో వ్యూహాన్ని ఆలోచించాడు. ఆయన సలహా ననుసరించే మొగలు లను ఎదుర్కోవడానికి బీజాపూర్‌కి సైనిక సాయాన్నందించింది గోలకొండ. కానీ తప్పుడు సమాచారం వల్ల మాదన్న మధ్యలోనే సైన్యంతో గోలకొండ వచ్చేసాడు.

శివాజీకి సహకరించినందుకు, షేక్ మిన్హాజ్ అనే మొగలు చక్రవర్తుల వ్యతిరేకికి రక్షణ కల్పించినందుకు కోటి రూపాయలు, పదివేల అశ్వాలను వెంటనే చెల్లించమని మొగలు సేనాని దిలేరాఖాన్, కుతుబ్‌షాకి కబురు చేసాడు. "అయిదు లక్షలు మాత్రమే నష్టపరిహారంగా చెల్లించగల'నని కుతుబ్‌షా జవాబిచ్చాడు. దాంతో దిలేర్‌ఖాన్ గోలకొండ మీదకి దండెత్తి వచ్చాడు.

ఈ యుద్ధంలో మొగలులు తీవ్రంగా నష్టపోయి, ఇబ్బందుల్ని ఎదుర్కొన్నారు. అబుల్ హసన్ తానీషా బీజాపూర్ సుల్తాన్‌కు సహకరించి, మొగలులపై విజయాన్ని సాధించాడు. కుతుబ్‌షా రాయబారి బీజాపూర్‌లో వుండి అన్ని కార్యకలాపాలపై అజమాయిషీ చెలాయించేట్లు, విదేశ వ్యవహారాలు రెండు రాజ్యాలకీ అనుకూలంగా వుండేట్లు చూసుకునేట్లు, బీజాపూర్ సుల్తాన్ మొగలు చక్రవర్తితో సంధి ఒడంబడికను చేసుకుని రాజ్యంలో ప్రశాంత వాతావరణ ముండేట్లు చూసుకునేట్లు, బీజాపూర్ సుల్తాన్‌కి గోలకొండ సుల్తాన్ ఆరు లక్షల రూపాయలని ఇందుకు ఇస్తున్నట్లు, ఈ సొమ్మును బీజాపూర్ సుల్తాన్ తన రాజ్యంలో వున్న అఫ్గన్ సిపాయీలకి జీతబత్తెలుగా చెల్లించునట్లు ఒప్పందం చేసుకున్నారు.

గోలకొండలో మాదన్న మహామంత్రిత్వం చాలామంది మహమ్మదీయులకు ఇష్టం లేదు. క్రమంగా వాళ్ళలో ఈ అయిష్టత పెరగసాగింది. మొగలులకు మాదన్న మంత్రిత్వం భరింపరానిదైంది. వాళ్ళ ఎత్తులన్నింటినీ మాదన్న తిప్పికొట్టడం, అతను హిందువు కావడం అందుకు ప్రధాన కారణాలు. మాదన్న పరిపాలనారీతి, కఠినవైఖరి, దక్షత, పాలనా వ్యవహారాలలో అనుసరించే పద్ధ

తులు శత్రువులకి కాదు - అంతఃపురాంగనలకూ నచ్చని స్థితి వచ్చింది. అందుకే కొందరు స్వార్థపరులు అబుల్ హసన్ హైందవాధికారుల్ని చేరదీసి మొగలుల్ని ఎదుర్కోవడానికి కుట్రలు పన్నుతున్నాడని ప్రచారం చేసారు.

భానోజీ పంతులు హనుమకొండలో శిస్తు వసూలు చేసే ఉద్యోగి. అతని భార్య భాగమ్మ వాళ్ళిద్దరికీ జన్మించారు అక్కన్న, మాదన్నలు. బాల్యంనుండీ వీళ్ళిద్దరూ విద్యాభ్యాసమొనర్చి అరబీ, పార్సీ, ఆంధ్ర భాషల్ని క్షుణ్ణంగా నేర్చుకుని రాజఫర్మానాలు చదవడం, రాయడంలో చక్కటి నైపుణ్యాన్ని సంపాదించారు. అబ్దుల్లా కుతుబ్‌షా కాలంలో వీళ్ళిద్దరూ గోలకొండకి వచ్చి ప్రభుత్వోద్యోగంలో చేరారు. 1656లో సయ్యద్ ముజఫర్ కార్యదర్శిగా మాదన్న చేరాడు. 1672లో మాదన్నకు పేష్కారు పదవి లభించింది. అప్పుడే సమస్త రాజవ్యవహారాల్ని చూస్తూ కుతుబ్‌షా ప్రేమకు పాత్రుడై మీర్‌జుంలా పదవి నలంకరించాడు.

కుతుబ్‌షాహీల పాలనలో తొలి తెలుగు ప్రధానమంత్రి పదవిని చేపట్టిన మాదన్న ప్రతిభావంతుడు. పరిపాలనాదక్షుడు. కుతుబ్‌షా ఆలోచనల కనుకూలంగా దేశ విదేశ వ్యవహారాల్ని అత్యంత శ్రద్ధాసక్తులతో ప్రతిభావంతంగా నిర్వహించి గోలకొండ రాజ్యపాలనా వ్యవహారాల్ని అత్యంత పటిష్టముగా నిర్వహించిన కీర్తి మాదన్న మంత్రికే దక్కింది. దేశం సుభిక్షంగా ఉండునట్లు శాంతిభద్రతలతో వర్ధిల్లునట్లు పరిపాలనను సాగించి దక్కను సుస్థిరతను కాపాడిన ఘనతా ఆయనకే దక్కుతుంది.

ఆ కాలంలోని కంసాలి కవి తెనాలి రామలింగడు తను రాసిన 'ధీరజన మనో విరాజితము' అను తెనుగు కావ్యాన్ని అక్కన్నమాదన్నల కంకితమిచ్చాడు. ఆ గ్రంథంలోని మొదటి రెండు పద్యాలు—

"శ్రీరమ్యార్థి కళావతంస పద రాజీవార్చనాసక్తులు
ర్వీరామాధిప కార్యసంఘటన ప్రావీణ్యాధికారుల్ మహా
పారావార గభీరు లాశ్రితజనవ్రాతావనుల్ సంతతో
దారుల్ యక్కన మాదనాహ్వయులు తత్త్వజ్ఞాన సంపూర్ణులై."

అందనుజన్ముఁడు మాదన -

"చందన మందార కీర్తి సంశోభితుడై పొందున నగ్రజుతో నిం
పొందగ తగురీతి పల్కె నురువాక్యములన్."

ఇలా సాహితీ పోషణలోనే కాకుండా అక్కన్న మాదన్నలు మంచి రాజనీతిజ్ఞులు.

పరిపాలనా వ్యవహారాలలో మాదన్న విశేషమైన ప్రతిభాసంపత్తులు కలవాడు. నమ్మకమైన వాళ్ళని మాత్రమే కింది పదవులలో వుంచాడు ముస్లిమ్‌లు హిందువులను సమానంగా చూసేవాడు.

మొగలాయీల భయముతో 1655-1660 మధ్య అబ్దుల్లా కుతుబ్‌షా చాలా గనుల్ని మూయించాడు. 1674లో మాదన్న ఆ గనుల విషయంలో చాలా శ్రద్ధ తీసుకుని తిరిగి తవ్వకాలు ప్రారంభించాడు. గనులలో పనిచేసే కార్మికుల స్థితిగతుల్ని బాగా మెరుగుపరిచాడు. గనులన్నీ నూతనోత్సాహంతో పనిచేయ సాగాయి. కృష్ణాజిల్లాలోని గొల్లపల్లి, రావులకొండ, రాజిపెంట, పరిటాల, కోలారు, కొల్లేరు, కొడవటికల్లు ప్రాంతాలలో గనులుండేవి. శ్రీకృష్ణదేవరాయలు తన భద్రాశ్వపు నుదుట వ్రేలాడగట్టుకొన్న కోడిగుడ్డంత వజ్రము కోహినూరు వజ్రము, జాకోబు వజ్రము, రీజెంటు వజ్రము ఈ గనులలోనే దొరికాయి. కొల్లేటిగని మీర్‌జుమ్లాది. 1656లో ఈ గనిలోనే కోహినూరు వజ్రము దొరికింది. అప్పుడు దాని బరువు 756 ఇంగ్లీషు కేరట్టులు, ఇప్పటి తూనిక ప్రకారం దాదాపు 106½ కేరట్టులు.

1680లో శివాజీ మరణానంతరం అతని కుమారుడు శంభాజీ బురహాన్‌పై దండయాత్ర సాగించి ప్రజల నల్లకల్లోల పరచాడు దక్కన్‌లో శాంతిభద్రత లకు నడుంకట్టిన ఔరంగజేబుకి అతని కనిష్ఠ పుత్రుడక్బరే సహకారాన్నందించక శంభాజీతో స్నేహంచేసి, తిరుగుబాటు లేవదీశాడు. మరాఠాల నెదిరించి విజయం సాధించడంలో తనకి సాయం చెయ్యమని గోలకొండ, బీజాపూర్ సుల్తాన్‌లను ఆదేశించాడు ఔరంగజేబు. ఫలితం కనిపించకపోగా వీళ్ళిద్దరూ శంభాజీకి ద్రవ్య సాయాన్నందించినట్లు సమాచారమందింది. 1685 లో బీజపూర్‌మీద దండెత్తాడు

ఔరంగజేబు. గోలకొండ సుల్తాన్ అబుల్ హసన్ తానీషా బీజాపూర్‌కి ఎటువంటి సాయాన్నీ చెయ్యకూడదని మొగలు చక్రవర్తి ఆజ్ఞాపించాడు. కానీ బీజాపూర్‌కి సాయం చేస్తానని తానీషా అనడంతో మండిపోయిన మొగలు చక్రవర్తి గోలకొండ ముట్టడికి సైన్యాన్ని పంపాడు.

మొగలులతో ఎప్పటికైనా గొడవలు తప్పవనే వూహతోనే 1679 లో కొండపల్లి కోటను బాగుచేయించాడు తానీషా. బ్రిటీష్‌వాళ్ళ దగ్గరనుంచి తుపాకిమందు, సీసం సేకరించాడు. కర్నాటక పాలనని పటిష్టం చేసాడు. అక్కన్న అంతరంగిక వ్యవహారాల్ని, మాదన్న విదేశీ వ్యవహారాల్ని చురుగ్గా చూసుకోసాగారు. 1685ల నాటికి గోలకొండ బలమైన రాజ్యంగా రూపొందింది.

అందుకనే మొగలుసైన్యం దండెత్తి వస్తున్నా తానీషా భయపడలేదు.

మాల్కేడ్ దగ్గర హోరాహోరీగా జరిగిన యుద్ధంలో భీకరంగా పోరాడినా కుతుబ్‌షా సైన్యాలు శత్రుధాటికి నిలబడలేకపోయాయి. వెనక్కి తిరిగి రాజధాని దారిపట్టాయి. మొగలు సైన్యాలు యుద్ధభేరులు మ్రోగిస్తూ కుతుబ్‌షా సైన్యాన్ని తరుముతూ గగన్‌పహాడ్ వరకు వచ్చాయి.

గోషామహల్ ప్రాంతంలో మొగలు సేనలు మోహరించివున్నప్పుడు మాల్కేడ్ దగ్గర కుతుబ్‌షా సైన్యాలు ఓడిపోవడానికి కారకుడైన గోలకొండ సర్‌లష్కర్ ఖలీలుల్లాఖాన్ వచ్చి వీళ్ళ పంచన చేరాడు.

కోటలోకి వెళ్ళకుండా బయట ఎక్కడైనా వుంటే మొగలుల్ని తిరిగి దెబ్బతీయవచ్చన్న మాదన్న సలహాని తానీషా చెవుల కెక్కనియ్యలేదు కొందరు.

కుతుబ్‌షా గోలకొండ కోటలో తలదాచుకున్నాడు. హైద్రాబాద్ నగరంలో మొగలు సైన్యాలు దోపిడీలు ప్రారంభించాయి. పట్టణరక్షణ పూర్తిగా దెబ్బతింది. చాలామంది ప్రజలు పట్టణాన్ని వీడి చుట్టుప్రక్కల పల్లెలకు వెళ్ళడం ప్రారంభించారు. కొంతమంది తమ వస్తువుల్ని ఆస్తుల్ని హైదరాబాద్‌లోనే విడిచి గోలకొండవైపు పరుగెత్తారు.

మొ అజ్జం రాకుమారుడుకి పరిస్థితులు తెలిసి, దోపిడీదారుల్ని అణచ డానికి సైనికుల్ని పెట్టాడు. ఈ సైనికులు అల్లర్ల నణచడానికి బదులు తామే మరిన్ని అల్లర్లు చేయసాగారు. ఈ అల్లర్లు క్రమంగా సామ్రాజ్యమంతటా వ్యాపిం చాయి. చాలామందికీ-ఆఖరికి తానీషా మేనల్లుడు, స్నేహితులులాంటివారు కూడా మొగలు చక్రవర్తిని ఆశ్రయించక తప్పలేదు.

ఇటువంటి పరిస్థితుల్లో తానేషరతులకైనా తలవంచుతానని తానీషా మొ అజ్జంకు కబురు పంపించాడు బకాయిని చెల్లించడంతోపాటు, సంవత్సరానికి రెండు లక్షల హొన్నుల కప్పాన్ని కడతానని, అక్కన్న మాదన్నలని పదవుల నుంచి తొలగిస్తానని, మాల్కేడ్, సేడం మండలాల్ని మొగలులకు అప్పగిస్తా నని తానీషా అనడంతో చక్రవర్తి సంధి కంగీకరించాడు.

మొ అజ్జం కొన్నాళ్ళు హైద్రాబాద్‌లో వుండి రావలసినవన్నీ రాబట్టుకుని కోహీరు వెళ్ళాడు. అకన్న మాదన్నలను తొలగించడం తప్ప మిగతా సంధి షరతులన్నీ పాటించబడ్డాయి.

కంచెర్ల గోపన్న మాదన్న మహామంత్రి మేనల్లుడు. నేలకొండపల్లి నివాసి. గోపన్నను భద్రాచలప్రాంత తహసీల్దారుగా నియమించాడు. రామ భక్తుడైన గోపన్న ఆ ప్రాంతంలో కిస్తుని వసూలుచేసి సుల్తాన్‌కి జమ కట్టడానికి బదులు ఆ సొమ్ముతో భద్రాచలంలోని రామాలయానికి మరమ్మత్తులు చేయించి, విగ్రహాలకు ఆభరణాలు చేయించాడు.

తానీషాకు ఈ విషయం తెలిసి గోపన్నను గోలకొండలోచెరలో వుంచాడు.

అక్కడే గోపన్న శ్రీరాముని వేడుకుంటూ, తన దీనావస్థను విన్నవించు కుంటూ ప్రార్థనా రూపక కీర్తనలని ఆలపించాడు. శ్రీరామునికి దయకలగక పోవడంతో దూషిస్తూ కూడా కీర్తనలని పాడాడు.

అప్పుడు శ్రీరాముడు లక్ష్మణ సహితుడై మారువేషంలో వచ్చి గోపన్న వాడిన సొమ్మును తానీషాకి జమకట్టాడు. తానీషా గోపన్నను విడుదల చేసాడు.

రామదాసుగా ప్రసిద్ధికెక్కిన గోపన్నకు భద్రాద్రి రామాలయంలో పూజాదికాలు చేయడానికి అగ్రహారాన్ని కూడా ఇచ్చాడు.

ఇలా తానీషా కాలంలో కంచర్ల గోపన్న పాడిన కీర్తనలు, పద్యాలు ఆంధ్రదేశమంతటా నేటికీ ప్రచారంలో వున్నాయి. గోపన్న భద్రాద్రి రామన్నపై దాశరథి శతకము, వేలకొలదీ కీర్తనలనూ రచించి రామదాసుగా కీర్తి వహించాడు.

మాదన్న అంటే ఇష్టంలేనివాళ్ళు మాదన్న మేనల్లుడు గోపన్న ప్రభుత్వ నిధుల్ని దుర్వినియోగం చేసాడంటూ దుమారం లేపడంతో విధిలేక గోవన్నను చెరలో వుంచినా తర్వాత మాదన్న మీద మమకారంతోనే ఆతడిని తానీషా విడిపించి, మతసామరస్యానికి కృషి చేసాడనే వాదనా వుంది.

తానీషా గురువైన షారాజు కుమారుడు షాఅక్బరు రంగశాయి రాసిన అలంకార శాస్త్రంమీది తెలుగు గ్రంథమైన 'శృంగార మంజరి'ని సంస్కృతంలోకి అనువదించాడు. ఈ కాలంలో ముస్లిమ్‌లు కొందరు తెలుగు, సంస్కృత భాషల్ని చక్కగా చదివారు. అలాగే ఈ కాలంలో హిందువులు కొందరు ముస్లిమ్ దుస్తుల్ని ధరిస్తూ, అరబిక్, పర్షియన్, ఉర్దూ భాషలని చక్కగా నభ్యసించి ముస్లిమ్ సాహితీవేత్తలతో చర్చలు జరుపుతుండేవారు. ఇలా ఈ కాలంలో సాహితీపరులు అన్ని భాషల్నీ అభ్యసిస్తుండేవారు. తానీషా ఉర్దూలో స్వయంగా కవితల్లాడు.

సాహిత్యంతో పాటు నృత్యకళనీ ఈయన బాగా ఆదరించాడు. కళాభివృద్ధికోసం కూచిపూడి అగ్రహారాన్ని దానం చేసినవాడు తానీషాయే. భద్రాద్రి రామాలయానికి భద్రచలమే కాకుండా శంకరగిరి పాల్వంచ గ్రామాలను, కృష్ణాతీరంలోని మల్లేశ్వరస్వామి ఆలయానికి భోగాపురం, చెరుకూరు, వీరన్న పట్టాలను దానం చేసాడు.

తానీషా ప్రియురాండ్రు సరుమ, జానేసాహెబ అనేవాళ్ళు అక్కన్న మాదన్నలని హతమార్చే కుట్రలో ప్రధాన పాత్ర వహించారు. షేక్ మిన్హాజ్ నాయకుడు.

ఒకరోజు తానీషాని దర్శించుకుని తిరిగి వెళ్తున్నారు అక్కన్న మాదన్నలు. హఠాత్తుగా వీళ్ళమీదపడి దాడిచేసి జంషీద్, అతని అనుచరులు కత్తులతో అక్కన్న మాదన్న తలల్ని నరికివేశారు. ఆ తర్వాత మందిరాల్ని ధ్వంసం చేసి హిందువులను చంపుతూ దౌర్జన్యకాండ జరిపారు. అంతఃపురవాసులు అక్కన్న మాదన్నల శిరస్సుల్ని హైద్రాబాద్ వీధుల్లో ఏనుగులతో తొక్కించి, మొ అజ్జం రాకుమారుడికి పంపారు. అతను వాటిని చక్రవర్తికి పంపాడు.

అక్కన్న మాదన్నల మరణంతో మొగలు చక్రవర్తికి నూతనోత్సాహం వచ్చింది. తానీషా విరోధులు గోలకొండని ముట్టడించడానికి చక్రవర్తిని ప్రోత్సహించారు.

1686 డిసెంబర్‌లో యుద్ధం ప్రారంభమైంది. మొగలు సేనలు గోలకొండ కోటని ముట్టడించడానికి చుట్టుముట్టాయి. ఇరుప్రక్కలా వేలకొలది సైన్యమంతరించింది.

గోలకొండ కోట ప్రాకారం బురుజులమీద నిల్చుని ఫిరంగుల్ని పేలుస్తూ, కుతుబ్‌షా సైన్యాలు అగ్నివర్షం కురిపించసాగాయి. మొగలు సైన్యం హిమాయత్ సాగర్ ప్రాంతంలో నిలిచి వుంది. ఖలీజ్‌ఖాన్ శవాన్ని ఆ ప్రాంతంలోనే ఖననం చేయడంవల్ల హిమాయత్‌సాగర్ కట్టకింద నేటికీ ఖలీజ్‌ఖాన్ బారాదరి వుంది.

కుతుబ్‌షా అంటే రాకుమారుడు షా ఆలంకి అభిమానం. అందుకని సంధి కంగీకరించమని విన్నపాన్ని చక్రవర్తికి పంపించాడు. ఈ విషయం నచ్చని ఔరంగజేబు చక్రవర్తి కుమారుని, కోడలుని కూడా బంధించి చెరసాలలో పెట్టించాడు. ఫిరోజ్ జంగ్‌ను సైన్యాధ్యక్షుడిగా నియమించి, గోలకొండ కోటని వశపరచుకొమ్మని సైన్యాన్ని పంపాడు మొగలు చక్రవర్తి.

16-5-1687 రాత్రి సిబ్బంది కునుకులో వున్నపుడు ఫిరోజ్‌జంగ్ నేతృత్వంలో కొందరు మొగలు సైనికులు పగ్గాలు విసిరి, కోట నెక్కడానికి ప్రయత్నించారు. ఇంతలో హఠాత్తుగా ఒక కుక్క మొరిగింది.

కుతుబ్‌షా సైనికులు మేల్కొన్నారు. అవతలకు వెళ్ళి మొగలుల ప్రయత్నాలను చెడగొట్టి దూరంగా తరిమారు.

ఆ తర్వాత తానీషా కృతజ్ఞతతో ఆ కుక్క మెడలో బంగారు గొలుసుని వేసి, దానికి 'సెతబాకా' అనే బిరుదునీ ఇచ్చాడు. ఫిరోజ్ జంగ్ నవమానించ డానికే తానీషా కుక్కకి బిరుదు నిచ్చాడు.

డిసెంబర్ చివరి వారంలో ప్రారంభమైన ఈ యుద్ధం అయిదు నెలలపాటు నడిచింది.

ఈ లోపల శివాజీ కుమారుడు శంభాజీ గొలకొండకి సాయం చెయ్యాలనే వుద్దేశ్యంతో మొగలు రాజ్యంలోని పంటల్ని నాశనం చేసాడు. ఆహార పదార్థాలు గోలకొండ కోటదగ్గర వేచివున్న సైన్యానికందకుండా చేసాడు.

జూన్ నెల రావడంతో వర్షాలు ప్రారంభమయ్యాయి. రాకపోకలకి అంతరాయం కలిగింది. గోలకొండ కోట దగ్గర ముట్టడికి ఎదురు చూస్తున్న సైన్యానికి ఆహార పదార్థాల కరువు ఏర్పడింది. గుడారాలు కుప్ప కూలాయి. ఫిరంగులు నెమ్మెక్కాయి.

దీన్ని చక్కటి అవకాశంగా భావించి గోలకొండ సైన్యం వీళ్ళని చుట్టుముట్టింది. వందలాది మొగలు సైనికుల్ని నేలకూల్చి గోలకొండ సైన్యం విజయ దుందుభిని మ్రోగించింది.

కష్టపీడని మొగలు చక్రవర్తిని తానీషా క్షమాపణ కోరాడు. "కోట స్వాధీనమవ్వగానే మీరు మరెవరికో దీన్నప్పగించాలి. నాకే అప్పగించామను కోండి. ఈ రాజ్యము ఇప్పటికే ఎంతో నష్టపోయింది. నా ప్రజల మీద నా కన్నా ఎక్కువ అభిమాన మింకెవరికీ వుండదు. నేను ధనాన్ని సమర్పిస్తాను" అని తానీషా, ఔరంగజేబుకి వర్తమానం ద్వారా విన్నవించుకున్నాడు.

ఔరంగజేబు వినిపించుకోలేదు.

సేనానుల్ని పిలిచి "తానీషాని బంధించి తెండి, వీలుకాకపోతే అతని శిరస్సునైనా పట్టుకురండి" అని ఆజ్ఞాపించాడు.

సేనానులు గొప్ప వ్యూహాల్ని పన్ని కోటను ముట్టడించటానికి ప్రయత్నించసాగారు. కోట గోడ రంధ్రాలలో తుపాకి మందుకూర్చి పేల్చారు. కోట గోడలలోని రాళ్ళులేచి ముందున్న మొగలు సైనికుల్ని కొట్టుకోసాగాయి. ఇలా రాళ్ళు తగలడంవల్ల 1100 మంది మొగలు సైనికులు మరణించారు. మరికొందరి కంఠాలు కాళ్ళూ చేతులు తెగాయి. కోట బయటనుండి యుద్ధం చేస్తుంటే కుతుబ్ షాహీల ఫిరంగుల దాడికి తట్టుకోలేక మొగలాయీలు కుతుబ్‌షాహీ టూంబ్స్ వెనుక దాగి కోటమీద దాడి జరిపారు. అలాచేస్తే గోలకొండవాసులకు టూంబ్స్ ముఖ్యం కాబట్టి తమమీద తిరుగుదాడి చేయరని వారి వ్యూహం

కుతుబ్‌షా సైన్యం రజాక్ లారీ సారథ్యంలో ముందుకు దూకి మొగలులంతకుముందు ఆక్రమించుకున్న కందకాల్ని తిరిగి ఆక్రమించుకోసాగింది. ఔరంగజేబు స్వయంగా యుద్ధం జరుగుతున్న చోటికి వచ్చి మొగలు సైనికుల్ని వుత్సాహపరచసాగాడు. గోలకొండ సైనికులు విజయమో వీర స్వర్గమో నన్నట్లు వాళ్ళని వెనక్కి కొట్టసాగారు.

10-7-1687 న ఆజం రాకుమారుడు, రుహుల్లాఖాన్‌లు గొప్ప సైన్యంతో వచ్చి గోలకొండని ముట్టడించాడు.

యుద్ధం తీవ్రతరమైంది.

వర్షాలు కురుస్తూనేవున్నాయి. ఎక్కడ చూసినా కాలువల్లో బురదనీటిలో మొగలు సైనికుల శవాలే! మిగిలిన వాళ్ళలో కొందరు గోలకొండ సేనానినాశ్రయించారు. ఇంకొందరు కుతుబ్‌షా సైన్యంలో చేరిపోయారు.

ఆజంరాజుని సర్వసైన్యాధ్యక్షుడుగా మొగలు చక్రవర్తి ప్రకటించాడు.

ఇటువంటి సమయంలో కోటకన్నా ముందు మిగతా గోలకొండ ప్రాంతాల్ని ముట్టడిస్తే బాగుంటుందనే వుద్దేశంతో హైద్రాబాద్ నగరాన్ని

ఆక్రమించి, దాని పేరుని 'దారుల్ జిహాద్' అని మార్చాడు. అన్ని మసీదుల లోను మొగలు చక్రవర్తి విజయానికి ప్రార్థనలు చేయించాడు.

మొగలాయీలు మొట్టమొదట హైద్రాబాద్‌లోకి ప్రవేశించిన ప్రాంతాన్ని 'మొగల్పుర' అంటారు.

మొగలులు హైద్రాబాద్‌లోనే విచ్చలవిడిగా తిరగగలిగారుగాని గోల్ కొండ కోటలోకి అడుగు పెట్టలేకపోయారు. ఎన్నో నెలలు అలా అవకాశం కోసం ఎదురుచూస్తూ గడిపారు.

అబ్దుల్ రజాక్ లారీ వీరత్వంవల్ల మొగలులు గోలకొండ కోటలోకి అసలు ప్రవేశించలేకపోయారు. కానీ అబ్దుల్లా ఖాన్ అనే దేశద్రోహి మొగలులతో కుమ్మక్కై 1687 వ సంవత్సరంలో ఓ కాళరాత్రి మూడు గంటల సమయంలో గోలకొండ కోట తలుపులు, ఫతేదర్వాజా తెరిచాడు.

మొగలులు లోపలికి దూసుకొచ్చారు. ఎంతో మంది గోలకొండ సైనికులు వాళ్ళ నెదిరించి వీర మరణాన్ని పొందారు. అబ్దుల్లాఖాన్‌లారీ కత్తి డాలు ధరించి, గుర్రాన్నెక్కి, కేవలం పన్నెండు మంది అనుయాయులతో శత్రువుల నెదుర్కో సాగాడు. ఎంతో మంది శత్రువుల్ని యమపురికి పంపాడు. అతనికి ముఖం మీద ఎన్నో కత్తి గాయాలయ్యాయి. అయినా వెనుదిరగలేదు. అతదెక్కిన అశ్వానికి అసంఖ్యాక గాయాలయ్యాయి. ఆఖరికతను ఆ గుర్రం మీదే పడిపోయాడు. అతడిని అశ్వం నగీనాబాగుకు తీసుకుపోయింది. అక్కడ ఓ చెట్టు క్రింద విశ్రాంతి తీసుకుంటున్న అతనిని అనుచరులు ఇంటికి తీసుకెళ్ళారు. గాయాలకి కట్లు కట్టించారు.

మొగలు సైన్యం కోటలోకి చొచ్చుకుని వచ్చేసరికి తానీషా గానం వింటున్నాడు. విషయం తెలిసి రాజోచిత వస్త్రధారణ చేసి దర్బారుకు వచ్చాడు. మొగలు సేనానులాతనిని బంధించడానికి వస్తే తానీషా భోజనం వడ్డించమని పనివాళ్ళకు చెప్పాడు. వాళ్ళు ఆ ఏర్పాట్లు చేసారు.

తనని బంధించడానికి వచ్చిన వాళ్ళకి నమస్కరించి భోజనానికి రమ్మని ఆహ్వానించాడు తానీషా.

"ఈ సమయంలో భోజనానికి ఆహ్వానమా?" అని ఆశ్చర్యపోతున్న వాళ్ళతో "అన్నీ దైవేచ్ఛ ప్రకారమే జరుగుతాయి. భగవంతుడు రాజుగా చెయ్యగలడు, భిక్షువుగా మార్చగలడు. పధ్నాలుగు సంవత్సరాలు ఫకీరుగా జీవితం గడిపాను. తర్వాత రాజయ్యాను. తిరిగి ఫకీరు నవుతున్నాను. ఇప్పుడీ రాజ్యము భగవద్భక్తుడైన ఆలంగీరు చక్రవర్తి పరమవుతోంది. అంతే!" అన్నాడు తానీషా.

మొగలు సైన్యాలతో బయటికొస్తూ - ఫతేదర్వాజా బయటికొచ్చిన తర్వాత హజరత్ సమాధి వైపు తిరిగి నమస్కరించి, "హజ్రత్ ఇంతకు ముందు కిరీటాన్ని నా తల మీదుంచాడు. ఇప్పుడితరులకు ఈ కిరీటాన్నియ్యదల్చాడు" అన్నాడు తానీషా.

అబ్దుల్ రజాక్‌లారీ గొప్ప రాజభక్తుడు. సాటి సేనానులెందరో ఔరంగజేబు నాశ్రయించినా, ఇతను మొగలు సైనికులతో ప్రాణాలకు తెగించి భీకరంగా పోరాడాడు. ఆరువేల సవారులు ఆరువేల మున్సబు ఔరంగజేబు ఇస్తానన్నా లారీ తిరస్కరించాడు. ఔరంగజేబు చక్రవర్తి పంపించిన ఫర్మానాను చింపేసి "యుద్ధంముట్టడి సర్వనాశనానికి దారితీస్తాయి. బ్రతికివున్నంత కాలం యుద్ధం చేస్తాను. రెండు, మూడు వారాల్లో ఈ లోకాన్ని విడిచిపెడ్తాను" అన్నాడు.

గాయపడిన రజాక్‌లారీకి చికిత్స చేయడానికి యునాని హిందుస్థానీ వైద్యుల్ని ఔరంగజేబు నియమించాడు. లారీ శిరస్సుకి డెబ్బయ్ గాయాలయ్యాయి. పదమూడు రోజులు చికిత్స పొందిన తర్వాత హీనస్వరంతో మాట్లాడగలిగాడు.

"నీ తప్పులన్నీ మన్నించాం. నీకు, నీ కుమారులకు తగిన మున్సబులను ప్రసాదిస్తాను" అంటూ చక్రవర్తి రజాక్‌లారీకి వర్తమానాన్ని పంపాడు.

"నా స్థితి దీనంగా వుంది. నేను బ్రతికినా వుద్యోగం నిర్వహణకు అనర్హుణ్ణి. ఇంతవరకూ తానీషా ఉప్పుతిని బ్రతికాను. కాబట్టి చక్రవర్తి కొలువులో చేరడానికి నా మనసంగీకరించడంలేదు" అని జవాబు పంపించాడు రజాక్‌లారీ, చక్రవర్తికి.

చక్రవర్తికి కోపం వచ్చింది. అయినా తమాయించుకుని రజాక్‌లారీకి కాస్త స్వస్థత చేకూరిన తర్వాత మళ్ళీ కబురు చేశాడు.

అబ్దుల్ రజాక్‌లారీ మళ్ళీ నిరాకరించాడు. చక్రవర్తి అతడిని బంధించి తెమ్మని ఆజ్ఞాపించబోతే ఫిరోజ్‌జంగ్ నచ్చచెప్పి బంధించకుండా చూశాడు. సంవత్సరం తర్వాత రజాక్‌లారీ చక్రవర్తి అనుగ్రహించిన మున్సబు స్వీకరించడాని కంగీకరించాడు. వృద్ధాప్యంలో మక్కాకు వెళ్ళాడు.

తానీషాను దౌలతాబాదు చెరలో వుంచారు. పద్నాలుగు సంవత్సరాలు అక్కడేవున్న తర్వాత చెడిపోయిన ధాన్యంతో చేసిన ఆహారం పెడుతుండడంతో ముట్టక నిరాహారదీక్ష బూనిన తానీషా ఆఖరికి డిసెంబ్రీతో 1700 లో మరణించాడు. ఖులదాబాదులో ఈయన సమాధి వుంది.

తానీషాకు నల్గురు కుమార్తెలు. పెద్ద కుమార్తె వివాహం చేసుకోక తండ్రితోపాటు చెరసాలలోనే వుంది. మిగిలిన ముగ్గురు కుమార్తెలు వివాహం చేసుకున్నారు. తానీషా చెరలో వున్నప్పుడు ఏకాంతవాసంలో కుమారుడు పుట్టాడు. అతని మరణం కర్నాటకలో జరిగింది. అందుకని గోలకొండ కుతుబ్‌షాహి సమాధులలో తానీషా సమాధి అసంపూర్తిగా వుండిపోయింది.

తానీషా కాలంలోనే రామదాసు చెర - దాశరథీ శతకం రచించబడడం జరిగాయి. భక్తి ఉద్యమం, చారిత్రక ఉద్యమం, అచ్చతెగు ఉద్యమంలాంటి ఉద్యమాలు విజృంభించింది గోలకొండ రాజుల కాలంలోనే!

నృత్య ప్రధానమైన పద సాహిత్యం - అన్నమాచార్యులు, క్షేత్రయ్య, రామదాసు కీర్తనలు; గేయ ప్రధానమైన 'సుగ్రీవ విజయం' లాంటి యక్షగానాలు; దాశరథీ శతకము, శుకసప్తతి లాంటి శతకవాఙ్మయం కులీ కుతుబ్‌షా రాజుల కాలంలో ఆవిర్భవించాయి. అంతేకాకుండా కదిరీపతి లాంటి కథా కావ్యాలు; రంగరాయ చరిత్ర, సిద్దేశ్వర చరిత్ర, శ్రీకృష్ణదేవరాయ విజయము లాంటి చారిత్రక కావ్యాలు కుతుబ్‌షాహీల కాలంలో వచ్చాయి.

హిందూ, ముస్లిమ్ సామరస్య పురోగతి ఈ యుగ సాంఘిక పరిణామాల్లో గమనించదగ్గ అంశం. సామరస్య దృష్టి ప్రజల్లో ప్రతిఫలించి పరస్పర అవగాహనకు, సంస్కృతీ సమ్మేళనానికి దోహదం చేసింది. వాస్తవానికి దక్షిణ భారతంలో హిందూ ముస్లిమ్ సామరస్యం ముస్లిం సూఫీ మతగురువుల బోధనలతోనే ప్రారంభమైంది. సూఫీల్లో చిస్టీ శాఖకు చెందిన గురువులు అల్లావుద్దీన్ ఖిల్జీ దండయాత్రలకు పూర్వమే దక్షిణదేశంలో ప్రవేశించి తమ మఠాలు (కంఖాలు) స్థాపించారు. ముస్లిములు, హిందువులు ఉభయులు వీరికి శిష్యులయ్యారు. క్రీ. శ 1294 లో మరణించినట్లు భావిస్తున్న షేక్ బాబా ఫక్రుద్దీన్ పెనుగొండలో కంఖాను నిర్మించాడని తెలుస్తోంది. షేక్ బాబా షర్ఫుద్దీన్, షియాబుద్దీన్ అనే సోదరులు నేటి హైదరాబాద్ సమీపంలోనే స్థిరపడ్డారు. బహమనీ కాలంనాటి సూఫీయోగు లందరిలో బందెనవాజ్ గిసూదరాజ్ ప్రసిద్ధుడు. ఈతడు లౌకిక దృక్పథాన్ని ప్రదర్శించి, మానవులందరూ సోదరులని బోధించాడు.

సూఫీ యోగులందరూ మత సహనాన్ని, హిందూ ముస్లిం సామరస్యాన్ని బోధించారు. ఇది హిందూ ముస్లిం సంప్రదాయాల సమ్మేళనానికి దారితీసింది.

హిందువులవలె ముస్లిములూ సూఫీ యోగులకు సాష్టాంగదండ ప్రమాణం చేసేవారు. మొహరం, రంజాన్ పండగల్లో హిందువులూ పాల్గొనేవారు. తెలుగులో మొహరం పాటలు చాలా వున్నాయి. రంజాన్‌కు ముందురోజు జరిపే షబీరాత్‌లో ముస్లింలు తమ ఇళ్ళను దీపాలతో అలంకరించుకునేవారు. నౌరోజ్ హిందువుల వసంతోత్సవం వంటిదే. వివాహ సమయాల్లో తెరసెల్లాపట్టే ఆచారం హిందువులు, ముస్లింలు ఆచరించేవారు. ముస్లిం నిర్మాణాల్లో పూర్ణకుంభం, లతాపద్మాలు, హంసలు, ఏనుగులు వంటి హిందూశిల్ప సాంప్రదాయాలు ప్రవేశించాయి కంఖాలను హిందువులు, దేవాలయాలను ముస్లింలు సందర్శించేవారు. "తిరుపతికి బోవ తురకదాసరిగాడు" అన్నాడు వేమన.

గోలకొండ విజయం తర్వాత ఔరంగజేబు హైద్రాబాద్‌లో రెండు నెలలుండి రక్షణకన్ని ఏర్పాట్లుచేసాడు. రూహుల్లాఖాన్‌ని తాత్కాలిక గవర్నరుగా నియమించి, సయ్యద్ బహద్దూర్ దిల్‌ఖాన్‌ని సుబేదారుగా నియమించాడు.

మొగలులు కుతుబ్‌షాహీ సుల్తాన్ మీద దండయాత్ర సాగిస్తున్నప్పుడే బెదిరిపోయి, ఆస్తుల్ని వదిలేసి చాలా మంది దక్షిణ కర్ణాటకకి వలస పోయారు.

సరస్సుల్లోనూ, బావుల్లోనూ దూకి అంతఃపుర స్త్రీలు ఆత్మహత్యలు చేసుకున్నారు దాంతో గోలకొండని వశపరచుకున్న మొగలు సైన్యానికి అపారమైన ధనరాసులు కనిపించాయి. ఆ సొమ్ముని, వజ్రాల్ని దోచుకున్నారు. కుతుబ్‌షాహీల కాలంలో అతి వైభవంగా వెలుగొందిన భవనాల్ని పాడుబెట్టారు దాద్‌మహల్‌ని మొగలులు నిర్దాక్షిణ్యంగా కూల్చివేసారు. దాద్ మహల్, గగన్ మహల్, చార్ మహల్ నామ మాత్ర అవశేషాలుగా మిగిలిపోయాయి.

గోలకొండ మొగలాయీల వశంకాగానే వ్యాపారానికి గోలకొండకి వచ్చిన వాళ్ళమీద కుతుబ్‌షాషాహీల కొలువులో వున్నవాళ్ళు, వాళ్ళకి నమ్మకస్తులైన వాళ్ళమీద, మాదన్న తాలూకు వాళ్ళమీద దాడులు జరగడంతో వాళ్ళలో చాలా మంది ఈ ప్రాంతాల్ని విడిచి వెళ్ళిపోయారు.

తర్వాత దేశంలో చాలా ప్రాంతాల్లో కల్లోల్లాలు ప్రారంభమయ్యాయి. అందుక్కారణం అంతఃకలహాలే కాదు - ఫ్రెంచ్, డచ్, ఇంగ్లీష్‌వాళ్ళు నెమ్మది నెమ్మదిగా దేశంలోకి చొచ్చుకురావడం కూడా! ఎవరికివాళ్ళే తామిక్కడ స్థిర నివాసం ఏర్పరచుకోవాలంటే, తామిక్కడ స్థిరనివాసం ఏర్పరచుకోవాలని ఉద్యే మించసాగారు. పైగా మొగలాయిల సుబేదారులు అసఫ్‌జాహీల కాలంలో ప్రొఫెష నల్ సోల్జర్స్ ఎక్కువగా వుండేవారు ఎవరు ఎక్కువ డబ్బిస్తే వాళ్ళవైపు మొగ్గు చూపించేవారు ఔరంగజేబు మరణం తర్వాత మొగలాయీలకు ఢిల్లీమీద పట్టు తగ్గింది. దక్కనులో సుబేదారులు ఎంతోమంది తయారయ్యారు. మొదటి ఆసఫ్‌జా కమ్రుద్దీన్ వచ్చేవరకూ పరిస్థితులలానే వున్నాయి. కుతుబ్‌షాహీల కాలంలా ఆసిఫ్‌జాహీల కాలంలో పరిస్థితులు స్థిమితంగా లేకపోవడంతో కళల మీద, సాహిత్యం మీద ఎక్కువగా దృష్టి కేంద్రీకరించలేకపోయారు. అస్తవ్యస్త పరిస్థితుల్ని చక్కబెట్టుకోవడానికే ఆసఫ్‌జాహీలకి సరిపోయేది. ఆరవ ఆసఫ్‌జాహి కాలంలో రాజ్య సరిహద్దుల్ని బ్రిటిష్‌వాళ్ళు ఖచ్చితంగా నిర్ణయించడంతో కొన్ని సంస్కరణలు తన రాజ్యంలో చేయగలిగాడు. ఏడవ నిజాం గట్టివాడు. ఈయన కాలంలో ఆంగ్లేయుల ప్రమేయం తగ్గింది. ఈయన కాలంలోనే హైద్రాబాద్‌లో చాలా నిర్మాణాలు జరిగాయి. ఆ పరిస్థితుల్ని పరిశీలిద్దాం-నిజామ్ II రాజధానిని ఔరంగాబాద్‌కి మార్చాడు. దాంతో ఈ నగర ప్రాధాన్యత తగ్గిపోయి అభివృద్ధి లేకుండా పోయింది. 1763 లో రెండవ నిజామ్ రాజధానిని తిరిగి ఇక్కడికి మార్చాడు. ఇంతవరకూ హైద్రాబాద్‌కి అంధయుగమేనన్నమాట!

9

క్రీ.శ. 1687 లో గోలకొండ కోట మొగలాయిల వశమైంది. కానీ తెలుగుదేశం మీద మొగలుల ప్రత్యక్షపాలన ముప్పయి ఏడు సంవత్సరాలు మాత్రమే! కుతుబ్‌షాహీల మీద మొగలాయిల ముట్టడిలో ఘాజియొద్దీన్ ఖాన్ ఫిరోజ్ జంగ్ ప్రధానపాత్ర వహించి ఔరంగజేబుకి ఎంతో సాయ మొనర్చాడు. ఈయన కుమారుడే మొదటి అసఫ్‌జా నిజాముల్‌ముల్క్ కమ్రుద్దీన్!

కమ్రుద్దీన్ తల్లిగారి తండ్రి సాదుల్లా షాజహాన్ చక్రవర్తి కొలువులో మంత్రిగా వున్నాడు. ఇస్లామ్ మత మొదటి కాలిఫ్ అబుబాకర్ వంశానికి చెందిన వాడు తండ్రి! ఇలా రెండు ప్రక్కలా మంచి వంశానికి చెందినవాడు కమ్రుద్దీన్.

ఔరంగజేబు మరణంతో మొగలు సామ్రాజ్యపు కేంద్రపట్టు తగ్గింది. దాంతో నామమాత్రంగా మొగలు ఆధిపత్యాన్ని అంగీకరిస్తూ కమ్రుద్దీన్ నిజామ్ పాలనకి శ్రీకారం చుట్టాడు. 1687 లోనే రాజధాని హైదరాబాద్ నుండి ఔరంగా బాద్‌కు మారిపోయింది.

1707 లో ఔరంగజేబు మరణించిన తర్వాత దక్కనులో అరాచకాలు ప్రబలాయి. 1713 లో ఫరుక్ షియర్ చక్రవర్తి అయి ఢిల్లీ పీఠాన్నలంక రించాడు. అతను చిన్‌కిలిచ్‌ఖాన్‌కు నిజాముల్‌ముల్క్ బిరుదునిచ్చి దక్కనుకు రాజప్రతినిధిగా పంపించాడు. ఈతనినే మీర్ కమురుద్దీన్ అని కూడా పిలుస్తుండే వారు - మొదటి అసఫ్‌జా! ఈ దక్కను రాజ్యంలో కుతుబ్‌షాహీలు పాలించిన గోలకొండ రాజ్యంతో సహా ఇంకా కొంత మహారాష్ట్ర, కర్నాటక, తమిళ ప్రాంతాలు కలసి ఆరు దక్కను సూబాలున్నాయి. ఆ ఆరు సుబాలు అప్పటికే ఆయా సుబేదార్ల ఆధీనంలో వున్నాయి. నవాబు నిజాముల్‌ముల్క్ ఔరంగాబాద్ వచ్చి తన పదవిని సుస్థిరం చేసుకునే పనిలో నిమగ్నమయ్యాడు. కానీ ఫరుక్ షియర్ 1717 లో మొదటి అసఫ్‌జాని మళ్ళీ ఢిల్లీకి పిలిపించాడు. దీంతో మహా రాష్ట్రులకు దక్కను మీద తమకుండే అధికారాన్ని బలపరచుకోవడానికి అవ


కాళం కలిగింది. 1719 లో ఫరుక్ షియర్ మరణించాడు. నిజాముల్‌ముల్క్ దక్కను వెళ్ళి అక్కడి పరిస్థితుల్ని చక్కదిద్దాలని నిర్ణయించుకున్నాడు. ఢిల్లీలో మొగలు దర్బారులో వుండడంకన్నా దక్కన్ వెళ్ళి తన ప్రతిభని చూపాలను కున్నాడు. 1724 లో తన సేనలతో ఔరంగాబాదు వచ్చేసాడు. తన ఆశ బయటపడ కుండా, ఢిల్లీతో పూర్తిగా తెగతెంపులు చేసుకోకుండా చాలా జాగ్రత్తగా మసలుకో సాగాడు. 1724 తర్వాత యుద్ధాలు చేసి, మోసగాళ్ళను అంతమొందింపజేసి జాగీర్లని నమ్మకస్థులకిచ్చి, పూర్తి స్వాతంత్ర్యమున్న సుల్తాన్‌లా ప్రవర్తించి తన పాలనని సుస్థిరం చేసుకున్నాడు. ఢిల్లీతో మాత్రం బంధాలు తెంచుకోలేదు. మొగలు చక్రవర్తి హైద్రాబాద్ బాధ్యతల్ని రుహల్లాఖాన్‌కి అప్పగించాడు. అతని దగ్గరనుండి ఆ బాధ్యతల్ని ముబరిజ్ ఖాన్ స్వీకరించాడు. అప్పుడు హైద్రాబాద్ కొంతవరకు తన వాణిజ్య సంపదని తిరిగి పుంజుకుంది. దాంతో చుట్టుప్రక్కల ప్రాంతాలనుండి ప్రజలు హైద్రాబాద్‌కు రావడం ప్రారంభించారు. ఫరుక్ సియర్ అనే మొగలు చక్రవర్తి కాలంలో చుట్టుప్రక్కల ప్రాంతాలనుండి హైద్రాబాద్ రక్షణ కోసం ముబారిజ్ ఖాన్ నగరానికి రక్షణగా చాదర్‌ఘాట్ నుండి దబిర్‌పురా గేటు వరకు ఎగుడు దిగుడు గోడని కట్టించాడు ఆరు మైళ్ళ పొడవున్న ఈ గోడని కట్టించిన వందసంవత్సరాల తర్వాత ఆసఫ్‌జా 2 మర మ్మత్తులు చేయించాడు. అప్పట్లో 14 ద్వారాలు వుండేవి. వాటిలో మూడు ద్వారాలు ఇప్పటికీ వున్నాయి.

అయితే అప్పటి చక్రవర్తిచేత రహస్యంగా ప్రేరేపించబడిన హైద్రా బాద్ సుబేదార్ ముబారిజ్ ఖాన్ నిజామ్‌ముల్ ముల్క్ మీదకి దండెత్తుకు వచ్చాడు. ఔరంగాబాద్ సమీపంలోని షకర్‌ఖేతావద్ద నిజాముల్‌ముల్క్ వాళ్ళ నెదుర్కొని, సైన్యాన్ని చెదరగొట్టి ముబారిజ్ ఖాన్‌ను చంపేసాడు. వాస్తవానికి ఆనాడే నిజాముల్‌ముల్క్‌కి కేంద్రప్రభుత్వం నుండి స్వాతంత్ర్యం లభించింది. ఆసఫ్‌జా పాలనకి పునాది వేయబడింది. అయినా నిజాముల్‌ముల్క్ తాను మొగలుల సుబేదారుననే పత్రాల మీద రాసుకుంటూ వుండేవాడు. ఈ రివాజునే ఆసఫ్‌జా వంశీయులు ఆచరణలో పెడుతూ మొగలు సామ్రాజ్యం పూర్తిగా పతనమయ్యేవరకూ మొగలు సామ్రాజ్య సుబేదారులుగానే వ్యవహరింపబడుతూ వచ్చారు. నిజాం నవాబులు మొగలు, ఫ్రెంచి, ఈస్టిండియా కంపెనీవారి పలుకుబడిలో వుండిపోయారు గాని ఎప్పుడు సర్వంసహాధికారులుగా వుండలేదు.



MOHAMMED QULI QUTUB SHAH





BHAGAMATI

...GYANAGAR


SULTAN QULI QUTUB SHAH



JAMSHEED QULI QUTUB SHAH


IBRAHIM QULI QUTUB SHAH



SULTAN MOHAMMAD QUTUB SHAH


ABDULLA QULI QUTUB SHAH



ABUL HASAN TANASHA



INSIDE TOLI MASJID




TOLI MASJID




JAME MASJID


BADSHA ASHUR KHANA








MORTURY IN TOMBS



CHARMINAR ARCHITECHTURE



THE OLDEST TREE (EXISTING FROM SULTAN QULI PERIOD)



MIRJA MOHAMMAD SAYYEED







SAYYAD MUZAFFER


MADANNA MAHA MANTRI

AKKANNA











NIJAM-UL-MULK (I ASIFJAH)





NIJAM ALI KHAN




NAWAB MIR OSMAN ALI KHAN








MACCA MASJID



I SALARJUNG - MIR TURAB ALI KHAN



II SALARJUNG - MIR LAKE ALI KHAN



విజయానంతరం నిజాముల్‌ముల్క్ ఔరంగాబాద్ నుండి హైద్రాబాదీకి తరలిపోయి. దానిని రాజధానిగా చేసుకుని, ఆసఫ్‌జా బిరుదుతో, దక్కను పరి పాలకుడుగా వుండడానికి చక్రవర్తి మహమ్మద్‌షా అంగీకారం పొందాడు.

షక్కర్‌ఖేడా యుద్ధం తర్వాత తన సుబేదారీ పదవిని సుస్థిరం చేసుకోవ డానికి నిజాముల్‌ముల్క్ దక్కను ప్రాంతాన్నంతా ఒకే ఒక సుబాగా వ్యవస్థీ కరించి, తాను ఢిల్లీ నుండి మాల్వా నుండి తీసుకొని వచ్చిన ఎంతోమంది ముస్లిమ్‌లను హిందువులను ఉద్యోగాల్లో నియమించాడు. అప్పటినుండే దక్కను ప్రభుత్వోద్యోగాలలో ఉత్తర భారతీయుల ప్రవేశం మొదలైంది. అందులోనూ ముస్లిమ్‌ల సంఖ్య అధికంగా వుండేది. ఈ స్థితి నిజాం నవాబులందరి హయాంలో పెరుగుతూవచ్చి, ఏడవ నిజాం కాలంలో తారస్థాయికి చేరుకుంది.

నిజాముల్‌ముల్క్ 1748వ సంవత్సరంలో తన డెబ్బయి ఏడవ ఏట మరణించాడు.

ఈయన అయిదుగురు కుమారులలో ఘాజీ ఉద్దీను పెద్దవాడు. ఇతను తండ్రి ప్రతినిధిగా ఢిల్లీలో మొగల్ ఆస్థానంలో వుంటున్నాడు. రెండవకుమారు డైన నాసిర్‌జంగ్‌కు దక్కనుకు నాయకత్వం వహించడానికి ఆమోదించి మొగల్ చక్రవర్తి నిజాం ఉద్‌దౌలా అనే బిరుదునిచ్చాడు. కానీ ఈతని వార సత్వపు హక్కుని ఆక్షేపిస్తూ, స్వయాన మేనల్లుడైన ముజఫర్‌జంగ్ తానే న్యాయంగా సుబేదారీ పదవికి వారసుడనని ప్రకటించాడు.

నాసిర్‌జంగ్ గొప్పసైన్యాన్ని వెంట తీసుకుని 1750 లో ముజఫర్‌జంగు మీద దండెత్తాడు. ఈయనకు సాయంగా ఆంగ్లేయులు సైనికదళాన్ని పంపారు. ముజఫర్‌జంగ్ ఫ్రెంచి వారినాశ్రయించాడు. ఈ యుద్ధంలో నాసిర్‌జంగ్ విజ యాన్ని సాధించి ముజఫర్‌జంగ్‌ని లొంగతీసుకున్నాడు.

ఆఖరికి ఫ్రెంచి వారి ప్రేరణతో దక్షిణాదికి వచ్చిన నాసిర్‌జంగ్‌ను 1750 డిసెంబర్‌లో పఠాను ప్రభువులలో ఒకడైన కందనోలు నవాబు హిమ్మత్

ఖాన్ హత్యచేసాడు. నాసిర్‌జంగ్ హత్య జరగగానే అతని సోదరులు రాజా రామచంద్రుని దగ్గరకు వెళ్ళి రక్షణ పొందారు. ఫ్రెంచ్ గవర్నరు డూప్లే ఆధ్వర్యంలో పాండిచేరిలో అతివైభవంగా ముజఫర్‌జంగ్‌కు దక్కను సుబేదారీ పట్టం కట్టబడింది. ముజఫర్‌జంగ్ డూప్లేకు అనేక బిరుదులు, గ్రామాలు ఇచ్చాడు. పాండిచేరి పరిసరాల్లోని భూభాగాన్నే కాకుండా తంజావూరు రాష్ట్రంలోని కరైకల్ రేవు పట్టణాన్ని కూడా వాళ్ళకి ధారాదత్తం చేసాడు. తన దర్బార్‌లో మోషే బుస్సీ నాయకత్వంలోని ఒక ఫ్రెంచి దళాన్ని పెట్టుకున్నాడు. పఠానుల్ని కూడా ముజఫర్‌జంగ్ వీలున్నంతవరకూ సత్కరించాలని చూసాడు గాని కడప, కర్నూలు పఠానుల్లో తాము నాసిర్‌జంగ్‌ను చంపి ముజఫర్‌జంగ్‌కి పట్టంకట్టి నందుకు తమకు సరైన పారితోషికం లభించలేదని అసంతృప్తి పెరగసాగింది. పైగా ముజఫర్‌జంగ్ అండతో ఫ్రెంచివాళ్ళు దక్షిణపథంలో పాతుకుపోవడం వాళ్ళకు చిరాకును పెంచింది. అందుకని ముజఫర్‌జంగ్‌ని కూడా మట్టుబెట్టాలని వాళ్ళు నిశ్చయించుకున్నారు.

ఈలోగా ముజఫర్‌జంగ్‌వల్ల తమకేమీ ప్రమాదం లేదని గ్రహించిన నాసిర్‌జంగ్ సోదరులు రాజా రామచంద్రుని దగ్గరనుండి వచ్చి ముజఫర్‌జంగ్‌తో కలసిపోయారు.

1751 ఫిబ్రవరిలో ముజఫర్‌జంగ్ తన దక్కను సూబాకు రాజధాని అయిన ఔరంగాబాదు వెళ్తున్నప్పుడు వెంటవున్న పఠాను సర్దారులు రాయచోటికి సమీపానవున్న దామలచెర్వువద్దవున్న కనుమలలో ముజఫర్‌జంగ్ అధిష్టించి వున్న ఏనుగును హఠాత్తుగా చుట్టుముట్టి బాణవర్షం కురిపించారు. హిమ్మత్ బహదూర్‌ఖాన్ అనే పఠాను వేసిన బాణందెబ్బతో ముజఫర్‌జంగ్ మరణించాడు. అయితే అప్పుడు మరో ఏనుగుమీద వస్తున్న నాసిర్‌జంగ్ రెండోతమ్ముడు నిజాం అలీఖాన్ మెరుపులా విజృంభించి ముజఫర్‌జంగుని చంపిన పఠానుతలను తన ఈటెకు గుచ్చి ఎత్తి చూపించాడు. పఠానులు పారిపోయారు.

ముజఫర్‌జంగ్ కుమారుడు పసివాడు. అందుకని సుబేదారీ పదవి ముజఫర్‌జంగ్ హంతకుణ్ణి పరిమార్చిన తననే వరిస్తుందని భావించాడు నిజాం అలీఖాన్. కానీ బుస్సీ, నాసిర్‌జంగ్ మొదటి తమ్ముడైన సలాబతుజంగును దక్కను సుబే

దారు చేసాడు. ఈ కారణంవల్ల నిజాం అలీఖాన్ ఫ్రెంచ్ వారంటే ఎప్పుడూ ద్వేషభావంతో వుండేవాడు. దక్కనులో పెరుగుతున్న ఫ్రెంచ్ ప్రాబల్యం అతనికి, అతని అనుయాయులకు కంటగింపుగా వుండేవి.

సలాబత్‌జంగ్ సుబేదారైన వెంటనే తన పదవికి ఎక్కడ ముప్పు వాటిల్ల జేస్తారోననే భయంతో తమ్ములందరినీ బందీలుగా చేసాడు. అదే ప్రయాణంలో హైద్రాబాద్ వచ్చి, గోలకొండ ఖిల్లాలోని ఖజనానుండి ధనాన్ని తీసుకుని అప్పటి దక్కను రాజధానైన ఔరంగాబాదు చేరుకున్నాడు. దీంతో అతనిమీద బుస్సీ పలుకుబడి విపరీతంగా హెచ్చింది. సలాబత్‌జంగ్ నిజామవ్వటానికి పీష్వా వప్పుకోలేదు. 1782 మే నెలలో ఘాజీవుద్దీన్ ఒక మహారాష్ట్ర సైన్యరక్షణ కింద ఢిల్లీ నుండి బయల్దేరాడు. సహజ రాజనీతి చాతుర్యంగల బుస్సీ మహారాష్ట్రులకు లంచమిచ్చి, పీష్వా బాజీరావుతో సలాబత్‌జంగ్‌కి సఖ్యమొనర్చాడు. ఇంతలో ఘాజీవుద్దీన్ విషప్రయోగంతో మరణించాడు. సలాబత్‌జంగ్‌కు నిజాం పదవి స్థిరమయింది. ఫ్రెంచి సైన్యాల పోషణకయ్యే ఖర్చుకోసం ఉత్తర సర్కారు ప్రాంతమంతా బుస్సీకి కౌలుకియబడింది.

1750 లో రాజప్రాసాదం చోమహల్లాని సలాబత్‌జంగ్ కట్టించాడు. ఇది టెహ్రాన్‌లోని పర్షియా రాజప్రాసాదాన్ని పోలివుంది. ఇదికాక ఆసఫ్‌జాహీలు ఖిల్వాల్ ముబారక్, రంగమహల్, రోషన్ బంగ్లాను కూడా కట్టించాడు.

సలాబత్‌జంగ్ మంత్రి తన ప్రభువు మీద ఫ్రెంచి ఆధిపత్యాన్ని తొలగించడానికి 1752 లో మరో మారు ప్రయత్నించాడు. ఈ ప్రయత్నం అతని పతనానికే కారణమైంది. బుస్సీ హైదరాబాద్ పట్టుకుని, దానిలో నిజాం నివాస స్థానమైన చౌమొహల్లా నగరులో స్థావరం ఏర్పరచుకొన్నాడు. అప్పుడు ఆంగ్లేయులు తమ దగ్గర నుండి సిరాజుద్దవులా పట్టుకొన్న కలకత్తా నగరాన్ని తిరిగి ఆక్రమించుకొనే ప్రయత్నాలలో వుండడంవల్ల సలాబత్‌జంగ్‌కు సాయం రావడానికి కుదరలేదు. సలాబత్‌జంగ్, అతని మంత్రి ప్రయత్నించినా బుస్సీని హైద్రాబాద్ నుండి కదల్చలేకపోయారు. ఆఖరికి తప్పనిసరి పరిస్థితుల్లో అతనితో సంధి చేసుకున్నారు.

1756కి ముందే యూరపులో సప్తవర్ష సంగ్రామం మొదలైంది. దానిని ఆసరాగా చేసుకుని సర్కారు ప్రాంతాలలో వున్న ఆంగ్లేయుల కర్మాగారాల్ని బుస్సీ స్వాధీనపరచుకున్నాడు. 1758 లో అప్పటి ఫ్రెంచ్ గవర్నర్ లాసీ, బుస్సీని పుదుచ్చేరికి పిలిపించాడు. ఆ సంవత్సరమే అక్టోబరు నెలలో కర్నల్ ఫోర్డ్ బెంగాల్ నుండి విశాఖపట్టణం వచ్చి రాజమహేంద్రవరానికి సమీపానవున్న కొండూరి వద్ద జరిగిన యుద్ధంలో ఫ్రెంచ్ వారిని పరాజితుల్ని చేసాడు. ఆ మరుసటి సంవత్సరం ఫోర్ట్ మచిలీపట్టణాన్ని కూడా స్వాధీనపరచుకుని సలాబత్ జంగ్‌తో సంధి చేసుకున్నాడు. ఆ సంధి మూలంగా సలాబత్‌జంగ్ గుంటూరు తప్ప తక్కిన సర్కారులన్నీ ఆంగ్లేయుల కిచ్చేసాడు. 1765 లో ఢిల్లీ పాదుషా షా ఆలమ్, క్లయివ్‌తో చేసుకున్న ఒడంబడికలో ఉత్తర సర్కారులను ఆంగ్లేయులకు స్థిరపరిచాడు.

ఈలోగా మహారాష్ట్రులతో యుద్ధం వచ్చే ప్రమాదం ఏర్పడడంతో సలాబత్‌జంగ్ తన సోదరుల్ని విడిపించి, యుద్ధ తంత్రాలలో ఆరితేరిన నిజాం ఆలీఖాన్‌ను బీరారు సుబేదారుగా నియమించాడు. నిజాం ఆలీఖాన్ 1760 లో మహారాష్ట్రులతో జరిగిన యుద్ధంలో ఓడిపోయిన వెనక్కు వచ్చిన తర్వాత 1761 లో సలాబత్‌జంగ్‌ను పదవీభ్రష్టుణ్ణి చేసి రెండవ ఆసఫ్‌జా బిరుదుతో తానే దక్కను సుబేదారయ్యాడు. మళ్ళీ మహారాష్ట్రులతో యుద్ధానికి దిగాడు. ఈ యుద్ధం 1763 వరకు సాగింది. అయితే నిజాం ఆలీఖాన్ ఎప్పుడూ సంపూర్ణ విజయాన్ని సాధించలేకపోయాడు. మొదట్లో జయం కలుగుతుందనే ఆశ కనిపించి, చివరిలో ఓటమి సిద్ధించేది. 1765, 1766 లో కూడా మహారాష్ట్రులతో నిజాం ఆలీఖాన్ యుద్ధాలు చేసాడు. 1766 లో ఆంగ్లేయులతో ఒక ఒడంబడిక చేసుకున్నాడు. దీని ప్రకారం కోరినప్పుడు నిజాంకి సహకరించడానికి ఆంగ్లేయులు కొంత సైన్యాన్ని ఎల్లప్పుడూ సిద్ధంగా వుంచుతారు. సైన్యం నిజాంకి అక్కరలేని సంవత్సరంలో సంవత్సరానికి తొమ్మిది లక్షలు కప్పం చెల్లించాలి. 1768 లో జరిగిన మరో సంధితో ఈ కప్పం ఏడు లక్షలకు తగ్గింది. గుంటూరు సర్కారును నిజాం సోదరుడు బసాలత్‌జంగ్ అనుభవించసాగాడు. గుంటూరు జిల్లాలో ఫ్రెంచి వాళ్ళని పోగు చేస్తున్నాడని బసాలత్ నుండి గుంటూరును మదరాసు ప్రభుత్వం వరశపరచుకోవడం నిజాంకు కోపాన్ని తెప్పించింది. గవర్నర్ జనరల్ వారన్‌హేస్టింగ్స్ గుంటూరును మరల బసాలత్‌జంగ్ కిప్పిం

చాడు. ఈ చర్యతో నిజాంకు ఇంగ్లీష్ వారంటే వైషమ్యం కలిగింది. వారన్ హేస్టింగ్స్ నిజాం ఆస్థానంలో బ్రిటిష్ రెసిడెంట్‌ని స్థాపించాడు. 1780 లో బుస్సీ ఇండియాకి తిరిగివచ్చేనాటికే పరిస్థితి ఫ్రెంచ్‌వాళ్ళ చెయ్యి దాటింది. అంతా ఆంగ్లేయుల ఆధిక్యమే ! 1790 లో కుదుర్చుకున్న వప్పందం ప్రకారం టిప్పు సుల్తాన్‌తో ఇంగ్లీషువారు యుద్ధానికి దిగినప్పుడు నిజాం నవాబు పూర్తి సహకారాన్నందించాలి.

1782 లో బసాలత్ మరణించినా 1788 వరకు నిజాం గుంటూరును ఆంగ్లేయులకు అప్పగించలేదు. ఆ తర్వాత దానిని ఇచ్చివేశాడు.

1790 లో చేసుకున్న సంధి ప్రకారం బ్రిటిష్ సేనానుల కింద రెండు పటాలాల్ని ప్రభుత్వము నిజాంకి సాయంగా వుంచుతుంది. ఆ పటాలాల జీత ఒత్తాలను నిజామే భరించాలి కానీ ఆ పటాలను కంపెనీవారి మిత్రులతో యుద్ధాలు చేయడానికి వాడరాదు.

1794 లో పీష్వా బాకీ పన్నులను చెల్లించమని నిజాం వత్తిడి చేసాడు. నిజాం ఆంగ్లేయుల సాయంతో 1796 లో ఖుర్‌దావద్ద చేసిన యుద్ధంలో ఓడిపోవడంతో తనకి సాయం కోసం వుంచిన ఆంగ్లేయ పటాలాల్ని రెంటిని తొలగించి రేమండ్ అనే ఫ్రెంచ్ సేనాని సాయంతో తన సైన్యాన్ని బలపరచుకున్నాడు. రేమండ్ నెలకొల్పిన తుపాకుల కర్మాగారం అవశేషాలు హైద్రాబాద్‌లో గన్‌ఫౌండ్రీ దగ్గర నేటికీ కనిపిస్తాయి. బుస్సీలాగా రేమండ్ కూడా హైద్రాబాద్ మీద కొన్ని ఏళ్ళపాటు తన ప్రభావాన్ని చూపించాడు. 1798 లో ఇతను చనిపోవడంతో ఆంగ్లేయులకు అడ్డంకి తప్పింది. హైదాౖబాద్ మలక్‌పేటలో వున్న రేమండ్ సమాధి వద్ద ఇప్పటికీ ప్రతి సంవత్సరం వుత్సవాలు జరుగుతున్నాయి. మూసారాం అనే ఇతని పేరు ఇప్పటికీ ప్రజల స్మరణలో వుంది. అతని పేరన వున్న బాగే 'ముసారాం బాగ్.'

1798 లో వెల్లస్లీ ఇండియాకు గవర్నరు జనరల్‌గా వచ్చినప్పుడు జె. బి. కిర్క్‌ప్యాట్రిక్ హైద్రాబాద్ రెసిడెంట్‌గా వున్నాడు. ఇతను ముఖ్యమైన మూడు సహాయ సైనిక సమాఖ్యలను ఏర్పాటు చేసాడు. రేమండ్ ఏర్పాటు చేసిన

ఫ్రెంచ్ దళాలను తొలగించి నిజాం బ్రిటిష్ సైనిక దళం ఏర్పాటు చేసుకోవలసి వచ్చింది. బ్రిటిష్ రెసిడెంట్ కార్యాలయం, నివాసానికి మూసీ వడ్డున రెసిడెన్సీ అనే ప్రాంతాన్ని నిర్మించారు. ఆ సైన్యాన్ని పోషించడానికి కావలసిన వ్యయాన్ని భరించడానికి నిజాం 1798 లోనూ, 1799 లోనూ మైసూరు రాజ్యం నుండి తనకు వశమైన ప్రదేశాల నన్నింటినీ ఆంగ్లేయుల కప్పగించాల్సివచ్చింది. ఈ సంధి కారణాన నిజాం కొంత రాజ్యాన్ని, ప్రతిష్టని, అధికారాన్ని కోల్పోయాడు. ఈ విధంగా నిజమాంధ్రమని, బ్రిటిషాంధ్రమని తెలుగుదేశం రెండు ముక్కలయింది. విదేశీయుల దాడుల నెదుర్కోవడానికిగాక స్థానికోద్యోగులు, రైతుల నిర్బంధిపరచి పన్నులను రాబట్టుకోవడానికి బ్రిటిష్ సేనలు తోడ్పడ సాగాయి. పురానా హవేలీ రాజప్రాసాదాన్ని రెండవ నిజాం కట్టించాడు. దీనిలోనే అయిదవ, ఆరవ, ఏడవ నిజాంలు పుట్టారు.

నిజామాలీఖాన్ రోషన్‌మహల్, చార్‌బంగళా, గుల్షన్‌మహల్, షాదీఖానా, కిల్వత్‌ముబారక్, పాంచ్‌మహల్, మహబత్‌మహల్‌లాంటి భవనాల్ని నిర్మించాడు. ఆయన భార్యలలో ఒకరైన బక్షీబేగం హుస్సేన్ సాగర్ అవతల బేగమ్‌పేట అనే గ్రామాన్ని నిర్మించింది. నిజామాలిఖాన్ మరో భార్య తహినియత్ బేగం సికింద్రాబాద్‌లో తహినియత్ నగర్ అనే గ్రామాన్ని నిర్మింపజేసింది. ఈ గ్రామ నిర్మాణాన్ని పర్యవేక్షించిన శిల్పిపేర తహినియత్ బేగం చనిపోగానే ఆ గ్రామం పేరు 'లాలాగూడా'గా మార్చబడింది.

నలభై రెండేళ్ళు రాజ్యం చేసిన తర్వాత 1803 వ సంవత్సరం ఆగస్ట్ 7 వ తేదీన రెండవ ఆసఫ్‌జా నిజాం అయిన నిజాం ఆలీఖాను మరణించాడు. ఆయన కుమారుడు సికందర్‌జా మూడవ అసఫ్‌జా బిరుదుతో దక్కను సుబేదారయ్యాడు. అంతవరకూ ప్రధానమంత్రిగా వున్న ఆరస్తూజాహీ 1804 లో మరణించాడు. ఇంగ్లీషువాళ్ళు తమ కిష్టుడైన మీర్ ఆలంను ప్రధానమంత్రిగా చేసారు. యార్ మీర్ ఆలం ప్రధానమంత్రిగా వున్న కాలంలో అంటే 1804 నుండి 1808 వరకు హైదరాబాదు రాజ్యంలో ఇంగ్లీషు వ్యతిరేకోద్యమం రోజుకొక్కరూపంలో కనిపిస్తూ బలాన్ని పుంజుకోసాగింది.

ఇంగ్లీష్‌వారి అధిపత్యంలోవున్న సైనిక సహకార సైన్యంలోని కొంత మంది స్వదేశీ సైనికులు, అధికారులు తమ బారకాసులు వదలివచ్చి, తామిక ముందు ఇంగ్లీష్‌వారి కింద పనిచేయమని ప్రకటించారు. వాళ్ళని నిజాం దర్బారు నలంకరించిన ప్రభువులలో ఒకడైన నూరుల్ ఉమ్రా బహదూర్ తనవద్ద వుద్యో గంలో పెట్టుకున్నాడు. రావు రంభా నింబాల్కర్ బహదూర్ అనే మరో ప్రభువు ఇందుకు మద్దతు ప్రకటించాడు. ఇంగ్లీష్ వారి విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఆ ఇద్దర్నీ నిజాం దర్బారు నుండి బహిష్కరించేలా చేసారు. ఇంగ్లీష్‌వారికి, నిజామ్‌కి కుదిరిన సంధి ప్రకారం ఎత్తివేయబడిన నిజాం ఫ్రెంచ్ దళాలను పున ర్నిర్మాణం చేసి, రాజా మహీపతిరామ్ అధ్వర్యాన వుంచారు. రాజా మహీపతిరామ్ స్వభావసిద్ధంగా ఇంగ్లీషువారికి వ్యతిరేకి. అతని దళాలు రేమండ్ తర్ఫీదు చేసినవి. తనకి ప్రధానమంత్రి పదవి రాలేదన్న కోపంతో రాజా మహీపతిరామ్ అసమ్మతి వాదులందర్నీ కూడగట్టుకుని తిరుగుబాటు బావుటా ఎగురవేసాడు. ఆఖరికి ఓ ఇంగ్లీష్ ఏజంట్ అతడిని హతమార్చాడు.

1806 లో బ్రిటిష్ సైన్యంకోసం సికిందర్‌షా తన పేరుమీద సికింద్రా బాద్‌ను ఒక స్థావరంగా తీర్చిదిద్దాడు. దాంతో హైద్రాబాద్ మీద పాశ్చాత్య ప్రభావం పడడం మొదలైంది. పాత హైదరాబాద్ నగరం మూసీ దక్షిణానికే పరిమితమైంది. నదికి ఉత్తరాన నెలకొన్న కొత్త నగరం సికింద్రాబాద్‌లోని ఆంగ్లోఇండియన్ స్థావరాల వరకు వ్యాపించింది. ఈ విధంగా పందొమ్మిదవ శతాబ్దంలో హైద్రాబాద్ నగరానికి ఆధునికత సంప్రాప్తించడం మొదలైంది.

మంత్రి మీర్ ఆలం మరణానంతరం నిజాం నవాబు ఎంత వ్యతిరేకిస్తున్నా ఇంగ్లీషువారు తమ ఇష్టానుసారం చందూలాల్‌ను ప్రధానిగా నియమించారు. ఈలోగా నిజాం సైన్యాలలో ఇంగ్లీష్‌వారి ఆయిష్టత పెరుగుతూపోయి ఇంగ్లీషు అధికారులకు వ్యతిరేకంగా బహిరంగంగా తిరగబడే స్థితి రానేవచ్చింది. అప్పుడు ఇంగ్లీషువారు నిజామ్ సైన్యాలను పునిర్నిర్మాణం చేసి 'సబ్సిడైరీఫోర్సెస్' అనే పేరుపెట్టి తమ ప్రత్యక్షాధికారంలోకి తీసుకొన్నారు. ఈ దళానికే తర్వాత హైద్రాబాద్ సైన్యం అనేపేరు వచ్చింది.

1814 వ సంవత్సరంలో విలియమ్ పామర్ అనే ఆంగ్లేయుడు ఒక పెద్ద బ్యాంకుని హైదరాబాద్‌లో స్థాపించాడు. వడ్డీ వ్యాపారం చేయడానికి అతను 1816 లో ఇండియా ప్రభుత్వం నుంచి లైసెన్సు పొంది, నూటికి సంవత్సరానికి 24 రూపాయల వడ్డీ చొప్పున నిజాంకి అప్పిచ్చాడు. అప్పిచ్చిన సొమ్ముకు హామీగా నిజాము కొన్ని జిల్లాల ఆదాయాన్ని అతని పరం చేసాడు. ప్రధాని చందూలాల్ ద్వారా బ్యాంకువారు నిజాంకి అప్పు ఇవ్వసాగారు. క్రమంగా ఈ రుణం కోటి రూపాయలదాకా పెరిగింది. హైద్రాబాదు రాజ్యవ్యవహారాలలో బాంకు భాగస్వామి అయిన విలియం పలుకుబడి 1828-వరకు పధ్నాలుగు సంవత్సరాలపాటు నిరాటంకంగా సాగింది. దీనివల్ల నిజాంకి, ఆయన రాజ్యంలోని ప్రజలకు తీవ్ర నష్టం కలిగింది. విలియంకు చెల్లించాల్సిన బాకీ తీర్చడానికి గవర్నర్ జనరల్ హేస్టింగ్సు ప్రభువు నిజాంకి ఇరవై లక్షల రూపాయలు పంపాడు. ఇందుకు ప్రతిఫలంగా ఉత్తర సర్కారుల కోసం ఆంగ్లేయులు ప్రతి సంవత్సరం చెల్లిస్తున్న కప్పం ఏడు లక్షల రూపాయలకుగాను తనకుగల హక్కును శాశ్వతముగా వదులుకొన్నట్లు నిజాం ఒక పత్రం రాసి, సంతకం చేసి, దానిని చందూలాల్ ద్వారా రెసిడెంటుకు పంపాడు.

నవాబు సికిందర్‌జాహీ 1829 లో చనిపోయాడు. తర్వాత అయన కుమారుడైన నాసిర్ ఉద్దవులా అధికారంలోకి వచ్చాడు. ఈ నాల్గవ ఆసఫ్‌జా 1829 నుండి 1857 వరకు రాజ్యం చేసాడు. నాల్గవ ఆసఫ్‌జా అధికారంలోకి వచ్చేసరికి ఇంగ్లీష్ వ్యతిరేక వాతావరణం మరింతదట్టంగా హైద్రాబాద్ రాష్ట్రంలో వ్యాపించివుంది. చిన్నా పెద్ద తిరుగుబాట్లు ఎన్నో జరగసాగాయి. అన్నింటినీ ఇంగ్లీష్ వాళ్ళు నిర్దాక్షిణ్యంగా అణచివేసారు. 1839 లో యావద్భారత వ్యాపితమైన వహాబీ వుద్యమం నిజాం నవాబు సోదరుడు, ఇంగ్లీష్ వాళ్ళకు ఆగర్భ శత్రువైన ముబారి జుద్దవులా నాయకత్వంలో నడచింది. ఆ ఉద్యమాన్ని ఇంగ్లీష్ వాళ్ళు ఎంతో కష్టంతో అణచి వేశారు. ముబారిజుద్దవులాని గోలకొండకోటలో ఖైదు చేసారు. అతనక్కడే చనిపోయాడు.

రాజా చందూలాల్ ప్రధానమంత్రి పదవిలో వున్న కాలంలో ఇతను ఒక వైపు నిజాం ప్రభువుకు కావలసిన ధనాన్ని, వేరొకవైపు బ్రిటిష్ వారి సహాయక సైనికదళాలకు నెలసరి జీతాలను సక్రమంగా చెల్లించడానికి కావలసిన

ధనాన్ని సేకరించడమే తన లక్ష్యంగా భావించాడు. పన్నుల వలన ఆ మొత్తం వసూలు కానప్పుడు, షావుకారుల నుండి విపరీతమైన వడ్డీకి ధనాన్ని అప్పుగా తీసుకొని, ఆ అప్పులను వసూలు చేసుకోవడానికి కొన్ని జిల్లాలని వాళ్ళ వశం చేసాడు. క్రమంగా అనేక జిల్లాలు షావుకార్ల ఆధీనంలోనికి పోగా, పన్నుల వసూళ్ళు తగ్గాయి. అప్పులు విపరీతంగా పెరిగిపోయాయి. తత్ఫలితంగా 1843 లో చందూలాల్ మంత్రి పదవి నుండి విరమించేనాటికే పన్నుల వసూళ్ళు పూర్తిగా పడిపోయాయి. చందూలాల్ తర్వాత సిరాజుల్‌ముల్క్ ప్రధాని అయ్యాడు. నిజాం అప్పు 1849 నాటికి 64 లక్షలకు పెరిగింది. గవర్నర్ జనరల్ డల్హౌసి అప్పు తీరడానికి ఒక పద్ధతిని రూపొందించి, 1853 లో నిజాంతో ఒక ఒడంబడిక చేసుకున్నాడు. దాని ప్రకారం నిజాం తన రాజ్యం లోని బ్రిటిష్ సైన్య పోషణకై బీరారు, రాయచూరు, అంతర్వేది, షోలాపూర్, అహమ్మదునగర జిల్లాల సరిహద్దు ప్రాంతాల్ని బ్రిటిష్ వాళ్ళకు ఇచ్చివేసాడు.

1853 లో ప్రధాని సిరాజుద్దవులా చనిపోవడంతో బ్రిటిష్ వాళ్ళకు విశ్వాసపాత్రుడైన సాలార్‌జంగ్ ప్రధానిగా నియమించబడ్డాడు.

నాల్గవ ఆసఫ్‌జా నాసీరుద్దవులా 1857 లో మరణించాడు. అప్పుడు ఆయన కుమారుడైన అఫ్జలుద్దవులా అయిదవ నిజాంగా హైద్రాబాద్ రాజ్య సింహాసనాన్ని అధిష్టించాడు. ఇండియాలో సిపాయిల తిరుగుబాటు జరిగింది ఈ సంవత్సరంలోనే. ఆ సంవత్సరమే జూన్ నెలలో హైద్రాబాద్ నగరంలోనూ తిరుగుబాటు జరిగింది. నిజాం నవాబు కూడా పితూరీదారులతో కలిస్తే బ్రిటిష్ వాళ్ళు సమస్తం కోల్పోతారని బొంబాయి గవర్నర్ హైద్రాబాద్‌లో రెసిడెంటుకి తంతివార్త పంపించాడు. అప్పటి ప్రధాని సాలార్‌జంగ్ ఆంగ్లేయులకు అండగా నిలచి, తన ప్రాణాలకి కూడా తెగించి, నగరంలో చెలరేగిన తిరుగుబాటుని అణచివేసాడు. షోలాపూర్ సంస్థానాధీశుని తిరుగుబాటు, మాలేఖేడ్ కొప్పల్ జమీందార్లు తిరగబడడం, భిల్లులు గోండులు తిరగబడటం, విప్లవవీరుడు నానాసాహెబుకు ప్రతినిధిగా రంగారావు రావడం, రావుసాహెబు పేష్వా హైద్రాబాదు ఆగమనం, ఛాల్కీ కుట్రకేసు మొదలైనవన్నీ స్వాతంత్ర్య పోరాటం లోని భాగాలే. వీటన్నింటినీ సాలార్‌జంగ్ సహాయంతోనే ఇంగ్లీష్‌వాళ్ళు అణచివేసారు. స్వాతంత్ర్యోద్యమ వ్యతిరేక ధోరణిని అవలంబిస్తున్నందుకు ఒకటి రెండు సార్లు సాలార్‌జంగ్ మీద హత్యా ప్రయత్నం కూడా జరిగింది.

సాలార్‌జంగ్‌కు రోజురోజుకి పెరిగిపోతున్న పలుకుబడిని సహించలేక నిజాం నవాబు అతణ్ణి బర్తరఫ్ చేయడానికి ప్రయత్నించాడు. కానీ ఇంగ్లీష్‌వాళ్ళు కల్పించుకుని ఆ ప్రయత్నాన్ని విరమింపజేసారు.

సిపాయిల తిరుగుబాటు సమయంలో నిజాం చూపించిన రాజభక్తికి మెచ్చి విక్టోరియా మహారాణి నిజాంతో కొత్త ఒడంబడికను చేసుకొంది. దాని ప్రకారం షోలాపూరును సంపూర్ణాధికారంతో నిజాం కిచ్చేసారు. నిజాం అంతవరకూ బాకీ పడిన ఏభై లక్షల రూపాయల అప్పుని రద్దుచేసారు. రాయచూరంతర్వేది, షోలాపూర్, అహమ్మదనగర్ జిల్లాల ప్రాంతాల్ని తిరిగి నిజాం కిచ్చేసారు. బీరారుని ఆంగ్లేయులే వుంచుకున్నారు. గోదావరికి వుత్తరంగా వున్న తాలూకాల్ని భద్రాచలంలో కలిపి నిజాం ఆంగ్లేయుల కిచ్చేసాడు.

నిజామ్ అఫ్జలుద్దవులా 1869 లో మరణించాడు. అప్పుడాయన కుమారుడైన మీర్ మహబూబ్ ఆలీఖాన్‌కి మూడేళ్ళే! అందుకని బ్రిటిష్ ప్రభుత్వ అనుమతితో సాలార్‌జంగ్, అమీరే కబీరు కోరాజంట్సుగా నియమించబడ్డారు. సాలార్‌జంగ్ రకరకాల సంస్కరణలను చేసాడు.

ఇంగ్లీష్‌వాళ్ళ ప్రోత్సాహంతోనే మంత్రి సాలార్‌జంగ్ రాజ్యంలో నెలకొని వున్న సర్బస్తా వ్యవస్థకు స్వస్తి చెప్పి, బ్రిటిష్ ఇండియాలోకి 'లా' ఖానూనును అమల్లోకి తెచ్చాడు. జమీందార్లు అనుభవిస్తున్న ప్రత్యేక హక్కుల్ని పరిమితం చేసాడు. జిల్లా బందీ నేర్పరచి, 17 జిల్లాలుగా రాష్ట్రాన్ని విభజించాడు. తాలూకాలను ఏర్పాటు చేసాడు. జిల్లా, తాలూకాల స్థాయిలలో వేతనాలతో వుద్యోగుల్ని నియమించాడు. అప్పుడే 1869 ప్రాంతంలో న్యాయశాఖను, పబ్లిక్ వర్క్స్, ఆరోగ్య, మున్సిపల్, పోలీసు, విద్యాశాఖలను ఏర్పాటుచేసాడు. సర్వేసెటల్మెంట్ శాఖలు కూడా ఏర్పాటయ్యాయి. సాలార్‌జంగ్ హయాంలోనే 1874 లో హైద్రాబాద్‌లోని రైల్వేలైను వచ్చింది. హైద్రాబాదు నుండి వాడి వరకు రోడ్ వేయించాడు. నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపరచాడు. విద్యా విధానాన్ని సంస్కరించి, వైద్య పాఠశాలల్ని నెలకొల్పాడు.

1839లో చాదర్‌ఘాట్ బ్రిడ్జిని, 1857లో అఫ్జల్‌గంజ్ బ్రిడ్జ్‌ని నిర్మించాడు.

1883 ఫిబ్రవరి 8వ తేదీన సాలార్‌జంగ్ దివంగతుడయ్యాడు.

తర్వాత ప్రధానియైన సాలార్‌జంగ్-I పెద్ద కుమారుడు మీర్ లేక్ అలీ ఖాన్ తండ్రి తలపెట్టిన పనులన్నిటినీ పూర్తి చేయడానికి పూనుకున్నాడు. ఉస్మానియా యూనివర్సిటీని తర్వాతెప్పుడో ప్రారంభించినా మహమ్మద్ యూనివర్సిటీని ప్రారంభించాలని సాలార్‌జంగ్-II అప్పటి నిజాం మీర్ మహబూబ్ అలీఖాన్‌తో కలిసి 1884 లోనే ఆలోచించాడు. 1885 లో అతనికి, నిజాంకి స్పర్థలు వచ్చాయి. 1887 లో పదవికి రాజీనామా ఇచ్చి యూరప్ వెళ్ళిపోయాడు. తిరిగి 1889లో ఇండియాకి రాగానే మరణించాడు. అప్పుడతని కుమారుడు మీర్ యూసఫ్ అలీఖాన్ రోజుల వయసువాడు

1884 లో రిప్పన్ ప్రభువు హైద్రాబాద్‌కు వచ్చి, యుక్తవయస్కుడైన మీర్ మహబూబ్ అలీఖాన్‌ను ఆరవ అసఫ్‌జా చేసాడు. ఈ నిజాము ప్రజానురాగపాత్రుడై ఉన్నాడు. 1892 లో మీర్ మహబూబ్ అలీఖాన్ 'ఖనూన్ చెముబారిక్' అనే రాజపత్రంద్వారా నూతనంగా రాజ్యాంగపరమైన కొన్ని సంస్కరణల్ని ప్రవేశపెట్టాడు. అందులో మంత్రివర్గం, రాజ్యసభ, విధాన సభ మొదలైనవి చేర్చబడ్డాయి. కాని ప్రజలకేమీ రాజ్యాంగపరమైన హక్కులు రాలేదు. ఆరవ నిజాం ఒకసారి వేసుకున్న దుస్తుల్ని మళ్ళీ వేసుకునేవాడుకాడట! అందుకనే పురానాహవేలీలో మరి ఏ రాజ ప్రాసాదంలోనూ లేనంత పెద్ద దుస్తుల అలమారా వుంది. దాని పొడవు 200 అడుగులు. చెక్కతో చేసింది.

నవాబ్ వికార్-ఉల్-ఉమారా 80 సంవత్సరాలక్రితం 35 లక్షలు ఖర్చుపెట్టి 9 సంవత్సరాలలో అందమైన ఫలక్‌నుమా భవనాన్ని నిర్మించాడు. దాన్ని 1887లో నిజాంకి అమ్మేశాడు. మీర్ మహబూబ్ ఆలీఖాన్ 1911లో మరణించడంతో ఆయన కుమారుడైన ఏడవ నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ తఖ్తుపైన కూర్చున్నాడు. సాలార్‌జంగ్, సర్ అక్బర్‌హైదరీ వంటి పరిపాలనావేత్తల అధ్వర్యంలో పరిపాలనాది రంగాలలో, విద్యారంగంలో కొన్ని శ్రేయస్కరము

లైన మార్పులు జరిగినా ప్రజాస్వామ్యభావనకు తావు కల్పించడానికి ఏడవనిజాం అంగీకరించలేదు. అంతేకాకుండా బ్రిటిష్‌వాళ్ళు భారతభూభాగంనుంచి వైదొలగిన తర్వాతస్వతంత్రతవహించి, నిరంకుశపాలనతో రాజ్యాన్ని సాగించడానికి ప్రయత్నించాడు. ఈ కృషిలో ఆయన ఇస్లాంమత దురభిమానుల ఆధిపత్యంలో ఉన్న ఇత్తెహాద్-ఉల్-ముస్లిమీన్ అనే సంస్థనుండి సాయాన్ని పొందడానికి వెనుకంజ వేయలేదు. ముసల్మానుల రక్షణ అనే నెపంతో 1947-48 లలో సాయుధ రజాకార్ దళాలను నిర్మాణంచేసి ఇతర మతస్థుల్ని హింసించారు. చివరకు విధిలేక భారత ప్రభుత్వం పోలీసు చర్యతో సంస్థానాన్ని వశపరచుకుని, నూత్న వ్యవస్థను నెలకొల్పి నిజాంను రాజప్రముఖ్‌గా గుర్తించింది. భాషా ప్రాతిపదికమీద రాష్ట్ర విభజన జరిగినప్పుడు నిజాం రాజ్యం విభక్తం కావడంతో నిజాం తన పదవిని కోల్పోయాడు. 1967 ఫిబ్రవరి 24న మరణించాడు. సర్ ఆలీ ఇమాం, ఆనంతరం మహారాజా కిషన్‌ప్రసాద్, ఆ తర్వాత సర్ అక్బరీహైదర్, నవాబు చత్తారీ, సర్ మీర్జా ఇస్మాయిల్, లాయిఖలీలు వరుసగా ప్రధానులుగా పనిచేసారు.

ఏడవ నిజాం ఉస్మాన్ ఆలీఖాన్ కాలంలోనే నివాసం పాతనగరంనుండి మూసీకి ఉత్తరాన వున్న కొత్తనగర ప్రాంతంలోకి మారింది. ఆయన కొత్తగా ఎన్నుకున్న ప్రాసాదం కమాల్‌ఖాన్‌ది. కమాల్‌ఖాన్ తనపేరు పొడి అక్షరాలు 'కె.కె.'ను ఆ ఇంటిమీద చాలాచోట్ల అమర్చాడు. ఈ పొడి అక్షరాలే తనకీ వర్తించేట్లు నిజాం వాటికి 'కింగ్‌కోఠి' అనే అర్థాన్నిచ్చాడు.

ఉస్మాన్ ఆలీఖాన్ పాలిస్తున్నప్పుడే హైద్రాబాద్ రాజ్యంలో పేర్కొదగిన సంస్కరణలు ప్రవేశపెట్టబడ్డాయి. న్యాయశాఖ ప్రభుత్వంలోని ఇతరశాఖల నుండి వేరుచేయబడింది. వైద్య, ఆరోగ్యశాఖలు అభివృద్ధి చేయబడ్డాయి. ప్లేగు, మలేరియా, స్ఫోటకము మొదలైన వ్యాధుల్ని అరికట్టేందుకు ఏర్పాట్లు జరిగాయి. హైద్రాబాద్‌నగరం సుందరమైన ఉద్యానవనాలతో తీర్చిదిద్దబడింది.

తండ్రి చనిపోయేనాటికి మీర్ యూసఫ్ ఆలీఖాన్ అంటే మూడవ సాలార్ జంగ్ 24 రోజులవాడు. అప్పటి నిజాం మీర్ మహబూబ్ ఆలీఖాన్ ఈ కుర్రవాడి చదువు బాధ్యతలు చూసాడు. అంతవరకూ ప్రధాన మంత్రిగావున్న సర్ కిషన్‌ప్రసాద్ అనుకోకుండా రాజీనామా చేయడంతో నిజాం 1912లో సాలార్

జంగ్-III ని ప్రధానమంత్రిగా చేసాడు. రకరకాల వస్తువుల్ని సేకరించడం ఈయన అలవాటు. ఈయన సేకరించిన వస్తువు లెక్కువగావున్న మ్యూజియమే 'సాలార్‌జంగ్ మ్యూజియమ్.'

1908లో మూసీ వరదలు బాగా వచ్చాయి. పందొమ్మిదివేల ఇల్లు కూలి పోయాయి. ఎనభై వేలమంది నిరాశ్రయులయ్యారు. ఆ తర్వాత పత్తర్‌ఘట్ట ప్రాంతాన్ని పునర్నిర్మించారు. 1911లో ప్లేగ్ బాగా వ్యాపించింది దాంతో జనం మూసీకి దూరంగా ఖైరతాబాద్‌వైపు నివాస యోగ్యంగా ఎంచుకున్నారు. ఈ దిశగా నగరం పెరగసాగింది. అప్పుడే ఇప్పుడు గండిపేట వున్న ప్రాంతంలో 18 చ.మై. ప్రాంతం మూసీని 38 లక్షల ఖర్చుతో ఉస్మాన్ సాగర్ చెరువుగా మార్చారు. 38 చ.మై. విస్తీర్ణంలో 93 లక్షల ఖర్చుతో తన పెద్దకుమారుడి పేరుమీద నిజాం హిమాయత్‌సాగర్‌ని నిర్మించాడు.

1912 లో నగర నిర్మాణ వ్యవహారాలు చూడడానికి మొదటిసారిగా నగరాభివృద్ధి సంస్థను ఏర్పాటు చేశారు. 1913లో నిజామ్ పాలన యాభై సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో సిల్వర్ జూబిలీ టౌన్‌హాల్‌ని కట్టించారు. అదే నేటి 'అసెంబ్లీ భవనము'. దానికెదురుగా వున్న గెస్ట్‌హౌస్ నేటి ఆకాశవాణి భవనము. ఏడవ నిజాం కాలంలో భవన నిర్మాణం కార్యక్రమం బాగా సాగింది.

1918లో ఉస్మానియా విశ్వవిద్యాలయానికి స్థలనిర్ణయం జరిగింది. ఉర్దూ బోధనాభాషగా ఈ విశ్వవిద్యాలయం ప్రారంభించబడింది. ఉర్దూ మాధ్యమిక భాషగా ఉస్మానియా విశ్వవిద్యాలయం 1918లో 25 మంది అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది; 225 మంది విద్యార్థులతో ప్రారంభమైంది. ఇప్పుడు నలభై వేలకి పైగా విద్యార్థులు చదువుతున్నారు. వాళ్ళలో పదివేలమంది యువతులున్నారు. 1600 యకరాల స్థలంలో ఈ విశ్వవిద్యాలయం వుంది. 1938లో ఇండో సార్సెనిక్ ఆర్కిటెక్చర్‌తో ఆర్ట్స్ కాలేజ్ భవనము నిర్మించబడింది. 1970 వరకు ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులన్నీ ఈ భవనంలోనే వుండేవి. ఉర్దూ విశ్వవిద్యాలయంగా ఏడవ నిజామ్ మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పేరు మీద ప్రారంభించబడిన ఈ విశ్వవిద్యాలయంలో ఇప్పుడు ఇంగ్లీష్, తెలుగు, హిందీ మాధ్యమాల ద్వారా కూడా విద్యాబోధన జరుగుతోంది.

మొట్టమొదట 1918లో ఇంటర్మీడియెట్‌తో ప్రారంభమైంది. 1923లో ఎల్ ఎల్.బి., ఎమ్.ఏ ప్రవేశపెట్టబడ్డాయి. 1924లో మెడికల్, ఇంజనీరింగ్ కోర్సులు ప్రారంభమయ్యాయి. ఇదే సంవత్సరంలో స్త్రీ విద్య ప్రారంభమైంది. 1948లో మీడియమ్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ ఉర్దూ నుండి హిందుస్థానిలోకి, తర్వాత ఆంగ్లంలోకి మార్చబడింది.

5000 పుస్తకాలతో 1918లోనే విశ్వవిద్యాలయ గ్రంథాలయం ప్రారంభించబడింది. ఇప్పుడు 8 లక్షలకి పైగా 'అమూల్య గ్రంథా'లున్నాయి.

1919లో హైకోర్టు భవనం ఫ్రెంచ్ ఆర్కిటెక్ట్‌తో రూపకల్పన జరుపబడి, నిర్మాణం జరిగింది 1925లో ఉస్మానియా ఆసుపత్రి, అఫ్జల్‌గంజ్ స్టేట్ లైబ్రరీ, సిటీకాలేజ్‌లకు స్వంత భవనాలు వెలిశాయి. 1927-1934 మధ్యలో మోజంజాహి మార్కెట్ రూపుదిద్దుకుంది. నిజాంసాగర్ నిర్మాణం ఈకాలంలోనే జరిగింది. 1933లో విమానాశ్రయం నిర్మాణం జరిగింది. 1930లో విశ్వేశ్వరయ్యగారి ఆధ్వర్యంలో హైదరాబాద్‌కి సివరేజ్‌లైన్స్, వాటర్‌వర్క్స్ మొదలయ్యాయి. రైలు మార్గాలు పెంచబడ్డాయి. ఉస్మాన్ అలీఖాన్ కాలంలోనే రాజ్యమంతటా పాఠశాలలు విరివిగా పెట్టబడ్డాయి. రాజ్యంలో అత్యధిక సంఖ్యాక ప్రజలు మాట్లాడుకునే తెలుగు, మరాఠి, కన్నడ భాషలకు ప్రభుత్వ పాఠశాలల్లో స్థానముండేదికాదు. పాఠశాల చదువునుండి విశ్వవిద్యాలయస్థాయి వరకూ విద్యాబోధన ఉర్దూలోనే వుండడంతో తెలుగు, మరాఠి, కన్నడ భాషలు అణగారి పోయాయి. అసలు ఆ కాలంలో తెలుగు, మరాఠి, కన్నడ భాషలు నేర్పే పాఠశాలలకు అనుమతిచ్చేవారు కారు.

1901లో హైదరాబాద్ జనాభా 4.5 లక్షలైతే 1911లో 4.6 లక్షలు, 1921 లో 4 5 లక్షలు, 1941 లో 7.2 లక్షలకి పెరిగింది. 1951 వచ్చేసరికి 11.2 లక్షలైంది. 1961లో 12.5 లక్షలైతే 1971కి 18.5 లక్షలైంది. 1981 వచ్చేసరికి విపరీతంగా పెరిగి 26 లక్షలకు చేరుకుంది. 1990 లో 31 లక్షలైంది. ఇలా జనాభా పెరుగుతూపోతే భాగ్యనగరం పరిస్థితి ఏమవుతుంది? అన్ని వైపులా విస్తరిస్తున్నది నగరం—— అయినా ఇంకా రద్దీ, ఇరుకు!

ఇప్పుడు మనదేశంలోని అతి పెద్ద నగరాల్లో హైద్రాబాద్ ఆరవది.

నాలుగు శతాబ్దాల చరిత్రగల ఈ నగర సౌందర్యాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిమీదా వుంది. ఎంతో గొప్ప ఆశయంతో నాలుగు శతాబ్దాల వెనుక సర్వమత సౌభ్రాతృత్వమే ప్రథమాశయంగా మొహమ్మద్ కులీకుతుబ్‌షా నిర్మించిన నగరంలో అప్పటి పరిస్థితులే ఎప్పుడూ వుండేట్లు చూడాల్సిన గురుతర బాధ్యతా మనందరి మీదా వుంది. ఈ నాలుగు శతాబ్దాలుగా జరిగిన వాస్తవాల నన్నింటినీ మననం చేసుకుని లాభనష్టాలు బేరీజు వేసుకోవడం కన్నా ఈ నగరానికి శంకుస్థాపన జరిగినప్పటి పరిస్థితుల్ని మననం చేసుకుని మహమ్మద్‌కులీ కోరుకున్నట్లు అందరూ అన్యోన్యమైన ఆనందకర జీవితాన్ని ఈ నగరంలో గడిపేట్లు చూడాలి. కాదంటారా?



జైలు గోడలమధ్య

* తలని పగలగొట్టి మెదడుని తినేవాళ్ళు వుంటారా?
* డ్రాక్యులాలా రక్తంపీల్చే మనుష్యులూ మనమధ్య వున్నారా?
* ఇల్లరికం రమ్మనడమే తప్పా?
* తండ్రిని చంపే తనయులూ ఎందుకు తయారవుతున్నారు?
* కన్నకూతుర్నే దారుణంగా మానభంగం చేసే తండ్రులూ వుంటారా?
* ఆశ మితిమీరితే...?
* అక్రమ సంబంధాలే అధిక నేరాలకు కారణాలా?
* పిల్లలు నేరస్థులుగా మారడానికి కారకులు తలిదండ్రులేనా?
* నగ్న దేవత మూడవ అవతారం.
* పిల్లలకి దూరమై పిల్లల్నే చంపిన తల్లి!
* జైళ్ళు శిక్షాసంస్థలు కావు- శిక్షణా సంస్థలా?

నేరస్థుల వెనుక దయనీయ గాథలని వెలికితీయడంతోపాటు రకరకాల జైళ్ళలో నేరస్థుల్ని ఎలా సంస్కరిస్తున్నారు? మరణ శిక్షని ఎదుర్కొన్న ఖైదీల ఆఖరి క్షణాలు...నేరాలకి కారణాలు, వాళ్ళ సంస్కరణకి చేపట్టాల్సిన కార్యక్రమాలు మొదలైన ఎన్నో విషయాల్ని వేదగిరి రాంబాబు వివరంగా చర్చించిన సచిత్ర పుస్తకం.

శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్ప్రైజెస్
మ్యూజియమ్ రోడ్, గవర్నర్‌పేట, విజయవాడ-2.